# ఆసియా అభివృద్ధి బ్యాంకు
# కార్యకర్తలకు కరదీపిక


**BANK INFORMATION CENTER**
**1100 H Street, NW suite 650**
**Washington, DC 20005**
**(202) 737-7752 | (202) 737-1155 fax**
**info@bicusa.org**
**Web site: http://www.bicusa.org/**

NGO Forum on ADB,
**85-A Masikap Extension, Brgy.**
**Central, Diliman, Quezon City,**
**1101 Philippines**
**Tel no.: +632 9214412; +632 4361858**
**Email: secretariat@forum-adb.o,**
**Web site: www.forum-adb.org**

***Samata***
**8-2-590/B**
**Road No.1, Banjara hills**
**Opp Taj Krishna Hotel**
**Hyderabad - 34**
**Phone : 040-65637974**
**Email: samatha@satyam.net.in.**
**web site : www.samataindia.org**

# ఆసియా అభివృద్ధి బ్యాంకు
# కార్యకర్తలకు కరదీపిక

<u>విషయసూచిక</u>

ధన్యవాదాలు
ఎడిబి కరదీపికల పరిచయం: ఎడిబి గురించి మనం ఎందుకు తెలుసుకోవాలి?
ఎడిబి పాలన, సంస్థాగత నిర్మాణం: ఎడిబి అంటే ఏమిటి?
ఎడిబి పెట్టుబడి కార్యకలాపాల ప్రాథమిక నియమాలు: ఎడిబి ఎలా పని చేస్తుంది?
ఎడిబి దేశీయ వ్యూహం, కార్యక్రమం: మీ దేశానికి సంబంధించి ఎడిబి ప్రణాళిక ఏమిటి?
ఎడిబి విధాన చట్టం, స్వతంత్ర జవాబుదారీ యంత్రాంగం: ఎడిబిని మీరు బాధ్యురాలిగా చేయవచ్చా?
ఎడిబి పారదర్శకత: ఎడిబి నుంచి సమాచారం సంపాదించడం ఎలా?

ధన్యవాదాలు

బ్యాంక్ సమాచార కేంద్రం(బిఐసి)కి చెందిన జేన్‌గరీడో, మిష్కా జమాన్‌లు ఈ కరదీపికను తయారు చేశారు. ఎడిబి ఎన్జీవో ఫోరం(ఎన్జీవో ఫోరం)కి చెందిన మార్నీ డొలేరా దీని రూపకల్పన, ప్రచురణలో సహకరించారు.

ఈ ప్రచురణపై విజ్ఞతాయుతమైన సమీక్ష జరిపి సంపాదక సహకారం అందించిన నటాలియా అబ్లోవా, యూకీ అకిమోటో, మనీష్‌బప్నా, తొషియెకీడోయ్, సమీర్ దొస్సాని, లెస్లీ గ్రీన్, జెన్‌కలాపుట్, రూత్‌పునె, జెస్సికా రొజీన్, గోపాల్ శివకోటి, రేనా సుగిత, అల్వన్ కార్లోస్‌లకు బిఐసి, ఎన్‌జివో ఫోరంలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.

బ్యాంక్ సమాచార కేంద్రం వెబ్‌సైట్ http://www.adb.org/bicusa/issues/misc_resourcrs/1630.phpఎన్‌జివో ఫోరం వెబ్‌సైట్ http://www.forum-adb.org/pub/toolkits/toolkit.html లలో ఈ మార్గదర్శక రచన లభ్యమవుతుంది.

ఈ క్రింది చిరునామాలలో బిఐసి, ఎన్‌జివోఫోరంలను సంప్రదించవచ్చు.

Address:
1. **BANK INFORMATION CENTER**
**1100 H Street, NW suite 650**
**Washington, DC 20005**
**(202) 737-7752 | (202) 737-1155 fax**
**info@bicusa.org**
**Web site: http://www.bicusa.org/**

NGO Forum on ADB,
**85-A Masikap Extension, Brgy.**
**Central, Diliman, Quezon City,**
**1101 Philippines**
**Tel no.: +632 9214412; +632 4361858**
**Email: secretariat@forum-adb.o,**
**Web site: www.forum-adb.org**

## ఎడిబి కరదీపికలకు పరిచయం

ఎడిబి గురించి మనం ఎందుకు తెలుసుకోవాలి?

కరదీపికల లక్ష్యం

ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఎడిబి) గురించి, దాని కార్యకలాపాల గురించి తెలియని వారికి బ్యాంకు గురించి అవగాహన కల్పించడం, బ్యాంకు చేసే పనుల గురించి పౌరసమాజ బృందాలు ఎందుకు తెలుసుకోవాలో వివరించడం ఈ కరదీపికల ఉద్దేశం. ఎడిబి నిర్మాణం, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో అభివృద్ధి చెందుతున్న, మార్పులకు గురవుతున్న దేశాలకు అది అందిస్తున్న సేవలు, అది నిధులు అందించే ప్రాజెక్టులు, కార్యక్రమాల స్వరూప స్వభావాలు, ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టే ప్రైవేటు కంపెనీలకు అది అందించే మద్దతుతో సహా అన్ని వివరాలనూ ఈ కరదీపికలు తెలియజేస్తాయి. అలాగే తమ తమ దేశాల్లో ఎడిబి కార్యకలాపాల గురించి తెలుసుకోదలచుకున్న వారు ఆ సమాచారాన్ని ఎలా పొందవచ్చో, ఏ విధంగా దాన్ని ఉపయోగించుకోవచ్చో తెలియపరుస్తుంది ఈ కరదీపిక.

ఎడిబి కార్యకలాపాల పర్యవేక్షణలో ఇప్పటికే నిమగ్నమై ఉన్న కార్యకర్తలకు ఒక సమాచార వనరుగా ఈ కరదీపికల పరంపర ఉపయోగపడుతుంది. ఎడిబి విధాన నిర్ణాయక వ్యవస్థను వివరించడం, బ్యాంకు కొత్తగా ప్రవేశపెట్టిన జవాబుదారీ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడానికి ఎడిబి డైరెక్టర్ల బోర్డు, మేనేజిమెంట్లతో లాబీయింగ్ జరపడానికి మార్గదర్శిగా ఇది ఉపకరిస్తుంది.

చివరిగా, ఈ కరదీపికల్లో సమాచారాన్ని ఎడిబికి సంబంధించిన ప్రచారం కొత్త అయిన వారి కోసం నిర్వహించే తరగతులు, గోష్ఠులలో బోధించవచ్చు. ఎడిబి నిధులతో చేపట్టిన ఏదైనా ఒక ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న స్థానికులకు తగినట్లు ఈ శిక్షణ ఉండవచ్చు లేదా ప్రాంతీయ లేదా జాతీయస్థాయి కార్యకర్తల్లో అవగాహన పెంచడానికి ఈ శిక్షణ నిర్వహించవచ్చు. కొత్త, పాత కార్యకర్తలందరికీ ఎడిబి గురించి స్థూలంగా తెలియజేసే సమాచారం ఇందులో ఉంటుంది.

ఎడిబిని గురించి మనం ఎందుకు తెలుసుకోవాలి?

ప్రపంచంలో అభివృద్ధి పథకాలకు ప్రధానంగా రుణాలు అందించేది బహుళపక్ష అభివృద్ధి బ్యాంకులే(ఎడిబిలు). సగటున ఏడాదికి ఇవి 3,000 కోట్ల డాలర్ల నుంచి 4,000 కోట్ల డాలర్ల వరకు రుణాలు ఇస్తాయి. అభివృద్ధి చెందుతున్న సభ్యదేశాల(డిఎంసి)కు ఎడిబి ఏటా కోట్లాది రుణాలు రుణంగా ఇస్తుంది. దీనివల్ల ఈ డిఎంసిల అభివృద్ధి లక్ష్యాలపై బ్యాంకుకు పట్టు ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఒక దేశం బడ్జెట్, ఆర్థిక విధానాలపై ఆ దేశంలో ఎన్నికైన ప్రతినిధుల కంటే ఎడిబికే ఎక్కువ నియంత్రణ ఉంటుంది. ఈ రుణాలు ఎందుకు తెచ్చారో ఆ ప్రాజెక్టులు విజయవంతమైనా, కాకపోయినా డిఎంసిలు(సభ్య దేశాలు), వాటి ప్రజలు సంవత్సరాల తరబడి రుణాలు చెల్లిస్తూపోవలసిందే. ఒక్కోసారి ఈ ప్రాజెక్టులు ఫలితాలు ఇవ్వకపోవడమే కాక స్థానికులకు, మొత్తం దేశ ప్రజలకు తీవ్రనష్టం కలిగించి వారిని అప్పుల ఊబిలో దించుతాయి.

అభివృద్ధి 'పరిజ్ఞానం', విధానాలకు కూడా ప్రధాన వనరు ఈ బహుళపక్ష అభివృద్ధి బ్యాంకులే. పెద్ద మొత్తాల్లో నిధులు, సలహాలు ఇవ్వడం ద్వారా ఎండిబిలు వర్ధమాన దేశాల అభివృద్ధి విధానాన్ని తామే నిర్దేశిస్తాయి. ఈ క్రమంలో అవి రుణగ్రహీతలను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటాయి. అంతర్జాతీయ పెట్టుబడులు, రుణాల విషయంలో ప్రమాణాలను నిర్దేశించేది కూడా ప్రధానంగా ఈ బ్యాంకులే. ఇతర ఆర్థిక సంస్థలు కూడా వీరు నిర్దేశించిన పర్యావరణ, సామాజిక విధానాలనే తామూ ప్రమాణంగా స్వీకరిస్తాయి. అనేక ఎగుమతి రుణసంస్థలు, వాణిజ్య బ్యాంకులు, ప్రైవేటు కంపెనీలు ఎండిబిల ప్రమాణాలనే తామూ అనుసరిస్తాయి. (అంతర్జాతీయ విమర్శలను నివారించడానికి కూడా అవి ఇలా చేస్తూ ఉండవచ్చు). అందువల్ల ఎండిబిల చేత సుస్థిర అభివృద్ధికి దోహదం చేసే సంస్కరణలను అమలు చేయించగలిగితే దాని ప్రభావం అన్ని అభివృద్ధి, వాణిజ్య సంస్థల మీదా పడుతుంది.

ఆసియా పసిఫిక్ ప్రాంతానికి రుణాలు ఇవ్వడంలో ఎడిబి మూడవ స్థానంలో ఉంది (జపాన్ ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకులు మొదటి, రెండు స్థానాల్లో ఉన్నాయి). తన ఎండిసిలకు (అభివృద్ధి సభ్యదేశాలకు) ఎడిబి ఏటా దాదాపు 500

నుంచి 600 కోట్ల డాలర్లు (సుమారు రు.25,000 కోట్ల నుంచి 30,000 కోట్లు)రుణాలు ఇస్తున్నది. ప్రైవేటు రంగం కార్యకలాపాలు, అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్దేశించిన వ్యవస్థాగత సర్దుబాటు కార్యక్రమాలకు మద్దతు, ప్రపంచ వాణిజ్య నిబంధనల అమలుపై ఇటీవల కాలంలో బ్యాంకు ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది. సమర్థమైన పాలనా వ్యవస్థ కొరవడిన, ప్రాజెక్టుల సురక్షితత్వంపై పకడ్బందీ నియమనిబంధనలు లేని, తమ ప్రజలకు జవాబుదారీ కాని పాలకులకు రుణాలు ఇచ్చే ఒక సంస్థ ఇటువంటి ఎజెండాను అమలు చేయడం దిగ్భ్రాంతికరం. తను పెద్దగా తెరపైకి రాకుండా ప్రజల దృష్టికి వెళ్ళకుండా చాటుమాటుగా ఎండిబి ఈ పని చేస్తున్నది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థ కార్యకలాపాలను నిశితంగా గమనిస్తూ ఉండే ఉద్యమాలు ఎండిబిల, ప్రధానంగా ప్రపంచబ్యాంకు మెడలు వంచి అవి ప్రజాస్వామిక హక్కులను గౌరవించి పర్యావరణకు, పరిరక్షణకు, సుస్థిర అభివృద్ధికి దోహదం చేసే విధానాలను అనుసరించేటట్లు చేయగలిగినప్పటికీ ఎడిబి మాత్రం చాలా వరకు ఈ ఉద్యమాల ఒత్తిళ్ళ నుంచి తప్పించుకుంది.

ఆసియా పౌరసమాజం ఎడిబిపై దృష్టి సారించవలసిన సమయం ఆసన్నమైంది. తన ప్రాంతీయ సహకార వ్యూహాల(ఆర్‌సిఎస్‌లు) ద్వారా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించే బాధ్యతను తనకు తానే భుజానికెత్తుకున్న ఎడిబి ఈ ప్రాంతంలోని క్రొత్త ప్రజాస్యామ్యాల, కమ్యూనిస్టు ప్రభుత్వాల, సైనిక నియంతత్వ విధానాల నిర్దేశకురాలిగా మారింది. తన రుణాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రముఖంగా చెబుతున్న ఎడిబి వాటి వల్ల పర్యావరణానికి సమాజానికి జరుగుతున్న నష్టాల గురించి మాత్రం మాట్లాడటం లేదు. సమీప భవిష్యత్తులో రిస్కు/లాభాలూ కూడా అధికంగా ఉండే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పునరంకితం కావాలని ఎండిబిల మధ్య ఇటీవల కుదిరిన అవగాహన నేపథ్యంలో ఎడిబిరుణ విధానాలను నిశితంగా విశ్లేషించవలసిన అవసరం మరింత పెరిగింది.

ఎడిబిలో సంస్కరణల కోసం ఉద్యమిస్తున్న పౌరసమాజ సంస్థలు(సిఎస్‌ఒలు) ముఖ్యంగా ఈ క్రింది డిమాండ్లు చేస్తున్నాయి.

- ఎడిబి ప్రాజెక్టురూపకల్పన, అమలు, పర్యవేక్షణ, మదింపులలో ప్రజల భాగస్వామ్యం.
- ఎడిబి కార్యక్రమాలు, ప్రాజెక్టుల సామాజిక, పర్యావరణ ప్రభావాలకు బాధ్యత/జవాబుదారీ వహించి ఎడిబి వాటిని నివారించేందుకు బ్యాంకు అంగీకరించాలి.
- ఎడిబి పాలనా వ్యవస్థలో, నిర్ణయాలు తీసుకోవడంలో గోప్యతకు స్వస్తి చెప్పి పారదర్శకత తీసుకురావాలి.

లోపించిన పారదర్శకత, అర్థవంతమైన భాగస్వామ్యం

అభివృద్ధి ప్రాజెక్టులు కొన్ని సందర్భాలలో ప్రతికూల ఫలితాలను ఇవ్వడానికి కారణం ప్రణాళికా లోపం లేదా అమలులో లోపాలు. సంబంధిత ప్రజలు, పౌరసమాజం, కొన్ని సార్లు రుణగ్రహీత దేశాల ఎన్నికైన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కూడా లేకుండానే చాలా వరకు ఎడిబి కార్యకలపాలు జరుగుతాయి. చాలా సందర్భాలలో ప్రభుత్వాలూ, కంపెనీలు స్థానిక ప్రజల భాగస్వామ్యం లేకుండా తామే ఎడిబితో బేరసారాలు జరుపుతాయి. అయితే ఈ ప్రాజెక్టుల వల్ల తీవ్రంగా నష్టపోయేది మాత్రం స్థానికులే. సంబంధిత పక్షాలన్నీ నిర్ణయాలలో భాగస్వాములు కావాలి. ఎందుకంటే బ్యాంకు ఇచ్చే రుణాన్ని తిరిగి చెల్లించవలసింది ప్రజలే. ప్రతి కొత్త ప్రాజెక్టూ అంతిమంగా సదరు దేశంపైనా, దాని పౌరులపైనా మరింత రుణభారం మోపుతుందన్నది నిజం.

ఎడిబిలో 64 ప్రభుత్వాలు భాగస్వాములు. ఆ దేశాల ప్రజలు చెల్లించే పన్నుల నుంచి బ్యాంకుకు ఆర్థిక వనరులు సమకూరుతున్నాయి. అంటే ఇది ప్రజల సొమ్ముతో నడిచే సంస్థ అన్నమాట. కనుక అది కార్యకలాపాల వల్ల ఎదురయ్యే పర్యవసానాల విషయంలో తన సభ్యదేశాల పౌరులకు జవాబుదారీ వహించడం, నిర్ణయాలలో పారదర్శకత ప్రదర్శించడం న్యాయం. భిన్న వర్గాలకు అది ప్రాతినిధ్యం కల్పించాలి. ఎన్నికైన ప్రజాప్రతినిథులు, పౌరసమాజ బృందాలు, ప్రైవేటు రంగ నిపుణులు, అందరికంటే ముఖ్యంగా ఈ కార్యకలాపాల వల్ల ప్రత్యక్షంగా ప్రభావితులయ్యే ప్రజల పూర్తి భాగస్వామ్యానికి బ్యాంకు వీలు కల్పించాలి.

పర్యావరణ, సామాజిక ప్రభావాలు

ఆసియా, పసిఫిక్‌లలోని పేదల కోసం తాను పాటు పడుతున్నాని ఎడిబి చెబుతుంది. కానీ చాలా సందర్భాలలో ఎడిబి నిధులతో అమలయ్యే కార్యక్రమాలు పర్యావరణకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని పేద, బడుగు వర్గాల ప్రయోజనాలకు హాని కలిగిస్తున్నాయి. చాలా చోట్ల ప్రజలు తమ కొంపా గోడూ, జీవనోపాధి కోల్పోతున్నారు. రోగాల బారిన పడుతున్నారు. వారి సంప్రదాయక జీవన విధానం నాశనమైపోతోంది. బాధితులకు తగిన పరిహారం అందడం లేదు.

భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఇక ఎక్కువ నిధులు అందజేస్తానని ఎడిబి ఇటీవల సూచనప్రాయంగా ప్రకటించింది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే మొదటి నుంచీ కూడా ఈ ప్రాజెక్టులు బలహీన వర్గాలపైన, పర్యావరణపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. బలమైన నియంత్రణా వ్యవస్థలు, సంస్థలు లేకపోతే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్వహించడం చాలా కష్టం. కానీ ఎడిబి నుంచి రుణాలు తీసుకునే చాలా దేశాల్లో ఇటువంటి బలమైన నియంత్రణా వ్యవస్థలు లేవు. అంతేకాక గతంలో ఎడిబి తన నిధులతో అమలయ్యే భారీ ప్రాజెక్టుల విషయంలో తన సొంత పర్యావరణ, సామాజిక విధానాలనే పకడ్బందీగా అమలు చేయించడంలో విఫలమైంది. అందువల్ల ఎడిబి చెబుతున్నట్లు ఇవి ఈ ప్రాంతంలో దారిద్ర్య నిర్మూలనకు ఎంత వరకూ దోహదం చేస్తాయన్న సందేహాస్పదంగా మారింది.

### సాముత్‌ప్రకపరణ్ వ్యర్థ జల నిర్వహణ ప్రాజెక్టు, థాయ్‌లాండ్

థాయ్‌లాండ్‌లోని సాముత్‌ప్రకవరణ్ ఒక పారిశ్రామిక ప్రాంతం. అక్కడ తీవ్రంగా ఉన్న వ్యర్థజలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఇటీవల ఎడిబి సహాయంతో ఒక ప్రాజెక్టు చేపట్టింది. అయితే ప్రాజెక్టు సన్నాహక దశలో వ్యర్థజలాల శుద్ధి ప్లాంటును ముందుగా నిర్ణయించిన కలుషిత నది చావోఫ్రయ తీరం నుంచి అక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోని కోంగ్‌డాన్‌కు మార్చాలని నిర్ణయించారు. ఉప్పు నీళ్ళతో కూడిన ఈ ప్రదేశం ఎంతో మంది మత్స్యకారులకు జీవనోపాధిని ఇస్తోంది. క్లోంగ్‌డాన్‌లోని ప్రజలకు ఎడిబి గాని, థాయ్ ప్రభుత్వం గాని ప్రాజెక్టు గురించి ఏ సమాచారం ఇవ్వలేదు. ప్రాజెక్టు నిర్మాణం మొదలైన తర్వాతే దాన్ని గురించి వారికి తెలిసింది. పారిశ్రామికవాడ నుంచి కలుషిత జలాలను ఈ ప్లాంట్‌కు తీసుకు వచ్చి అందులో శుద్ధి చేసిన అనంతరం ఆ జలాలను తిరిగి క్లోండ్‌డాన్ వద్ద సముద్రంలో వదలాలన్నది ప్రతిపాదన. అయితే కలుషిత జలాల నుంచి భారలోహాలను, ఇతర పారిశ్రామిక విషపదార్థాలను తొలగించే సదుపాయం ఈ ప్లాంట్‌లో లేదు. అంటే సముద్రంలోకి వదిలే కలుషిత జలాల్లో ఈ విషాలు అలాగే ఉండిపోతాయన్నమాట. అంతేగాక ఇలా నీటిని వదలటం వల్ల సముద్రం ఉప్పదనంలో కూడా తేడా వస్తుంది. ఫలితంగా క్లోంగ్‌డాన్‌లో అనేక మంది ప్రజలు సాగుచేసే చేపలు, రొయ్యలజాతులకు ప్రమాదం ఏర్పడుతుంది. కనుక ఈ ప్లాంటు గనుక పని చేయడం మొదలు పెడితే 60 వేల మందికి ఉపాధినిస్తున్న తీరప్రాంత పర్యావరణవ్యవస్థకు తీవ్రప్రమాదం ఏర్పడుతుంది.

దీనిపై కోంగ్‌డాన్ ప్రజలు అనేక సంవత్సరాలు సాగించిన పోరాటం(తనిఖీ కోసం కేసు దాఖలు చేయడంతో సహా) అంతర్జాతీయ పరిశీలకుల ఉద్యమం ఫలించి చివరికి ఎడిబి ఈ ప్రాజెక్టుకు సహాయం నిలిపివేయడానికి నిర్ణయించింది.

### చష్మా కుడిగట్టు నీటిపారుదల ప్రాజెక్టు, పాకిస్తాన్

పాకిస్తాన్‌లోని సింధునది కుడిగట్టులో 2.31,000 హెక్టార్లకు నీటిపారుదల సదుపాయం కల్పించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. రూపకల్పనలో వైఫల్యాలు, ముంపు బాధితులకు పునరావాసంలో సమస్యల కారణంగా ఈ ప్రాజెక్టు పర్యావరణకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగించింది. రూపకల్పనలో లోపాల వల్ల వర్షాకాలంలో అనేక గ్రామాలు మునిగిపోయి వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ ప్రాజెక్టుతో స్థానికులకు మంచినీటి

కొరత ఏర్పడింది. చష్మా ప్రాజెక్టు పర్యావరణ ప్రభావాల మదింపు విషయంలో ఎడిబి తప్పటడుగులు వేసింది. దీనిపై పూర్తి స్థాయి పర్యావరణ మదింపును ఎడిబి జరిపించలేదు.

చష్మా ప్రాజెక్టు చివరికి ఎడిబిలో తనిఖీ కేసుగా మారింది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, అమలులో ఎడిబి యాజమాన్యం బ్యాంకు విధానాలు ఆరింటిని ఉల్లంఘించిందని బ్యాంకు తనిఖీ విభాగం తుది నివేదిక నిర్ధారించింది.

పైన పేర్కొన్న రెండు ఉదాహరణల్లో ప్రజలు తమకు ప్రాజెక్టుల వల్ల కలిగిన నష్టాలకు ఎడిబి జవాబుదారీ వహించాలని డిమాండు చేశారు. అయితే అనేక చోట్ల స్థానికులు ఎడిబి ప్రాజెక్టుల ప్రతికూల ఫలితాలను నిస్సహాయంగా సహించి ఊరుకున్నారు.

ఎడిబిపైనే ఎందుకు ఉద్యమం?

ప్రాజెక్టుల వల్ల ఎదురయ్యే సమస్యల విషయంలో ప్రభుత్వాలకూ సమాన బాధ్యత ఉన్నప్పటికీ ఈ క్రింది కారణాల వల్ల ఎడిబిపై ఒత్తిడి తీసురావడం ముఖ్యం:

- రుణగ్రహీత దేశాలకు ఎడిబి గణనీయ మొత్తాల్లో రుణాలు ఇస్తుంది గనుక ఆయా దేశాల అభివృద్ధి ప్రాధాన్యాల నిర్ణయాల్లో దాని ప్రభావం అధికంగా ఉంటుంది.
- ఎడిబి ఆమోదం పొందకుండా సాధారణంగా ఒక ప్రాజెక్టు అమలు జరగదు. ఈ విధంగా బ్యాంకు ఆమోదం పొందిన ప్రాజెక్టులకే ఇతర బహుళపక్ష, ద్వైపాక్షిక, ప్రైవేటురంగ సంస్థలు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తాయి.
- ఎడిబి పాక్షికంగా రుణదాత ప్రభుత్వాలు సమకూర్చే నిధులపై ఆధారపడుతుంది గనుక ఈ దేశాల ప్రజలు బ్యాంకు తమకు జవాబుదారీ వహించాలని కోరవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో ఉద్యమించే బృందాలు ఎడిబిపై ఒత్తిడి తీసుకురావడానికి అందుబాటులో ఉన్న ప్రతి సాధనాన్నీ ఉపయోగించుకుంటాయి.
- రుణాలు తీసుకునే ప్రభుత్వాలలో చాలా భాగం ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు. సామాజికంగా, పర్యావరణపరంగా ఖర్చుతో కూడిన ప్రాజెక్టులను ప్రత్యక్షంగా అమలు చేసేది ఈ నిరంకుశ ప్రభుత్వాలే అయినా ఈ దేశాల్లో తమ గోడును వెళ్ళబోసుకోడానికి, ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి ప్రజలకు అవకాశం ఉండదు గనుక బ్యాంకు ఈ దేశాలలో మరింత బాధ్యతగా వ్యవహరించాలన్నది ఉద్యమ బృందాల వాదన.
- తమ ప్రాజెక్టులలో అనేకం వాటి లక్ష్యాలను నెరవేర్చడంలో లేదా సుస్థిర ప్రయోజనాలను అందించడంలో విఫలమైనట్లు తన అంతర్గత మదింపులలో ఎడిబియే స్వయంగా అంగీకరించింది.
- ఏళ్ళ తరబడి దశాబ్దాల తరబడి కూడా ఎడిబి సహాయం పొందిన దేశాల్లో పేదరికం తగ్గలేదని, కొన్ని చోట్ల మరింత పెరిగిందని కూడా స్పష్టమవుతోంది.

ఎడిబి కార్యకలాపాలలో పౌరసమాజం పాత్ర

తమ దేశ దారిద్ర్య నిర్మూలన, అభివృద్ధి అవసరాలకు స్పందించే రీతిలో ఎడిబి సహాయం ఉండేటట్లు చూడటంలో పౌరసమాజ బృందాలు ఈ క్రింది మార్గాల ద్వారా ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించగలవు:

- తమ దేశంలో ఎడిబి నిధులతో అమలు జరిగే ప్రాజెక్టులను పర్యవేక్షించడం: ప్రాజెక్టులు ప్రణాళికా దశలో ఉండగానే పౌరసమాజం వాటి గురించి తెలుసుకోవడం మంచిది. దానివల్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు దాన్ని ఆమోదించక ముందే పౌరసమాజ బృందాలు దాన్ని ప్రభావితం చేయవచ్చు. ఒక ప్రాజెక్టు గురించి ఎంత ముందుగా తెలుసుకుంటే దాని అభివృద్ధి, అమలును అంత ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. ఎడిబి ప్రాజెక్టులను, కార్యక్రమాలను నిశితంగా గమనించడం ద్వారా పౌరసమాజ సంస్థలు నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకోగలవు.
- ఎడిబి, ఎడిబి ప్రాజెక్టుల వల్ల ప్రభావిమయ్యే ప్రజలకు సమన్వయకర్తలుగా వ్యవహరించడం: ఎడిబి నిధులతో

అమలయ్యే ప్రాజెక్టులు, కార్యక్రమాల వల్ల ప్రభావితులయ్యే ప్రజలతో ముందుగా సంప్రదింపులు జరపవలసిన బాధ్యత ఎడిబికి, రుణగ్రహీత దేశాలకు ఉంది. ఎడిబి విధివిధానాలను స్థానిక ప్రజలకు తెలియజెప్పి, వారు తమ అవసరాలను, సందేహాలను, భయాలను నేరుగా బ్యాంకు దృష్టికి తీసుకువెళ్ళేటట్లు చేయడంలో పౌరసమాజ బృందాలు కీలకపాత్ర వహించగలవు.

## ఎడిబి పరిపాలన, సంస్థాగత నిర్మాణం

### ఎడిబి అంటే ఏమిటి?

పరిచయం

ఆసియా అభివృద్ధి బ్యాంకు[1] ఎడిబి ఒక బహుళ పక్ష అభివృద్ధి బ్యాంకు(ఎండిబి). ఆసియా పసిఫిక్ ప్రాంతంలో పేదరికాన్ని తగ్గించడం, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం. ఆర్థిక, సాంఘికాభివృద్ధి కార్యకలాపాల కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు బ్యాంకు తక్కువ వడ్డీతో కూడిన దీర్ఘకాలిక రుణాలు, గ్రాంటుల ద్వారా ఆర్థిక మద్దతు, వృత్తిపరమైన సలహాలు అందజేస్తుంది. ఎడిబి సభ్యులుగా ఉండేందుకు పలు దేశాలు వాటా మూలధనం చెల్లిస్తాయి గనుక ఎడిబి ఒక బహుళపక్ష సంస్థ.

ఆసియా–పసిఫిక్ ప్రాంతం[2] లోని తన అభివృద్ధి చెందుతున్న సభ్యదేశాల(డిఎంసిలు) కోసం ఎడిబి ఈ క్రింది బాధ్యతలు నిర్వర్తిస్తుంది:

- తన సభ్య దేశాల(డిఎంసిలు)కు రుణాలు, ఈక్విటీ పెట్టుబడులు సమకూర్చుతుంది[3]
- ప్రాజెక్టులు, కార్యక్రమాల ప్రణాళిక, అమలుకు సాంకేతిక సహాయం, సలహా సేవలు[4] అందిస్తుంది.
- అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. అందుకు అనువైన వాతావరణం కల్పిస్తుంది.
- సభ్యదేశాల అభివృద్ధి విధానాలు, ప్రణాళికల సమన్వయానికి సహకరిస్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో ఎడిబి తన రుణగ్రహీత దేశాలకు ఏటా 500 నుంచి 600 కోట్ల డాలర్లు అందజేస్తున్నది. ఎడిబి ఇచ్చే రుణం అభివృద్ధి ప్రాధాన్యలకే ఉద్దేశించింది గనుక ఇది ద్వైపాక్షిక ఆర్థిక సహాయం వంటిదే అయినా ఈ ఆర్థిక సహాయం అందించడానికి ఎడిబి నిర్ణయం తీసుకునే ప్రక్రియ సంక్లిష్టంగా ఉంటుంది. ఎడిబి అనేక విభిన్న దేశాల యాజమాన్యంలో ఉన్న సంస్థ కావడమే ఇందుకు కారణం.

ఎడిబిలో నిర్ణయ ప్రక్రియ

ఎడిబిలో 64 దేశాలకు చెందిన వాటాదారులు ఉన్నారు. వీరిలో అత్యధిక షేర్లను కలిగి ఉన్న దేశాలు జపాన్, అమెరికా. బ్యాంకు అత్యున్నత విధాన నియామక సంస్థ గవర్నర్ల బోర్డు. ఇందులో ప్రతి సభ్య దేశానికి ఒక ప్రతినిధి ఉంటారు. సాధారణంగా గవర్నర్‌లు తమ సొంత దేశంలో ఆర్థికమంత్రి, కేంద్రబ్యాంకు గవర్నర్ లాంటి కీలక పదవుల్లో ఉంటారు. గవర్నర్ల బోర్డు సాధారణంగా ఏడాదికి ఒకసారి మేలో ఎడిబి వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) సందర్భంగా సమావేశమవుతుంది. దేశాల సభ్యత్వాన్ని ఆమోదిస్తూ తీర్మానాలు ఆమోదించడం, ఏయే రంగాల్లో బ్యాంకు అద్భుత ప్రగతి సాధించిందీ, ఏ విషయాల్లో అది తన పని తీరు మెరుగుపరచుకోవలసి ఉందీ వివరిస్తూ ప్రకటనలు జారీ చేయడం గవర్నర్ల బోర్డు పని. ఎడిబి రోజువారీ నిర్వహణలో గవర్నర్ల ప్రమేయం పెద్దగా ఉండదు.

గవర్నర్ల బోర్డు తన అధికారంలో ఎక్కువ భాగాన్ని 12 మంది సభ్యుల కార్యనిర్వాహక డైరెక్టర్ల బోర్డుకు బదిలీ చేస్తుంది. తాను లేనప్పుడు తన బాధ్యతలు నిర్వహించేందుకు ప్రతి కార్యనిర్వాహక డైరెక్టరు(ఇడి), ఒక ప్రాతినిధ్య డైరెక్టర్(అల్టర్నేట్ డైరెక్టర్ లేదా ఎడి)ను నియమిస్తాడు. మామూలుగా సభ్యదేశాలు తమ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వారినే కార్యనిర్వాహక లేదా ప్రాతినిధ్య కార్యనిర్వాహక డైరెక్టర్లుగా నియమిస్తాయి. వీరి పదవీకాలం రెండేళ్ళు ఉంటుంది. ఇడిలు, ప్రాతినిధ్య ఇడిలకు అభివృద్ధి సలహాదారులు, ఇతర సిబ్బంది సహాయపడతారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో ఉన్న ఎడిబి ప్రధాన కార్యాలయంలోనే వీరి కార్యాలయాలు ఉంటాయి.

అమెరికా, జపాన్, చైనాలు ఎడిబిలో అతి పెద్ద వాటాదారులు. వాటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వాటికి ప్రాతినిధ్యం వహిస్తారు. బోర్డులోని మిగిలిన తొమ్మిది మంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(ఇడిలు) వివిధ దేశాల బృందాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ విధంగా అనేక దేశాల ఒక ఇడి కార్యాలయమే ఉంటుంది. అవి తమ అభిప్రాయాలను ఈ ఉమ్మడి ఇడి ద్వారానే వ్యక్తం చేయాల్సి ఉంటుంది.

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేశం, అది ప్రాతినిధ్యం వహించే దేశాలు

జపాన్

అమెరికా

చైనా

భారత్, బంగ్లాదేశ్; భూటాన్, లావోస్, తజికిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్

ఆస్ట్రేలియా; అజర్‌బైజాన్, కంబోడియా, హాంకాంగ్, చైనా, కిరిబాటి, మైక్రోనేషియా రాష్ట్రాల సమాఖ్య, నవూర,. సొలొమన్ దీవులు, తువాలు

జర్మనీ, బ్రిటన్ ; ఆస్ట్రియా, లక్సెంబర్గ్, టర్కీ

బెల్జియం, ఇటలీ; ఫ్రాన్స్, పోర్చుగల్, స్పెయిన్, స్విట్జర్లాండ్

కెనడా, నార్వే ; డెన్మార్క్, ఫిన్లాడ్, నెదర్లాడ్స్, స్వీడన్

థాయ్‌లాండ్, మియన్మార్(బర్మా); మలేసియా, నేపాల్, సింగపూర్

పాకిస్తాన్, ఫిలిప్పీన్స్; కజకస్తాన్, మాల్దీవులు, మార్షల్ ఐలండ్స్, మంగోలియా

ఇండోనేషియా, న్యూజిలాండ్; కుక్ ఐలండ్స్, కిర్ఘిజ్ రిపబ్లిక్, సమోవా, టోంగా

కొరియా, ఉజ్బెకిస్తాన్; పాపువా న్యూగినీ, శ్రీలంక, తైపే, చైనా, వనువాతు, వియత్నాం.

గమనిక : పైన ఎడమ వేపు పెద్ద అక్షరాలతో పేర్కొన్న దేశాలకు చెందినవారే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు, ప్రాతినిధ్య డైరెక్టర్లుగా ఉంటారు. కొన్ని ఇడి, ఎఇడి పదవులను ఒకే బృందంలోని దేశాలు వంతులవారీగా నిర్వహిస్తాయి.

తమ వాటా పరిమాణానికి గుర్తింపుగా భారత్, ఆస్ట్రేలియా ఎప్పుడూ ఇటువంటి దేశాల బృందాలు రెండిటికి నాయకత్వం వహిస్తూ వస్తున్నాయి. రెండు కార్యాలయాలు ప్రధానంగా ఐరోపా దాతలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. కనుక పశ్చిమ ఐరోపా దేశాల ఇడిలు వంతుల వారీగా వాటికి ప్రాతినిధ్యం వహిస్తారు. మొత్తం మీద, 12 ఇడి పదవుల్లో ఆరు విరాళాలిచ్చే దేశాల అధీనంలో (ఆస్ట్రేలియా ఇడి కంబోడియాతో పాటు పసిఫిక్ ప్రాంతాల దేశాలకు ప్రాతినిధ్యం వహించినప్పటికీ) ఉంటాయి.

ఇడిలు ప్రాతినిధ్య ఇడి(ఎఇడిలు) ఎడిబిలో పూర్తి కాలం పని చేస్తారు. రుణాలు, హామీలు, సాంకేతిక సహాయగ్రాంటులపై నిర్ణయాలు తీసుకోడానికి వీరు వారానికి రెండు సార్లు సమావేశమవుతారు. ప్రభుత్వ రంగ ప్రాజెక్టులకు ఇచ్చే 20 కోట్ల డాలర్లలోపు రుణాలు ప్రైవేటు రంగ ప్రాజెక్టులకు ఇచ్చే 5కోట్ల డాలర్లలోపు రుణాలను 'నిరభ్యంతర ప్రాతిపదిక'న ఆమోదిస్తారు.

ప్రతి ఇడి వోటు, తద్వారా దాని విలువ అతడు ప్రాతినిధ్యం వహించే దేశం షేర్ల పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. అతి పెద్ద రుణదాతలైన అమెరికా, జపాన్‌లు వోటింగ్ అధికారంలో దాదాపు 13 శాతాన్ని కలిగి ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో అమల్లో ఉండే "ఒక దేశం, ఒక ఓటు" నియమానికి భిన్నంగా ఎడిబిలో "ఒక డాలర్, ఒక ఓటు" పద్ధతి అమల్లో ఉంటుంది. ఒక దేశం సంపద, బ్యాంకుకు అది ఇచ్చే నిధుల పరిమాణాన్ని బట్టి ఆ దేశం ఓటుకు విలువ

ఉంటుంది గనుక ఎడిబిలో ధనిక దేశాలకు ఎక్కువ పలుకుబడి ఉంటుంది. అలాగే బ్యాంకు నుంచి ఎక్కువ మొత్తాల్లో రుణాలు తీసుకునే చైనా, భారత్‌లకు కూడా ఎడిబిలో అధిక ప్రాబల్యం ఉంటుంది. ఎందుకంటే ఈ దేశాలు అప్పులు తీసుకోకపోతే బ్యాంకు తన వ్యాపారంలో గణనీయమైన భాగాన్ని కోల్పోతుంది.

ఎడిబి కార్యకలాపాల గురించి తమ ఆందోళనలు, ఫిర్యాదుల గురించి ఎడిబి సభ్యదేశాల పౌరులు నిర్భయంగా, నిర్మొహమాటంగా తమ ఇడిని లేదా ప్రాతినిధ్య ఇడి(ఎఇడి)ని సంప్రదించవచ్చు. తాము ఏ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆ దేశాల పౌరులు ఫిర్యాదులు, అభ్యంతరాలకు బోర్డు సభ్యులు స్పందించాలి, జవాబుదారీ వహించాలి.

కార్యనిర్వాహక డైరెక్టర్ల బోర్డుకు ఎడిబి అధ్యక్షుడు నాయకత్వం వహిస్తారు. ఈయన పదవీకాలం ఐదేళ్ళు. ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విషయంలో మాదిరిగానే ఎడిబిలో కూడా కొన్ని నాయకత్వ స్థానాలు సంప్రదాయకంగా-అధికారికంగా కాదు బ్యాంకులో బాగా పలుకుబడి గల దేశాలకే కేటాయించబడతాయి. ఉదాహరణకు ఎడిబి అధ్యక్షుడు ఎప్పుడూ జపాన్‌కు చెందిన వ్యక్తే అయి ఉంటారు(ఎడిబి అధ్యక్షుడు ప్రాంతీయ సభ్య దేశానికి చెందిన వారు అయి ఉండాలని ఎడిబి నియమావళి చెబుతోంది). మూడు ఉపాధ్యక్ష స్థానాలూ ఐరోపా, అమెరికా, ఆసియాలకు కేటాయించడం ఆనవాయితీ. ఎడిబి ఇటీవలే నాల్గవ ఉపాధ్యక్ష పదవిని కొత్తగా మేనేజింగ్ డైరెక్టర్ పదవిని ఏర్పాటు చేసింది. కాగా బ్యాంక్ ప్రధాన న్యాయసలహాదారు పదవి ఎప్పుడూ అమెరికన్‌కే దక్కుతుంది.

ప్రాంతీయ విభాగాలు

సభ్యదేశాలలో తన కార్యకలాపాలను ఎడిబి ఐదు ప్రాంతీయ విభాగాలుగా వర్గీకరించింది. భౌగోళిక సామీప్యత, సాంస్కృతిక సారూప్యత, ఆర్థిక వ్యవస్థలు, సామాజిక వ్యవస్థ, అభివృద్ధి దశ, కార్యకలాపాల వెసులుబాటు, ఉపప్రాంతీయ సహకారం, ప్రస్తుత ఉపప్రాంతీయ బృందాలతో అనుసంధానం తదితర అంశాల ఆధారంగా దేశాల ప్రాంతాలవారీ విభజన ఉంటుంది. ప్రతి ప్రాంతానికి ప్రాంతీయ యాజమాన్య బృందం, దేశ బృందాలు ఉంటాయి. ఇవి ప్రాంతీయ డైరెక్టర్ జనరల్ క్రింద ఇవి పని చేస్తుంటాయి. ఈ ప్రాంతాలు:

| | |
|---|---|
| తూర్పు, మధ్యాసియా మంగోలియా | ఆర్మీనియా, అజర్‌బైజాన్, చైనా, హాంకాంగ్, కజకస్తాన్, దక్షిణకొరియా, కిర్గిజిస్తాన్, తైపే, తజకిస్తాన్, తుర్కెమినిస్తాన్, ఉజ్బెకిస్తాన్ |
| మెకాంగ్ | కంబోడియా, లావోస్, బర్మా(మియన్మార్), థాయ్‌లాండ్, వియత్నాం |
| పసిఫిక్ | కుక్ ఐలండ్, ఫిజీ, కిరిబాటి, మార్షల్ దీవులు, మైక్రోనేషియా రాష్ట్రాల సమాఖ్య, నవురు, పలావు ,పాపువాన్యూగినీ, సమోవ, సొలొమన్ దీవులు, తిమోర్-లెస్ట్, టోంగా, తువాలు, వనువాతు |
| దక్షిణాసియా | ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక |
| ఆగ్నేయాసియా | ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్ |

ప్రతి ప్రాంతీయ విభాగంలో సాధారణంగా అనేక డివిజన్లు ఉంటాయి. అవి రూపొందించే, అమలు చేసే ప్రాజెక్టుల స్వభావాన్ని బట్టి డివిజన్లను ఏర్పాటు చేస్తారు. ఈ డివిజన్లలో అధికారులు మామూలుగా ఎడిబి ఆర్థిక సాయంతో అమలయ్యే నిర్దిష్ట ప్రాజెక్టులు, కార్యక్రమాలను రూపొందించిన వారే అయి ఉంటారు. ప్రాజెక్టుల అన్ని దశల్లోనూ వాటిని పర్యవేక్షించడం, ఆ ప్రాజెక్టులు, కార్యక్రమాలు ఎడిబి విధానాలు, పద్ధతులు7 కు అనుగుణంగా ఉండేటట్లు చూడటం ఈ అధికారుల బాధ్యత.

ఒక కార్యక్రమం లేదా ప్రాజెక్టు పూర్తి వివరాలు ఈ అధికారుల దగ్గర ఉంటాయి. ప్రతి ప్రాజెక్టు లేదా కార్యక్రమం ఒక “బృందం నాయకుడి”కి అప్పగించబడుతుంది. ఆ ప్రాజెక్టు పరిస్థితి, వివరాలు తెలుసుకోవాలనుకునే వారు ఈ బృందం నాయకుడిని సంప్రదించడం మంచిది. ప్రాజెక్టు గురించి అభ్యంతరాలను, దానిపై దుష్ఫలితాలపై ఆందోళనలనూ కూడా అతనికి తెలియజేయవచ్చు. ఈ బృందనాయకుడి పేరు, సంప్రదించాల్సిన చిరునామా ఎడిబి వెబ్‌సైట్‌లోని ప్రాజెక్ట్

ప్రొఫైల్‌లో ఉంటాయి.9

ప్రతి సెక్టర్ డివిజన్‌లో ఏయే తరహా ప్రాజెక్టులకు రూపకల్పన జరుగుతుందో ఈ క్రింద పేర్కొనబడ్డాయి:

| డివిజన్ | ప్రాజెక్టుల స్వభావం |
|---|---|
| మౌలిక సదుపాయాలు10 | రోడ్లు, థర్మల్ విద్యుత్కేంద్రాలు, విద్యుత్ ప్రసార సౌకర్యాలు |
| వ్యవసాయం, పర్యావరణం సహజవనరులు | నీటిపారుదల, వ్యవసాయం, పశుగణం, ఎగుమతి కోసం చేపలు, రొయ్యల పెంపకం |
| సామాజికరంగాలు | ఆరోగ్యం; విద్యా ప్రాజెక్టులు |
| పరిపాలన, ఫైనాన్స్, వ్యాపారం | మార్కెట్‌ను మరింత సరళీకరించే దిశలో ద్రవ్యరంగ సిఫార్సులను ప్రోత్సహించడం |

ప్రతి విభాగాన్ని డైరెక్టర్ జనరల్, ఆయన బృందం నిర్వహిస్తారు. ఈ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్, సీనియర్ సలహాదారులు, ఆర్థికవేత్తలు ఉంటారు. తన సిబ్బంది ఎడిబి విధానాలు, నియమాలకు కట్టుబడి వ్యవహరిస్తున్నదీ లేనిదీ ధ్రువీకరించుకోవలసింది డైరెక్టర్ జనరలే గనుక ప్రాజెక్టును గురించి అభ్యంతరాలు, ఆందోళనలు ఉన్న వారు ముందుగా ఆయనకు తెలియ జేయడం మంచిది. తమ విభాగం ఇచ్చే రుణాలు, సాంకేతిక సహాయ గ్రాంటుల విషయంలో కూడా డైరెక్టర్ జనరల్‌ను బాధ్యుడ్ని చేయవచ్చు.

ఇతర ముఖ్య విభాగాలు

అ క్రింది విభాగాలు అన్ని ప్రాంతీయ విభాగాల పరిధిలో ఉండే కార్యకలాపాలు కొన్ని నిర్వహిస్తాయి. వెబ్‌సైట్‌లో ప్రతి విభాగపు వెబ్‌లింక్‌లోను వీటికి సంబంధించిన అదనపు సమాచారం లభిస్తుంది.

జవాబుదారీ యంత్రాంగం : జవాబుదారీ యంత్రాంగంలో రెండు కార్యాలయాలు ఉంటాయి. ఒకటి (ఒఎస్‌పిఎఫ్), అనుగుణ్యత సమీక్షా సంఘం కార్యాలయం(ఒసిఆర్‌పి). ఈ రెండు కార్యాలయాల గురించి సమాచారం కోసం బ్యాంకు సమాచార కేంద్రం (బిఐసి) వారి "ఆసియా అభివృద్ధి బ్యాంకు విధాన చట్రం" అనే కరదీపికను చూడండి. అలాగే ఎస్‌పిఎఫ్ గురించి -- http://www.adb.org/SPF వెబ్‌సైట్‌లోను, సిఆర్‌పి గురించి -- http://compliance.adb.org వెబ్‌సైట్‌లోను వివరాలు ఉంటాయి.

అవినీతి నిరోధక విభాగం : ఎడిబి కార్యకలాపాల్లో మోసం, అవినీతి జరిగినట్లు వచ్చే ఆరోపణలను ఈ యూనిట్ పరిశీలిస్తుంది. జనరల్ ఆడిటర్ కార్యాలయంలోనే ఈ విభాగం ఉంటుంది. దర్యాప్తు సమగ్రంగా జరిగేందుకు ఫిర్యాదు చేసేవాళ్ళు తమ పేర్లు, వివరాలు ఇవ్వాలని ఇది సూచిస్తుంది. అయితే అజ్ఞాత వ్యక్తులు చేసే ఫిర్యాదులను అంగీకరిస్తుంది. దీని వెబ్‌లింక్: http://www.adb.org/Anticorruption/unit.asp.

కార్యకలాపాల మదింపు విభాగం (ఒఇడి): ఎడిబిలోనే ఒక స్వతంత్ర విభాగం ఈ కార్యకలాపాల మదింపు విభాగం(ఒఇడి). ఇది అధ్యక్షుడి క్రిందగాక నేరుగా డైరెక్టర్ల బోర్డు క్రింద పని చేస్తుంది. అన్నిటినీ కాక కొన్ని ఎంపిక చేసిన ప్రాజెక్టులు, కార్యక్రమాలు, సాంకేతిక సహాయ(టిఏ) రుణాలు, గ్రాంటుల పనితీరును, ప్రభావాన్ని మదింపు చేస్తుంది. స్థూలంగా ఎడిబివిధానాలు, పద్ధతులు, విధివిధానాల సమర్థతను కూడా ఇది అంచనా వేస్తుంది. ఎడిబి కథనం ప్రకారం పూర్తయిన ఎడిబి ప్రాజెక్టులలో 40 శాతాన్ని ఒఇడి మదింపు చేసి ఈ క్రింది తరహా నివేదికలు తయారు చేస్తుంది. అందరికీ లభ్యమయ్యే ( http://www.adb.org/OED )నివేదికలు పౌరసమాజ సంస్థలకు ఎంతగానో ఉపయోగపడగలవు. ఒఇడి తయారు చేసే నివేదికలు:

- ప్రాజెక్టు పనితీరు ఆడిట్ నివేదిక(పిపిఎఆర్): ప్రాజెక్టు పూర్తయిన కొంతకాలం తరువాత దాని ప్రభావాలను, సమర్థతను, మనుగడ అవకాశాలను మదింపు చేస్తుంది.
- దేశసహాయ కార్యక్రమ మదింపు(సిఎపిఇ): ఒక దేశానికి నిర్దిష్ట కాలంలో ఎడిబి మొత్తం రుణసహాయం ప్రభావాన్ని అంచనా వేస్తుంది.

- ప్రత్యేక మదింపు అధ్యయనాలు(ఎస్ఇఎస్): కొన్ని ఎంపిక చేసిన దేశాలలో ప్రత్యేకంగా ఒక రంగానికి ఎడిబి అందజేసిన సహాయం ప్రభావాలను పరిశీలిస్తుంది.
- సాంకేతిక సహాయ పని తీరు ఆడిట్ నివేదిక(టిఎపిఎఆర్) : ఎడిబి అందించిన సాంకేతిక సహాయ రుణాలు/ గ్రాంటుల ఫలితాలను, ఉపయోగాన్ని మదింపు చేస్తుంది.

ప్రైవేటు రంగ కార్యకలాపాల విభాగం (పిఎస్ఒడి): ప్రధానంగా ద్రవ్యరంగం, మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరించే ప్రైవేటు రంగ ప్రాజెక్టులకు నేరుగా సహాయం చేయడం ఈ విభాగం పని. ప్రైవేటు రంగానికి నేరుగా సహాయం అందించడానికి సంబంధించిన ఎడిబి విధానాలను పిఎస్ఒడి రూపొందించి అమలు చేయడం కూడా చేస్తుంది.(http://www.adb.org/PSOD/).

ప్రాంతీయ సుస్థిరాభివృద్ధి విభాగం(ఆర్ఎస్డిడి): ఎడిబి తన సొంత విధానాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటున్నదీ లేనిదీ గమనించడం ఈ విభాగం విధి.(http://www.adb.org/RSDD/)

వ్యూహ, విధాన విభాగం (ఎస్పిడి) : ఈ విభాగం అన్ని ఎడిబి విధానాల రూపకల్పన, సమీక్షలను పర్యవేక్షిస్తుంది. ఎడిబికి ఒక వ్యూహాత్మక ప్రణాళికా దృక్పథాన్ని, మధ్యకాలిక, దీర్ఘకాలిక దిశను అందిస్తుంది. విధానాలకు, కార్యకలాపాలకు సమన్వయం సాధించడం, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలతో ఎడిబి సంబంధాలు ముఖ్యంగా వనరుల సమీకరణకు సంబంధించి కలిగి ఉండేటట్లు చూడటం చేస్తుంది.( http://www.adb.org/SPD/default.asp )

బాహ్యసంబంధాల విభాగం (డిఇఆర్): ఎడిబి పాత్ర, కార్యకలాపాల పట్ల అవగాహనను పెంచేందుకు ఈ విభాగం సమాచారపరమైన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 2005లో ఎడిబి ఆమోదించిన 'ప్రజాసమాచార వెల్లడి విధానం' ను అమలు చేయండ కూడా దీని బాధ్యత. దీనిపై మరింత సమాచారం కోసం "ఎడిబి పారదర్శకత : ఎడిబి నుంచి సమాచారాన్ని పొందడం ఎలా?" అనే కరదీపికను చూడండి.(http://www.adb.org/OER)

ఎన్జీవో కేంద్రం: పౌరసమాజ సంస్థలతో ఎడిబి తన సహకారాన్ని పటిష్ఠం చేసుకునేటట్లు చూడడం, వాటి ఆందోళనల గురించి వాటితో సంప్రదించడం ఎన్జీవో కేంద్రం పని. ప్రాంతీయ, సుస్థిరాభివృద్ధి విభాగం(ఆర్ఎస్డిడి) కార్యాలయంలోనే ఈ కేంద్రం ఉంటుంది. http://www.adb.org/NGOs/ngocenter.asp

ఎడిబికి నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?

ఈ క్రింది మార్గాల ద్వారా ఎడిబి తన కార్యకలాపాలకు నిధులు సమకూర్చుకుంటుంది:

- బాండ్ల జారీ(మార్కెట్లో) : ఎడిబి ట్రిపుల్ ఎ రేటింగ్ కలిగి ఉంది. బాండ్ల జారీ ద్వారా ఏడాదికి 400-500 కోట్ల డాలర్లు సమకూర్చుకుంటుంది.
- రుణగ్రహీత దేశాలు చెల్లించే వడ్డీ, అసలును తిరిగి రుణాలుగావివ్వడం: (ఇందులో రుణగ్రహీత దేవాల ప్రజల కష్టార్జితం ఉంటుంది).
- తన దాత సభ్యులు ఇచ్చే నిధులు: (ఇందులో దాత దేశాల ప్రజల కష్టార్జితం ఉంటుంది).

ఎడిబి తన కార్యకలాపాల కోసం నిధులకు సహఫైనాన్సింగ్ మార్గాలను కూడా అనుసరిస్తోంది. సహఫైనాన్సింగ్ అంటే ఒక ప్రాజెక్టుకు ఎడిబి తన సొంత నిధులు ఇవ్వడంతో పాటు మరో ఫైనాన్సింగ్ సంస్థ ద్వారా కూడా నిధులు ఏర్పాటుచేస్తుంది. రుణగ్రహీత దేశ ప్రభుత్వం కూడా ఈ ఫైనాన్సింగ్ను ఏర్పాటు చేసుకుంటుంది. 2004లో ఎడిబి 240 కోట్ల డాలర్ల సహఫైనాన్సింగ్ను సమీకరించింది. ఆ సంవత్సరంలో ఎడిబి మొత్తం రుణాల్లో ఇది 46 శాతం. వాణిజ్య బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రిస్కులను పంచుకునే ఇతర వాణిజ్య భాగస్వాముల నుంచి ఎడిబి సేకరించిన మొత్తం 170 కోట్ల డాలర్లు. ఎడిబి అధికారిక అభివృద్ధి భాగస్వాములు, ఇతర బహుళపక్ష సంస్థల ద్వారా గ్రాంటులు, రుణాల రూపంలో సమీకరించిన మొత్తం 71.30 కోట్ల డాలర్లు.

1) ఆసియా అభివృద్ధితో పాటు ఇతర బహుళపక్ష అభివృద్ధి బ్యాంకు(ఎండిబిలు)లలో ప్రపంచబ్యాంకు, ఐరోపా పునర్నిర్మాణం, అభివృద్ధి బ్యాంకు(ఇబిఆర్డి), అంతర అమెరికా అభివృద్ధి బ్యాంకు(ఐడిబి), ఆఫ్రికా అభివృద్ధి

బ్యాంకు(ఎఫ్‌డిబి)లు ఉన్నాయి.

2) బిఐసి కరదీపిక 'ఎడిబి పెట్టుబడి కార్యకలాపాల మౌలికాంశాలు' లో వీటి గురించి వివరించబడింది.

3) ప్రతిపాదిత, ఆమోదిత ప్రాజెక్టు లేదా కార్యక్రమ రుణాల గురించిన ప్రాథమిక సమాచారం http://www.adb.org/Projects/profiles.asp లో లభిస్తుంది.

4) ఎడిబి నిధులతో కూడిన సాంకేతిక సహాయం గురించిన సమాచారం http://www.adb.org/TA/default.asp లో దొరుకుతుంది.

5) ఎడిబి సంస్థాగత నిర్మాణపటం కోసం అనుబంధం - I లో చూడండి.

6) 2005 నవంబర్ నాటికి పదవుల్లో ఉన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(ఇడిలు), ప్రాతినిధ్య(అల్టర్నేట్) ఇడిల జాబితా, కార్యాలయ సమాచారం అనుబంధం-IIలో ఇవ్వబడింది. మరింత తాజా జాబితా కోసం బ్యాంకు సమాచార కేంద్రం వెబ్‌సైట్ www.biscusa.org/bicusa/issues/mise_resources/111.php ఇంకా ఎడిబి వెబ్‌సైట్ www.adb.org/BOD/ చూడండి.

7) పది లక్షల(ఒక మిలియన్) డాలర్ల కంటే తక్కువ గ్రాంటులను అధ్యక్షుడు ఆమోదిస్తాడు. లక్షా 50 వేలు- ఐదు లక్షల లోపు సాంకేతిక సహాయ(టిఎ) గ్రాంటులను సంబంధిత ఉపాధ్యక్షుడు ఆమోదిస్తారు. లక్షా50 వేల డాలర్లలోపు టిఎలను సంబంధిత ప్రాంతీయ విభాగపు డైరెక్టర్ జనరల్ ఆమోదిస్తారు.

8) ఎడిబి విధానాల కోసం "ఎడిబి విధాన చట్రం, స్వతంత్ర జవాబుదారీ యంత్రాంగం" అనే కరదీపికను చూడండి.

9) ప్రాజెక్టు ప్రొఫైల్స్ http://www.adb.org/projects/profiles.asp చూడండి.

10)దక్షిణాసియా ప్రాంతీయ విభాగంలో ఒక మౌలిక సదుపాయాల డివిజన్‌కు బదులు రెండు డివిజన్లు ఉన్నాయి: ఒకటి రవాణా, కమ్యూనికేషన్ల డివిజన్, మరొకటి ఇంధన డివిజన్.

11)2004లో రుణ కార్యకలాపాలకై సహఫైనాన్సింగ్ కార్యకలాపాల వివరాల కోసం http://www.adb.org/Documents/Others/Cofinancing/IN94-05.pdf చూడండి.

## ఎడిబి పెట్టుబడి కార్యకలాపాల మౌలిక నియమాలు

ఆసియా పసిఫిక్‌లోని అభివృద్ధి చెందుతున్న, పరిణామ దశలో ఉన్న దేశాలకు తక్కువ వడ్డీతో కూడిన దీర్ఘకాలిక రుణాలు, గ్రాంటుల ద్వారా ఆర్థిక మద్దతు, వృత్తిపరమైన సహాయాన్ని ఎడిబి అందిస్తుంది. ప్రభుత్వాలకు, ప్రైవేటు కంపెనీలకూ కూడా బ్యాంకు ఈ సేవలను అందిస్తుంది. అయితే వ్యక్తులకు మాత్రం ఇవ్వదు.

అభివృద్ధి చెందుతున్న సభ్యదేశాలకు(డిఎంసిలు) ఎడిబి ఈ క్రింది రకాల ఆర్థిక సేవలను ఎడిబి అందజేస్తుంది:

- సాధారణ పెట్టుబడి వనరులు: బ్యాంకు ఇచ్చే రుణాల్లో 75 శాతం ఈ సాధారణ పెట్టుబడి వనరుల(ఒసిఆర్) కిందకే వస్తాయి. వీటి కాలవ్యవధి మామూలుగా 15-25 సవంత్సరాలు ఉంటుంది. మార్కెట్ రేటుని బట్టి వడ్డీ నిర్ణయిస్తారు. ఆర్థిక అభివృద్ధిలో కాస్త పై స్థాయిలో ఉన్న సభ్యదేశాలకు వీటిని బ్యాంకు ఇస్తుంది.
- ఆసియా అభివృద్ధి నిధి(ఎడిఎఫ్): అల్పాదాయ దేశాలకు రాయితీతో కూడిన రుణాలివ్వడానికి ఆసియా అభివృద్ధి పేరిట 1973లో ప్రత్యేక నిధిని ప్రారంభించారు. ఎడిఎఫ్ ప్రాజెక్టు రుణాల చెల్లింపు కాలం ఎక్కువగా, నిధి అంటే 32 సంవత్సరాలు ఉంటుంది. పైగా ఇందులో 8 ఏళ్ళు వెసులుబాటు వ్యవధి(గ్రేస్ పీరియడ్). ఈ కాలానికి రుణగ్రహీతలు వడ్డీ చెల్లించనక్కర్లేదు. ఈ రుణాలకు వడ్డీ కూడా చాలా తక్కువగా -1 నుంచి 1.5 శాతం మాత్రమే- బ్యాంకు వసూలు చేస్తుంది. అతి పేద దేశాలకు మాత్రమే రుణాలు ఇస్తారు. అనేక దేశాలు ఒసిఆర్, ఎడిఎఫ్ రుణాలు రెండింటినీ తీసుకుంటాయి.

ఎడిఎఫ్‌కు నిధులు ప్రాంతీయ, ప్రాంతీయేతర సభ్యదేశాల హామీ విరాళాల ద్వారా సమకూరుతాయి. నాలుగేళ్ళకు ఒక సారి ఈ దేశాలు ఫలానా మొత్తంలో డబ్బు ఇస్తామని హామీ ఇచ్చి ఆ ప్రకారం నిధులు సమకూరుస్తాయి. ఈ

విరాళాలను ‘భర్తీ నిధులు’గా పిలుస్తారు. విరాళాలిచ్చే దేశాలు, ఎడిబి సంప్రదింపుల ద్వారా ఎవరు ఎంత ఎప్పుడు ఇవ్వాలో నిర్ణయిస్తాయి. నిధులు ఇవ్వడానికి ఆయా దేశాలు విధించే షరతులు కూడా ఈ చర్చల్లో ఖరారవుతాయి. ప్రస్తుత ఎడిఎఫ్ 9వ ‘భర్తీనిధుల దశ’ కొనసాగుతోంది. ఇది జనవరి 2005లో ప్రారంభమై 2008 డిసెంబర్‌లో – అంటే నాలుగేళ్ళు – ముగుస్తుంది. మొత్తం ఎడిబి సహాయంలో ఈ దశ భర్తీ నిధుల పరిమాణం 27 శాతం. 24 దేశాలు ఈ రుణాలు తీసుకుంటున్నాయి.

రుణగ్రహీతలు ఎడిబి నిధులను ఎలా ఉపయోగించుకుంటారు?

ఎడిబి అభివృద్ధి చెందుతున్న సభ్యదేశాలకు(డిఎంసిలకు) అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తం రుణాలు ఇస్తుంది. వాణిజ్య బ్యాంకులు వసూలు చేసే వడ్డీ కంటే ఈ రుణాలపై వడ్డీ తక్కువ. ఒక ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో ఎడిబి ఇచ్చే నిధులతో పాటు రుణగ్రహీత దేశం కూడా కొంత భాగం భరించాలి. సాధారణంగా ఎడిబి వాటా చాలా ఎక్కువగా ఉంటుంది.

ప్రాజెక్టు లేదా కార్యక్రమం తన లక్ష్యాలు సాధించడంలో విజయవంతమైందా లేదా అన్న దానితో నిమిత్తం లేకుండా రుణగ్రహీత వడ్డీతో సహా ఎడిబి రుణాలను చెల్లించాలన్న విషయం ఇక్కడ జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ భారాన్ని అంతిమంగా మోసేది దేశపౌరులే.

ఎడిబి నిధులతో చేపట్టే ప్రాజెక్టులు, కార్యక్రమాలు చాలా సందర్భాలలో విజయవంతం కావడం లేదని, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో దారిద్ర్యాన్ని నిర్మూలించాలన్న ఎడిబి ప్రధాన లక్ష్య సాధనకు అవి దోహదం చేయడం లేదని బ్యాంకు కార్యకలాపాలను పరిశీలిస్తున్న సంస్థలు గమనించాయి. చివరికి బ్యాంకు సొంత ‘కార్యకలాపాల మదింపు విభాగం’(ఒఇడి) కూడా తన ప్రాజెక్టులలో చాలా భాగం విజయవంతం కావడం లేదని, లేదా పాక్షిక ఫలితాలను మాత్రమే ఇస్తున్నాయని అంగీకరించింది.

| రంగాలవారీగా రుణాలు(2004) | మిలియన్ డాలర్లు | వార్షిక రుణాలలో శాతం % |
|---|---|---|
| రవాణా, కమ్యూనికేషన్లు | 2,031 | 38.4 |
| ఇంధనం | 762 | 14.4 |
| బహుళ రంగాలు | 651 | 12.3 |
| న్యాయ, ఆర్థిక యాజమాన్య ప్రభుత్వ విధానం | 584 | 11.0 |
| ఫైనాన్స్ | 338 | 6.4 |
| విద్య | 278 | 5.2 |
| ఆరోగ్యం, పోషకాహారం, సామాజిక రక్షణ | 273 | 5.2 |
| వ్యవసాయం, సహజవనరులు | 199 | 3.8 |
| పరిశ్రమలు, వ్యాపారం | 148 | 2.8 |
| నీటిసరఫరా,పారిశుధ్యం,వ్యర్థాల నిర్వహణ | 30 | 0.6 |
| మొత్తం | 5,293 | 100.00 |

మూలం:ఎడిబి వెబ్‌సైట్ (http://www.adb.org/About/glance.asp).

ప్రభుత్వరంగ ప్రాజెక్టులకు రుణాలు: ప్రధానంగా ప్రభుత్వరంగంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు–ఇంధనవనరులు, రవాణా, కమ్యూనికేషన్, వ్యవసాయ రంగం మొదలైన రంగాలలో ప్రాజెక్టులకు ఎడిబి సహాయం అందిస్తుంది. రోడ్లు, వంతెనల నిర్మాణం, జలవిద్యుత్కేంద్రాలు, విద్యుత్ ప్రసార సౌకర్యాలు, చమురు, గ్యాస్ ప్రాజెక్టులు, నీటిపారుదల ప్రాజెక్టులు ఇందుకు ఉదాహరణ. మామూలుగా ఈ తరహా ప్రాజెక్టులు పర్యావరణ మీద, దాని చుట్టుపక్కల

నివసించే ప్రజల మీద తీవ్ర ప్రభావం చూపుతాయి.

కార్యక్రమ రుణాలు: 1990ల నుంచి ఎడిబి కార్యక్రమ రుణాలను కూడా అందిస్తోంది. వివిధ రంగాలకు ఇచ్చే కార్యక్రమ రుణాల క్రింద రుణగ్రహీత ప్రభుత్వాలకు నీరు, విద్యుచ్ఛక్తి వంటి రంగాల్లో విధానపరమైన సంస్కరణల కోసం బ్యాంకు డబ్బు ఇస్తుంది. ఆయా రంగాలను మరింత సమర్థంగా తీర్చిదిద్దడం ఈ సంస్కరణల ఉద్దేశం. ఈ రుణాల ద్వారా ఎడిబి తన మార్కెట్ సరళీకరణ సిద్ధాంతాలను రుణగ్రహీత దేశాలపై రుద్దుతోంది. చాలా చోట్ల ఈ సంస్కరణలు ప్రభుత్వ రంగంలోని రంగాలను ప్రైవేటు యాజమాన్యలోకి తీసుకు వచ్చాయి.

ప్రైవేటు ప్రాజెక్టులకు రుణాలు: అభివృద్ధి చెందుతున్న సభ్యదేశం(డిఎంసి)లో ప్రైవేటు కంపెనీలు చేపట్టే ప్రాజెక్టులకు ఎడిబి రుణాలు అందిస్తుంది. ఇప్పటి వరకు ఈ తరహా రుణాల శాతం స్వల్పమే అయినా అది క్రమంగా పెరుగుతూ ఉంది. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, ద్రవ్య రంగ ప్రాజెక్టులకు ఈ రుణాలు ఇస్తుంది. 2004లో ఎడిబి ప్రైవేటు రంగ ప్రాజెక్టులకు 807 మిలియన్ డాలర్లు(80.70 కోట్ల డాలర్లు) రుణాలను ఎడిబి ఆమోదించింది. అంతకు ముందు ఏడాది ఈ రంగానికి ఇచ్చిన రుణాల్లో ఇది 49 శాతం ఎక్కువ.

సాంకేతిక సహాయం(టిఎ): ప్రాజెక్టులను లేదా కార్యక్రమాలను గుర్తించడానికి లేదా రూపకల్పన చేయడానికి అభివృద్ధి చెందుతున్న సభ్య దేశాలకు(డిఎంసిలు) ఎడిబి సాంకేతిక సహాయ గ్రాంటులు/లేదా రుణాలు ఇస్తుంది. ఈ క్రింది తరగతుల ద్వారా సాంకేతిక సహాయం అందజేయబడుతుంది.

- ప్రాజెక్టు సన్నాహక సాంకేతిక సహాయం: సాధ్యాసాధ్య అధ్యయనాలు, ఇతర మదింపుల కోసం.
- ప్రాజెక్టు అమలు సాంకేతిక సహాయం: ప్రాజెక్టు అమలు, ప్రాథమిక కార్యకలాపాలు–ప్రాజెక్టు సిబ్బందికి శిక్షణతో సహా – మొదలైన వాటికి కన్సెల్టెన్సీ సర్వీసుల కోసం.
- సలహా సాంకేతిక సహాయం: సంస్థాగత పటిష్టీకరణ రంగాలు, విధానాల అధ్యయనం, ప్రాజెక్టేతర మానవవనరులఅభివృద్ధి వ్యయాల కోసం.
- ప్రాంతీయ సాంకేతిక సహాయం: ప్రాంతం లేక ఉపప్రాంతానికి సంబంధించిన అంశాల కోసం.

ఎడిబి ఇతర కార్యకలాపాల విషయంలో మాదిరిగానే సాంకేతిక సహాయ సన్నాహాలు, అమలు విషయంలో ప్రభావితులను, ఇతర భాగస్వామ్య పక్షాలను ముందుగా సంప్రదించాలి.

ప్రాజెక్టు దశలు

ఎడిబి ఎలా పని చేస్తుందో, దాన్ని పౌర సమాజం ఎలా ప్రభావితం చేయగలదో అర్థం చేసుకోవాలంటే ఎడిబి ప్రాజెక్టులను ఎలా చేపడుతుందో, ఎలా అమలు చేస్తుందో తెలుసుకోవాలి. ఒక ప్రాజెక్టును గుర్తించడం మొదలుకుని దాన్ని పూర్తి చేయడం వరకు వివిధ దశలను 'ఎడిబి ప్రాజెక్టు వలయం'గా పిలుస్తారు. ఈ ప్రాజెక్టు వలయం ఏ దశలోనైనా జోక్యం చేసుకుని, కావలసిన సమాచారం పొందే, ప్రాజెక్టు దిశను మార్చే అవకాశం పౌరసమాజానికి ఉంటుంది. ఎడిబి కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజా సమాచార విధానం కొంత సమాచారాన్ని ముందే వెల్లడిస్తున్నారు. "ఒక ప్రభుత్వరంగ లేదా ప్రైవేటు రంగ ప్రాజెక్టు గురించిన సమాచారాన్ని సన్నాహక దశలోనే ప్రభావితులయ్యే ప్రజలకే అందజేయాలి" అని ఈ నూతన విధానం చెబుతోంది. అలాగే "ఎడిబి – సహాయంతో జరిగే కార్యకలాపాల గురించి సమాచారం కోరే, పొందే, సమాచారం, ఆలోచనలు తెలియజేసే హక్కు ప్రజలకు ఉందని" కూడా ఈ విధానం స్పష్టం చేస్తోంది.

ప్రాజెక్టు వలయంలో వివిధ దశలు ఉంటాయి. ఏ దశలోనైనా ప్రజలు సమాచారాన్ని కోరవచ్చు. పౌరసమాజ సంస్థలు(సిఎస్ఓలు) ఏ దశలోనైనా మరింత అదనపు సమాచారం పొంది ప్రాజెక్టు వలయం తొలి దశలోనే ఎడిబి నిర్ణయాలను ప్రభావితం చేయడం సులభం. ఒక ప్రాజెక్టు నిర్మాణం మొదలైన తరువాత ప్రాజెక్టు రూపురేఖలను మార్చడం చాలా కష్టం. ప్రాజెక్టును పూర్తిగా ఆపడానికి లాబీ చేయడం ఇంకా కష్టం.

1వ దశ : ప్రాజెక్టు గుర్తింపు

ఈ దశలో ఎడిబి రుణం తీసుకునే దేశం కార్యనిర్వాహక వ్యవస్థ(మంత్రుల)తో సంప్రదిస్తుంది. అవసరమైన

ప్రాజెక్టులను లేదా కార్యక్రమాలను గుర్తించవలసిందిగా కోరుతుంది. ఆ దేశానికి సంబంధించిన దేశ వ్యూహం, కార్యక్రమం(కంట్రీస్ట్రాటజీ, ప్రోగ్రాం)లో బ్యాంకు గుర్తించిన అభివృద్ధి లక్ష్యాలకు సదరు ప్రాజెక్టులు లేదా కార్యక్రమాలు అనుగుణంగా ఉండాలి. ఆ ప్రాజెక్టుకు ప్రాజెక్టు సన్నాహక సాంకేతిక సహాయాన్ని(పిపిటిఎ) అందించాలని గనుక ఎడిబి అనుకుంటే అవసరమైన సమాచార సేకరణకు అది గుర్తించిన ప్రదేశానికి ఒక నిజ నిర్ధారణ సంఘాన్ని కూడా పంపవచ్చు.

ఈ దశలో లభించే సమాచారం: ప్రాజెక్టు గుర్తింపు దశలో ప్రతిపాదిత ప్రాజెక్టును గురించిన సమాచారం ఎడిబి "వ్యాపార అవకాశాల" వెబ్‌పేజి http://www.adb.org/Business/Opportunities/prpprjcs.aspలో దొరుకుతుంది. ఎడిబి అందించే ప్రాజెక్టు సన్నాహక సాంకేతిక సహాయం(పిపిటిఎ)పై పౌరసమాజ సంస్థలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలి. ఎందుకంటే ఈ రకమైన సహాయం అందించే ప్రాజెక్టులకు ఎడిబి రుణం మంజూరు చేసే అవకాశం నూటికి 90 శాతం ఉంటుంది. ఎడిబి నిధులు ఇవ్వబోయే ప్రాజెక్టులకు సంబంధించిన కీలక సమాచారం ఇదే. వెబ్‌సైట్‌లో ప్రతిపాదిత పిపిటిఎల జాబితా, దాన్నుంచి తొలగించబడిన పిపిటిఎల (ప్రాజెక్టుల) జాబితా రెండూ ఉంచుతారు. పౌరసంస్థలు ఈ రెండిటినీ నిశితంగా గమనించాలి. ఎందుకంటే ఒక ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాజెక్టుల నుంచి ఎందుకు తీసివేయబడిందో రెండో జాబితా వెల్లడిస్తుంది. తరచుగా ప్రాజెక్టు/టిఎ ఆమోదం పొంది. అమలు దశలో ఉండటం వల్ల ప్రతిపాదిత జాబితా నుంచి తొలగించబడుతుంది.

ప్రతిపాదిత ప్రాజెక్టులు, సాంకేతిక సహాయానికి సంబంధించిన సమాచారం 'ప్రాజెక్ట్ ప్రొఫైల్స్' పేరుతో కూడా ఇంటర్నెట్‌లో లభ్యమవుతుంది. ప్రాజెక్టును గురించి ఒకటి రెండు పేజీల సంక్షిప్త సారాంశం ఇందులో ఇస్తారు. http://www.adb.org/Projects/Profiles.asp అడ్రస్‌లో ఈ ప్రొఫైల్స్ లభిస్తాయి. ఒక దేశం సిఎస్‌పి(దేశవ్యూహం, కార్యక్రమం), సిఎస్‌పి(అప్‌డేట్)లో కూడా పరిశీలనలో ఉన్న ప్రాజెక్టుల వివరాలు ఉంటాయి. ఇంటర్నెట్‌లో http://www.adb.org/Documents/CSPs/ చిరునామాలో ఈ వివరాలు చూడవచ్చు. దీని అనుబంధాల్లో ఒక దానిలో సంబంధిత ప్రభుత్వం అప్పటికే ఎడిబితో చర్చించిన ప్రాజెక్టుల సారాంశ పత్రాలు ఉంటాయి.

పౌరసమాజం ఏమి చేయవచ్చు: 'వ్యాపార అవకాశాలు' లేదా 'ప్రాజక్టు ప్రొఫైల్స్' పేజీలో ప్రాజెక్టులకు లేదా సాంకేతిక సహాయానికి బాధ్యులైన అధికారుల పేర్లు, వారిని సంప్రదించడానికి అవసరమైన వివరాలూ ఉంటాయి. ప్రాజెక్టు గురించి మీకు మరింత సమాచారం కావాలన్నా, ప్రాజెక్టు గురించి మీకేమైనా ఆందోళనలు ఉన్నా మీరు సదరు అధికారికి లేఖ రాయవచ్చు లేదా ఫోన్ చేయవచ్చు. ఒకవేళ ప్రాజెక్టు అధికారి సరిగ్గా స్పందించని పక్షంలో మీ దేశం ఏ ప్రాంతీయ విభాగం క్రిందికి వస్తుందో ఆ విభాగం ప్రాంతీయ డైరెక్టర్‌ను సంప్రదించవచ్చు. ఎవరు స్పందించకపోయినా మీరు బాహ్య సంబంధాల విభాగం(డిఇఆర్)లోని సమాచార యూనిట్(ఇన్‌ఫో)ను ఆశ్రయించవచ్చు. సమాచారం కోసం మీరు చేసే అభ్యర్థనలకు సరైన సమాధానం లభించేలా చూడటం ఈ డిఇఆర్/ఇన్‌ఫో యూనిట్‌ల బాధ్యత. ప్రాంతీయ విభాగం, బాహ్యసంబంధాల విభాగాలను సంప్రదించడానికి అవసరమైన వివరాలు అనుబంధం–IIIలో ఇవ్వబడ్డాయి.

ప్రాజెక్టు లేదా సాంకేతిక సహాయ(టిఎ) ఇన్‌చార్జి అధికారి వివరాలతో పాటు ప్రాజెక్ట్ ప్రొఫైల్స్‌లో దేశంలో ప్రాజెక్టును అమలు చేసే సంస్థ ప్రతినిధుల చిరునామా వివరాలు కూడా ఉంటాయి. ప్రాజెక్టు గురించి సమాచారం తెలుసుకోవడానికి లేదా తమ ఆందోళన వెలిబుచ్చడానికి పౌర సమాజ సంస్థలు ఈ వివరాల ప్రకారం దేశంలో ప్రాజెక్టు అమలు సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చు.

ఎడిబి విధానం ప్రకారం ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందే వారిని, నష్టపోగలవారిని గుర్తించే ప్రక్రియ ప్రాజెక్టు గుర్తింపు దశలోనే మొదలు కావాలి. తమ దేశంలో ఎడిబి ఏ ప్రాజెక్టులకు సహాయపడుతున్నదో తెలుసుకోడానికి పౌరసమాజ సంస్థలు తమ దేశంలోని రెసిడెంట్ మిషన్‌లో గల ఎడిబి సిబ్బందితో మాట్లాడటానికి ప్రయత్నించవచ్చు లేదా ఎడిబి ప్రధాన కార్యాలయం సంబంధిత ప్రాంతీయ విభాగాన్ని సంప్రదించవచ్చు.

రెండవ దశ : ప్రాజెక్టు సన్నాహం

ఈ దశలో రుణగ్రహీత దేశ ప్రభుత్వం ఎడిబి అధికారుల సహకారంతో ప్రాజెక్టుకు సాంకేతిక సన్నాహాలు చేస్తుంది.

ఎడిబి మద్దతుతో రుణగ్రహీత పర్యావరణపై ప్రాజెక్టు చూపగల ప్రభావాన్ని మదింపు చేయాలి. ప్రాజెక్టు గనుక పర్యావరణానికి తీవ్రమైన, సరిదిద్దలేనంత నష్టం కలిగించే అవకాశం ఉంటే రుణగ్రహీత తప్పనిసరిగా పర్యావరణ ప్రభావం మదింపు(ఇఐఎ) నిర్వహించాలి. పర్యావరణకు కలిగే నష్టాలేమిటి, వాటిని ఎలా నివారించవచ్చు అన్న అంశాలు అందులో ఉండాలి. పర్యావరణంపై ప్రభావం తక్కువ తీవ్రమైనవిగా ఉండేటట్లయితే ప్రాథమిక పర్యావరణ పరిశీలన(ఐఇఇ) ఒకదాన్ని నిర్వహించాలి. ఇందులో కూడా పర్యావరణకు ఎదురు కాగల ముప్పు, వాటిని ఎలా నివారించవచ్చు అనే విషయాలు ఉంటాయి. అయితే ఇది పర్యావరణ మదింపు(ఇఐఎ) అంత సమగ్రంగా ఉండదు.

ఎడిబి మద్దతుతో రుణగ్రహీత ప్రాజెక్టు సామాజిక ప్రభావాన్ని కూడా అంచనా వేసి ప్రాజెక్టు వల్ల ప్రయోజనం పొందేది ఎవరో, నష్టపోయేది ఎవరో గుర్తించాలి. ఎంతమందికి పునరావాసం కల్పించవలసి ఉంటుంది? ప్రాజెక్టు వల్ల స్థానికుల జీవనోపాధికి ప్రమాదం కలుగుతుందా? ముఖ్యంగా మహిళలు, గిరిజనులు, మైనారిటీల వంటి బలహీన వర్గాల మీద నిర్దిష్టంగా ప్రాజెక్టు ప్రభావం ఎలా ఉంటుంది? మొదలైన విషయాలు ఈ అధ్యయనంలో ఉంటాయి. దీని ఆధారంగా "ప్రాథమిక పేదరిక, సామాజిక మదింపు"(ఐపిఎస్‌ల)ను తయారు చేస్తారు. ఇందులో ప్రాజెక్టు వల్ల ఎదురయ్యే సామాజిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాల సమాచారం ఉంటుంది.

ఈ ప్రభావాల స్వభావాన్ని బట్టి కొన్ని ప్రాజెక్టులకు రుణగ్రహీత "పునరావాస ప్రణాళిక"ను తయారు చేయవలసి ఉంటుంది. ప్రాజెక్టు కారణంగా ఎంత మంది నిరాశ్రయులవుతారు, వారిని ఎక్కడకు తరలించాలి, వారికి ఎంత పరిహారం ఇవ్వాలి తదితర విషయాలు దీనిలో స్పష్టం చేయాలి. కొన్ని ప్రాజెక్టుల విషయంలో "గిరిజనుల అభివృద్ధి ప్రణాళిక"(ఐపిడిపి) అవసరమవుతుంది. ఇందులో గిరిజనులపై ప్రాజెక్టు చూపగల ప్రభావం, వాటిని తగ్గించడం లేదా నివారించడమెలా? వారికి నష్టపరిహారం, గిరిజనుల ఆకాంక్షలను, లక్ష్యాలను ప్రాజెక్టు ఏవిధంగా నెరవేర్చగలదు మొదలైన అంశాలు ఉంటాయి.

ఎడిబి పర్యావరణ వర్గీకరణ

'ఎ' తరగతి ప్రాజెక్టులు : పర్యావరణపై తీవ్ర ప్రభావం చూపగల ప్రాజెక్టులు 'ఎ' తరగతి క్రిందకు వస్తాయి. వీటికి ఇఐఎ తప్పనిసరి.

'బి' తరగతి ప్రాజెక్టులు : పర్యావరణపై కొంత ప్రతికూల ప్రభావం చూపగల ప్రాజెక్టులను 'బి' తరగతి ప్రాజెక్టులుగా బ్యాంకు పరిగణిస్తుంది. వీటికి ప్రాథమిక పర్యావరణ పరిశీలన(ఐఇఇ) అవసరం. దాన్ని బట్టి పూర్తిస్థాయి పర్యావరణ ప్రభావం మదింపు(ఇఐఎ) అవసరమో కాదో నిర్ధారిస్తారు. ఒకవేళ అవసరం లేకపోతే ఐఇఇనే తుది పర్యావరణ నివేదికగా పరిగణిస్తారు.

'సి' తరగతి ప్రాజెక్టులు: పర్యావరణపై ప్రభావం చూపని ప్రాజెక్టులను 'సి' తరగతి ప్రాజెక్టులుగా పరిగణిస్తారు. వీటికి ఐఇఇ, ఇఐఎలు అక్కర్లేదు కాని పర్యావరణ అంశాల పరిశీలన మాత్రం ఉంటుంది.

"ఎఫ్1" తరగతి ప్రాజెక్టులు: ఒక ఆర్థిక సంస్థ వారధిగా వ్యవహరించలేక ఈక్విటీ పెట్టుబడి ఉండే ప్రాజెక్టులు "ఎఫ్1" తరగతి ప్రాజెక్టులు. పర్యావరణపై ప్రాజెక్టు ఏదైనా ప్రభావం చూపే అవకాశాలు ఉంటే వాటి వ్యవహారాలను ఆర్థిక సంస్థ చూసుకుంటుంది.

మూలం : కార్యకలాపాల నియమావళి, సెక్షన్ ఎఫ్1/ఒపి

పైన పేర్కొన్న వివిధ పత్రాలను తయారు చేయవలసిన బాధ్యత రుణగ్రహీతదే అయినా అవి ఎడిబి విధానాలకు అనుగుణంగా ఉండేటట్లు ఎడిబి చూడాలి. చాలా సందర్భాలలో పైన పేర్కొన్న మదింపుల తయారీకి అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఎడిబియే అందిస్తుంది. సాధారణంగా రుణం తీసుకునే ప్రభుత్వం ఈ నివేదికల తయారీకి కన్సల్టెంట్లను నియమించుకుంటుంది.

లభ్యమయ్యే సమాచారం ఏమిటి?: సన్నాహక దశలో రుణగ్రహీత పర్యావరణపై, సమాజంపై ప్రాజెక్టు చూపగల ప్రభావం, దాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి తీసుకోబోయే చర్యల గురించి వెల్లడించాలి. పర్యావరణ ప్రభావమదింపు(ఇఐఎ),

ప్రాథమిక పర్యావరణ పరిశీలన(ఐఇఇ)లు బాధితులు, పౌరసమాజ సంస్థల అభ్యర్థన మేరకు వారికి రుణగ్రహీత ఇచ్చేటట్లు ఎడిబి చూడాలి. ఈ దశలో పునరావాస ప్రణాళికలు, గిరిజనుల అభివృద్ధి ప్రణాళికల ముసాయిదాలు లభిస్తాయి. ప్రభావిత ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా వారికి చక్కగా అర్థమయ్యే రీతిలో, భాషలో వీటిని తెలియజేయాలి. బాధితులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపడానికి ఎడిబి చర్యలు తీసుకోవచ్చు. అవసరమైతే నిర్దిష్ట సమాచార ప్రణాళికలు కూడా తయారు చేస్తుంది.

దీనికి తోడు ప్రాజెక్టులో చేపట్టే మార్పులను ఎప్పటికప్పుడు తెలియజేయడానికి 'ప్రాజెక్టు ప్రొఫైల్స్'ను ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చవలసిన బాధ్యత కూడా ఎడిబి మీద ఉంది.

పౌరసమాజం ఏమి చేయవచ్చు?: పైన పేర్కొన్న పత్రాలను(ఇఐఇ,ఐఇఇ,ఐఎస్ఎ, పునరావాస ప్రణాళికలు, స్థానిక ప్రజల ప్రణాళికలు) మొదలైన వాటిని తయారు చేసేటప్పుడు బాధితులను తప్పనిసరిగా సంప్రదించాలని ఎడిబి విధానాలు నిర్దేశిస్తున్నాయి. ప్రాజెక్టు రూపకల్పన, అమల్లోకి అన్ని దశల్లో సంబంధిత పక్షాల భాగస్వామ్యం ఆవశ్యకతను ఎడిబి నొక్కి చెబుతుంది. అందువల్ల రుణగ్రహీత బాధితులకు ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చి సాధ్యమైనంత ముందుగానే వారు తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం కల్పించాలి. పర్యావరణ, సామాజిక ప్రభావాల మదింపు ఏ దశలో ఉంది, వీటిపై తాము ఏ విధంగా తమ అభిప్రాయాలు తెలియజేయాలి అన్న విషయాలు తెలుసుకోడానికి పౌరసమాజ సంస్థలు ప్రాజెక్టు అమలు సంస్థను, ఎడిబిని సంప్రదించవచ్చు. ఒకవేళ అప్పటికే ఈ మదింపు పూర్తయి ఉంటే సిఎస్ఓలు వాటి ప్రతులను అడిగి తీసుకుని ప్రాజెక్టు యజమానికి, ఎడిబికి తమ అభిప్రాయాలు తెలియజేయాలి. ప్రాజెక్టు పర్యావరణ ప్రభావల వర్గీకరణలో తప్పు జరిగినట్లు పౌరసంస్థలు భావిస్తే ఆ విషయాన్ని అవి ఎడిబి దృష్టికి తీసుకు వెళ్ళాలి.

పర్యావరణ, సామాజిక ప్రభావాలు, బాధితులకు పూర్తి సమాచారం వెల్లడించి, వారిని భాగస్వాములను చేయడం మొదలైన అంశాల్లో అప్పు తీసుకునే ప్రభుత్వాలు ఎడిబి నియమాలకు కట్టుబడి నడుచుకుంటున్నదీ లేనిదీ పౌరమాజ సంస్థలు నిశితంగా గమనించాలి. ఇందుకోసం అవి ఈ అంశాలపై ఎడిబి విధానాలు ఏమి చెబుతున్నాయో తెలుసుకుని ఉండటం అవసరం. 'ఎడిబి విధాన చట్రం, జవాబుదారీ యంత్రాంగం' అనే కరదీపికలో ఎడిబి విధానాలు ఈ విషయంలో ఏమి చెబుతున్నాయో వివరించాం. వాటిని పౌరసంస్థలు బాగా ఆకళింపు చేసుకోవడం అవసరం. ప్రభుత్వాలు గనుక ఈ విధానాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని పౌరసంస్థలు భావిస్తే ఆ విషయాన్ని ఎడిబికి తెలియజేయాలి. ఈ సందర్భంలో పౌరసంస్థ కచ్చితంగా ఎడిబి విధానాల్లో దేన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదో సెక్షన్లతో సహా వివరిస్తే మంచిది. ఎడిబి విధానాల పూర్తి జాబితా http://www.adb.org.Development/policies.asp వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మూడో దశ: ప్రాజెక్టు మదింపు

ఈ దశలో ఎడిబి నిజనిర్ధారణ పర్యటనలు, మదింపు పర్యటన ద్వారా ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుంది. ఈ తనిఖీ పర్యటనల్లో ఎడిబి ప్రాజెక్టు సాంకేతిక, ద్రవ్య, ఆర్థిక కోణాలతో పాటు పర్యావరణ, సామాజిక ప్రభావాలను కూడా పరిశీలిస్తుంది. ప్రతిపాదిత ప్రాజెక్టు ఎడిబి విధానాలకు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో అన్ని కోణాల నుంచి దాన్ని పరిశీలించి నిర్ధారించవలసిన బాధ్యత ఎడిబిదే. నిజనిర్ధారణ, మదింపు పర్యటనల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించి ఎడిబి సిబ్బంది "అధ్యక్షుడి నివేదిక, సిఫార్సులు"(ఆర్ఆర్‌పి), "రుణఒప్పందా"ల ముసాయిదాలను తయారు చేస్తారు.

మదింపు దశలో ఎడిబి సిబ్బంది ప్రాజెక్టు వల్ల ప్రభావితులు కాగల ప్రజలను సంప్రదించడం తప్పనిసరి.

ఏ సమాచారం లభిస్తుంది?: ఈ దశలో పునరావాస ప్రణాళికలు, గిరిజనుల అభివృద్ధి ప్రణాళిక లేదా చట్రం(లేదా రెండూ), పర్యావరణ మదింపుల తుది ముసాయిదాలు లభిస్తాయి. ప్రాజెక్టుకు సంబంధించి కాలవ్యవధితో కూడిన లక్ష్యాలు, పర్యవేక్షించదగిన సూచికలను తెలియజేసే ఒక 'రూపకల్పన, పర్యవేక్షణ ప్రణాళిక' కూడా లభిస్తుంది.

పౌరసమాజం ఏమి చేయవచ్చు?: ఒక ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం మంజూరు చేయవచ్చో లేదో ఎడిబి నిర్ణయించడానికి ముందు ప్రాజెక్టు డిజైన్‌ను మార్పించడానికి పౌరసమాజ సంస్థలకు చివరి అవకాశం ఈ దశే. ఎందుకంటే ఈ దశల్లో

రుణగ్రహీత ప్రభుత్వంలో రుణ ఒప్పందంపై ఎడిబి సంతకం చేయదు. ఒకసారి రుణ ఒప్పందంపై సంతకం జరిగిపోతే అది ఎడిబికి, రుణగ్రహీత ప్రభుత్వానికి మధ్య చట్టబద్ధమైన కాంట్రాక్టు అవుతుంది. ఒప్పందంపై సంతకాలు జరిగిపోయిన తరువాత ఎడిబి ప్రాజెక్టుకు సంబంధించిన తన ప్రణాళికలను మార్చుకుంటే అది కాంట్రాక్టును ఉల్లంఘించినట్లు అవుతుంది. అసాధారణ పరిస్థితుల్లో, రుణం తీసుకునే ప్రభుత్వం ఆమోదంతోనే ఎడిబి అటువంటి మార్పులు చేస్తుంది.

ప్రాజెక్టు గురించి పౌరసమాజ సంస్థలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రాజెక్టు ఏ ప్రాంతీయ విభాగం పరిధిలోకి వస్తుందో దాని డైరెక్టర్ జనరల్‌కు వాటిని తెలియజేయాలి. సంబంధిత ఉపాధ్యక్షుడు, ఎడిబి అధ్యక్షుడి దృష్టికి కూడా అవి తమ అభ్యంతరాలను తీసుకు వెళ్ళవచ్చు. వారి చిరునామాలను అనుబంధం-IIIలో ఇచ్చాం. ఎడిబి అధికారాలు జరిపే నిజనిర్ధారణ లేదా మదింపు పర్యటలన సందర్భంగా పౌరసంస్థలు వారిని కలవాలనుకుంటే ఆ విషయాన్ని ముందుగా ఎడిబికి తెలియజేయవచ్చు.

సన్నాహక దశ సమయంలో పేర్కొన్నట్లు, రుణగ్రహీత ప్రభుత్వం అతిక్రమిస్తున్న ఎడిబి వివాదాలను పౌరసంస్థలో సోదాహరణంగా నివేదించగలిగితే వారి వాదనకు బలం చేకూరుతుంది. పౌరసమాజసంస్థలు ప్రాజెక్టును సమర్థిస్తున్నప్పటికీ కొన్ని పర్యావరణ, సామాజిక సమస్యలపై వాటికి అభ్యంతరాలు ఉంటే అవి 'అధ్యక్షుడి నివేదిక, సిఫార్సులు'(ఆర్ఆర్పి), రుణఒప్పందాల ముసాయిదాల్లో వాటిని చేర్చమని ఎడిబి అధికారులను కోరవచ్చు.

నాల్గవదశ: రుణ చర్చలు, బోర్డు ఆమోదం

ఈ దశలో ఎడిబి అధికారులు తయారు చేసిన రుణ ఒప్పందం ముసాయిదాను అభివృద్ధి చెందుతున్న సభ్య దేశం(డిఎంసి) ప్రతినిధులు, ఎడిబి సమీక్షించి తమ అభిప్రాయాలు తెలియజేస్తాయి. ఈ అభిప్రాయాలను రుణ ఒప్పందంలో చేర్చిన అనంతరం ఎడిబి రుణం తీసుకునే ప్రభుత్వాన్ని చర్చలకు పిలుస్తుంది.

ప్రభుత్వంతో చర్చలు ముగిసిన తరువాత 'అధ్యక్షుడి నివేదిక, సిఫార్సుల'ను డైరెక్టర్ల ఆమోదానికి నివేదిస్తారు. బోర్డు ఆమోదించిన తరువాత అప్పు తీసుకునే ప్రభుత్వ ధ్రువీకరణ కోసం పంపుతారు. ఈ లాంఛనం కూడా పూర్తయిన అనంతరం ఎడిబి అధ్యక్షుడు, ప్రభుత్వ ప్రతినిధి రుణ ఒప్పందంపై సంతకాలు చేస్తారు. అప్పు తీసుకునే దేశానికి, ఎడిబికి కుదిరిన చట్టబద్ధమైన కాంట్రాక్టు ఈ రుణ ఒప్పందం.

ఏ సమాచారం లభిస్తుంది?: బోర్డు ఆమోదం అనంతరం 'అధ్యక్షుడి నివేదిక, సిఫార్సులు', రుణ ఒప్పందాలు బహిర్గతం చేయబడతాయి.

పౌరసమాజం ఏమి చేయవచ్చు?: ఈ దశలో ప్రాజెక్టుపై ఆందోళనలను, అభ్యంతరాలను నేరుగా బోర్డుకే తెలియజేయవచ్చు. ప్రాజెక్టు గురించి చర్చించేందుకు బోర్డు సమావేశం కావడానికి ముందుగానే పౌరసమాజసంస్థలు తమ ఫిర్యాదులను బోర్డు దృష్టికి తీసుకు వెళ్ళడం మంచిది. బోర్డు క్యాలెండర్ ఎడిబి వెబ్‌సైట్‌లో లభిస్తుంది. ప్రతి మూడు వారాలకు ఒకసారి దీన్ని మారుస్తూ ఉంటారు. (వెబ్‌సైట్ అడ్రస్: http://www.adb.org/Evaluation/work-prog.asp)

ప్రాజెక్టును బోర్డు ఆమోదించిన అనంతరం కూడా ప్రాజెక్టు పర్యావరణ, సామాజిక ప్రభావాలపై పౌరసమాజ సంస్థలకు అభ్యంతరాలు ఉన్నట్లయితే ఎడిబి జవాబుదారీ యంత్రాంగానికి ఫిర్యాదు దాఖలు చేయవచ్చు. ఈ అంశంపై మరింత సమాచారం కోసం బ్యాంకు సమాచార కేంద్రం(బిసిఐ) కరదీపిక 'ఎడిబి విధాన చట్రం, జవాబుదారీ యంత్రాంగం' చూడండి.

ఐదవ దశ: ప్రాజెక్టు అమలు

అప్పు తీసుకునే దేశానికి చెందిన అమలు సంస్థ ముందుగా కుదిరిన కార్యక్రమం, విధివిధానాల ప్రకారం ప్రాజెక్టును అమలు చేస్తుంది. సాధారణంగా ప్రాజెక్టు అమలుకు గడువు రెండు నుంచి ఐదేళ్ళు ఉంటుంది. అయితే ఇది ప్రాజెక్టు తరహా, స్వభావాలను బట్టి ఉంటుంది.

రుణగ్రహీత దేశం రుణ ఒప్పందంలో పేర్కొన్న షరతులకు, ఎడిబి విధానాలకు కట్టుబడి వ్యవహరిస్తున్నదీ లేనిదీ గమనించాల్సిన బాధ్యత ఎడిబిదే. ప్రాజెక్టు పర్యావరణకు గాని, ప్రాజెక్టు పరిసరాల్లోని ప్రజలకు గాని నష్టం కలిగించకుండా

చూడవలసిన బాధ్యత అమలు సంస్థ మీద ఉంటుంది. పర్యావరణ, సామాజిక మదింపులలో ప్రస్తావించని ప్రతికూల ప్రభావాలు అమలు దశలో ఏవైనా చోటు చేసుకుంటే వాటిని తగ్గించేందుకు, నష్టపోయే ప్రజలకు పరిహారం చెల్లించేందుకు ప్రణాళికలు రూపొందించడం ద్వారా రుణగ్రహీత వాటిని పరిష్కరించాలి.

లభించే సమాచారం ఏమటి?: ప్రాజెక్టు అమలు సమయంలో కొన్ని పర్యావరణ, సామాజిక పర్యవేక్షణా నివేదికలు తయారు చేయాలన్న షరతు రుణ ఒప్పందంలో ఉండవచ్చు. అప్పు తీసుకున్న ప్రభుత్వం లేదా ప్రైవేటు రంగ స్పాన్సర్ వాటిని సమర్పించిన తరువాత ఎడిబి తప్పనిసరిగా వాటిని బయటపెట్టాలి. రుణం వాయిదాల వివరాలను ఎప్పటికప్పుడు బోర్డు లేదా యాజమాన్యాల ఆమోదం జరిగిన వెంటనే బహిరంగం చేయాలి. సాంకేతిక సహాయంలో భాగంగా రూపొందించిన తుది నివేదికలు (సాధ్యాసాధ్యాల నివేదిక, కన్సల్టెంట్ నివేదికలు), ప్రాజెక్టు పరిధిలో ఏవైనా కీలకమైన సవరణలు చేస్తే వాటి వివరాలు, ప్రాజెక్టు పరిపాలనా మెమొరాండం(పిఎఎం) కూడా ఈ దశలో పౌరసంస్థలకు అందుబాటులోకి వస్తాయి.

పౌర సమాజం ఏమి చేయవచ్చు?: రుణగ్రహీత రుణ ఒప్పందంలో పేర్కొన్న షరతుల ప్రకారం నడుచుకుంటున్నదా? లేదా? పర్యావరణ, సామాజిక నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన చర్యలను అమలు చేస్తున్నదా? లేదా? అన్న విషయాన్ని పౌరసంస్థలు నిర్ధారించవచ్చు. ఒకవేళ రుణగ్రహీత వీటిని అమలు చేయకపోతే పౌరసమాజ సంస్థలు ఎడిబికి ఫిర్యాదు చేయవచ్చు. ఈ షరతులను అమలు చేయమని అప్పుడు ఎడిబి రుణగ్రహీతపై ఒత్తిడి తెస్తుంది. షరతుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో ఉంటే ఎడిబి బోర్డు తాత్కాలికంగా రుణ వాయిదాలను నిలుపు చేయవచ్చు. అయితే ఇది రుణ ఒప్పందం నిబంధనల ప్రకారమే జరుగుతుంది. ఎడిబి ఇంత కఠిన చర్య తీసుకోవడం చాలా అరుదు. ఏదేమైనా ఇటువంటి చర్యలు తీసుకోమని ఎడిబిని కోరడంలో తప్పులేదు.

గతంలో ఎడిబికి ఫిర్యాదులు చేసిన ఎన్జీవోలు ప్రాజెక్టు అమలు దశలో వాటిని గమనించే విషయంలో ఎడిబి తీరు అధ్వాన్నమని ఆరోపిస్తున్నాయి. ప్రాజెక్టు నాణ్యత కంటే ఎంత ఎక్కువ మొత్తాల్లో రుణాలు మంజూరు చేయించారన్నదే ఎడిబి అధికారుల ప్రమోషన్లు, బహుమానాలకు ప్రాతిపదిక కావడం, ఎడిబి మార్గదర్శకాల అమలు బాధ్యత రుణగ్రహీత ప్రభుత్వాలకు వదిలి వేయడమే ఈ వైఫల్యానికి కారణమన్నది ఈ ఎన్జీవోల వాదన. ఇంకో విషయం ఏమిటంటే బ్యాంకు అధికారులు ప్రాజెక్టు సన్నాహాలకు అధిక సమయం వెచ్చిస్తున్నారు కాని అమలు సమయంలో అసలు దాన్ని పట్టించుకోవడం లేదు. ఎడిబి నిబంధనలు మాత్రం బ్యాంకు విధానాలకు రుణగ్రహీలు తప్పనిసరిగా కట్టుబడాలని, రుణం తీసుకున్న ప్రభుత్వాలు వాటిని అమలు చేసేటట్లు బ్యాంకు చూడాలని నిర్దేశిస్తోంది. ఆ విధంగా జరగడం లేదని పౌరసమాజసంస్థలు భావించినప్పుడు అవి బోర్డు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సంబంధిత ప్రాంతీయ విభాగ డైరెక్టర్ జనరల్ వంటి నిర్ణయాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

ప్రాజెక్టు అమలు సమయంలో కూడా దాని పర్యావరణ, సామాజిక ప్రభావాల గురించి పౌరసమాజసంస్థలకు ఆందోళన చెందుతున్నట్లయితే, ఎడిబి తమ అభ్యంతరాలను, ఆందోళనలను సరిగ్గా పట్టించుకోవడం లేదని అవి భావిస్తే ఎడిబి జవాబుదారీ యంత్రాంగానికి ఫిర్యాదు ఇవ్వవచ్చు.

ఆరవదశ: ప్రాజెక్టు పరిపూర్తి/మదింపు

ప్రాజెక్టు పూర్తయి వినియోగంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు వ్యవహారాలు చూసే ఎడిబి కార్యకలాపాల విభాగం ప్రాజెక్టు పరిపూర్తి నివేదిక(పిసిఆర్) ఒక దాన్ని తయారు చేస్తుంది. ప్రాజెక్టు అమలుజరిగిన తీరును వివరించే ఈ నివేదిక ప్రాజెక్టు పూర్తయిన 12-14 నెలల వ్యవధిలో తయారవుతుంది.

ఎడిబి కార్యకలాపాల మదింపు విభాగం (ఒఇడి) ఎంపిక చేసిన కొన్ని ప్రాజెక్టు రూపకల్పన, అమలు పద్ధతులను విశ్లేషించి పని తీరు ఆడిట్ నివేదికల(పిపిఎఆర్)లు తయారు చేస్తుంది. ఇందులో ప్రాజెక్టు రూపకల్పన, అమలు చేసిన తీరు, ఆర్థిక, ద్రవ్య, సామాజిక ప్రయోజనాలు, పర్యావరణపై ప్రభావం తదితర అంశాలు ఉంటాయి. మామూలుగా ప్రాజెక్టు పూర్తయిన మూడేళ్ళ తరువాత లేక బోర్డుకు పిసిఆర్(ప్రాజెక్టు పరిపూర్తి నివేదిక) అందిన దాదాపు రెండేళ్ళ తరువాత ఈ ఆడిట్ నివేదికలు తయారవుతాయి.

ఏ సమాచారం లభిస్తుంది?: ప్రాజెక్టు పూర్తయిన ఒకటి, రెండేళ్ళ తరువాత ప్రాజెక్టు పరిపూర్తి నివేదికలు(పిసిఆర్‌లు) విడుదలవుతాయి. ఇంటర్నెట్‌లో http://www.adb.org./Projects/reports.asp చిరునామాలో లభిస్తుంది లేదా ఎడిబి ప్రచురణల విభాగాల నుంచి తెప్పించుకోవచ్చు. ప్రాజెక్టు పనితీరు ఆడిట్ నివేదికలు (పిపిఎఆర్‌లు, కార్యకలాపాల మదింపు విభాగం(ఒఇడి) తయారు చేసే ప్రభావం మదింపు, ప్రత్యేక మదింపు అధ్యయనాలు, పునఃపరిశీలనాధ్యయనాలు, దేశ సహాయ కార్యక్రమ మదింపులు తదితరాలను కూడా ఇంటర్నెట్‌లో http://www.adb.org.Evaluation/reports.asp వెబ్‌సైట్‌లో గాని, ప్రచురణల విభాగం నుంచి గాని పొందవచ్చు.

పౌరసమాజం ఏమి చేయవచ్చు?: ఆసక్తి గల సంస్థలు ఎడిబి ప్రాంతీయ విభాగాన్ని సంప్రదించి ప్రాజెక్టు పరిపూర్తి నివేదిక తయారీకి ఎడిబి కార్యకలాపాల మదింపు విభాగాన్ని సంప్రదించి ఆడిట్ నివేదికలకు(పిపిఎఆర్) సమాచారం అందించవచ్చు. కార్యకలాపాల మదింపు విభాగం(ఒఇడి) తన వార్షిక కార్యక్రమాల ప్రణాళికలను రూపొందించి ఎడిబి వెబ్‌సైట్‌లో http://www.adb.org/Evaluation/work-prog.asp ఉంచుతుంది.

## ఎడిబి దేశవ్యూహం, కార్యక్రమం

### మీ దేశానికి ఎడిబి ప్రణాళిక

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ, అందులోని వివిధ రంగాల స్థితిగతులపై ఎడిబి పరిశోధన నిర్వహిస్తుంది. ఈ నివేదికల ఆధారంగా రుణగ్రహీత దేశాల్లో ప్రతి ఒక్క దానికి బ్యాంకు దేశ వ్యూహం, కార్యక్రమం(సిఎస్‌పి) ప్రణాళికలు తయారు చేస్తుంది. ఎడిబికి సంబంధించినంత వరకు ఆ దేశానికి "పంచవర్ష బృహత్ ప్రణాళికలు"గా ఇవి ఉపయోగపడతాయి. ఒక దేశ అభివృద్ధికి ఎడిబి నిర్దేశించే మధ్యకాలిక వ్యూహాన్ని ఈ సిఎస్‌పి వివరిస్తుంది. దారిద్ర్యం తగ్గింపునకు నిర్దిష్ట వ్యూహాలను గుర్తించడంతో పాటు వివిధ రంగాలు, అంశాల ప్రాధాన్యాన్ని నిర్దేశిస్తుంది. ప్రతి ఏడాదీ తాజా సమాచారంతో ఈ సిఎస్‌పిలను సవరించి ఎడిబి సిఎస్‌పి అప్‌డేట్‌లను(సిఎస్‌పి-యు) విడుదల చేసింది. ఇందులో సిఎస్‌పి ప్రాధాన్యతను, దాని అమలు అవసరాన్ని వివరిస్తూ ఉంటుంది.

ఎడిబి దీర్ఘకాలిక వ్యూహాత్మక చట్టం1, మధ్యకాలిక వ్యూహం, పేదరికం తగ్గింపు వ్యూహాలలో పేర్కొన్న ప్రాధాన్యాలను సాధారణంగా సిఎస్‌పి ప్రతిబింబిస్తుంది.

ఎఇఎస్‌పిలను ఎలా తయారు చేస్తారు? 2

సంబంధిత ప్రాంతీయ విభాగంలోని సెక్టర్ డివిజన్ డివిజన్3 నుంచి సిబ్బంది ప్రతినిధి, దేశ రెసిడెంట్ మిషన్‌లోని అధికారులతో కూడిన దేశ వ్యవహారాలు చూసే ఒక బృందం ఒకటి ఉంటుంది. సిఎస్‌పి తయారీ, దాని అమలు బాధ్యత ఈ దేశ బృందానిదే.(కంట్రీటీమ్). ఈ బృందం కార్యకలాపాలను సమన్వయం చేయడానికి సంబంధిత ప్రాంతీయ విభాగం ప్రతినిధి ఒకరు దేశ బృంద నాయకుడిగా(కంట్రీ టీమ్ లీడర్) నియమించబడతారు. "అభివృద్ధి చెందుతున్న సభ్యదేశం(డిఎంసి) క్రియాశీల భాగస్వామ్యంతో, అంటే ఆ దేశ ప్రభుత్వం, పౌరసమాజం, ఎన్జీవోలు, ప్రైవేటు రంగం వంటి ఇతర భాగస్వామ్య పక్షాలు, సహాయం అందించే ఇతర సంస్థలతో సంప్రదింపుల ద్వారా సిఎస్‌పి తయారు చేయబడుతుంది", అని ఎడిబి చెబుతుంది. పౌరసమాజాన్ని ఎంతవరకు సంప్రదిస్తారు, సంప్రదింపులు ఎంతవరకు ప్రభావవంతంగా ఉంటాయి(క్రింద ఇచ్చిన "ఆచరణాత్మక సూచనలు" పట్టిక చూడండి) అన్న విషయాలు సందేహాస్పదమైనవి. ఇవి ఒక్కొక్క దేశం విషయంలో ఒక్కొక్క విధంగా ఉంటాయి.

సిఎస్‌పిని తయారు చేసే ముందు ఈ క్రింది అంశాలను మదింపు చేయడానికి దేశ బృందం ఆ దేశానికి సంబంధించి విశ్లేషణలు జరుపుతుంది:

- ఆర్థికాభివృద్ధి
- దారిద్ర్య స్థాయి
- స్త్రీల పరిస్థితి, పరిపాలన, పర్యావరణం, ప్రైవేటు రంగం తదితర అంశాల్లో పరిస్థితి

- నీరు, విద్యుత్తు వంటి రంగాల స్థితిగతులు

ప్రధానమైన అభివృద్ధి అంశాలను, సవాళ్ళను గుర్తించేందుకు బృందం ఈ మదింపులను నిర్వహిస్తుంది.(లేదా ప్రాంతీయ డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన జరిగే “తాజా పరిస్థితి సమీక్షా” సమావేశాల్లో అంతకు ముందు జరిపిన మదింపులు ఇప్పటికీ పనికి వస్తాయో లేదో నిర్ధారిస్తుంది). ఈ మదింపుల్లో కొన్నిటికి సాంకేతిక సహాయ గ్రాంటుల నుంచి నిధులు లభిస్తాయి. అధ్యయనం కోసం సాధారణంగా బృందం సభ్యులు దేశంలో పర్యటిస్తారు.

సిఎస్‌పి తయారీలో సభ్య దేశంతో(డిఎంసి) ఎలా కలిసి పనిచేయాలన్నది నిర్ణయించుకునే విషయంలో దేశ బృందానికి అపరిమితమైన వెసులుబాటు కల్పించారు. సాధారణంగా బృందాలు తమ అధ్యయనంలో భాగంగా ప్రభుత్వంతో పాటు పౌరసమాజం, ప్రైవేటు రంగం వంటివి వివిధ రకాల భాగస్వామ్య పక్షాలను కలుసుకోవాలి. సంప్రదింపులకు ముందు భాగస్వామ్య పక్షాల అభిప్రాయాల కోసం బృందాలు తాము తయారు చేసిన వ్యూహాలు, కార్యక్రమాల ముసాయిదాలను వాటికి తప్పనిసరిగా ఇవ్వాలన్న విషయం ఇక్కడ గమనార్హం.

సిఎస్‌పి తయారీ ఆ దేశం ప్రణాళికా కార్యక్రమంతో అనుసంధానించబడి ఉంటుంది. దానివల్ల దేశం బడ్జెట్ ప్రక్రియకూ, సిఎస్‌పికీ సమన్వయం సాధ్యమవుతుంది. కొనసాగుతున్న సిఎస్‌పి ప్రాధాన్యం, దాని అమలు, తదుపరి మూడేళ్ళలో దాని దిశలను పరిగణనలోకి తీసుకుని ప్రతి ఏడాదీ సవరించిన సిఎస్‌పి(సిఎస్‌పి-యు)ను తయారు చేస్తారు.

దేశవ్యూహం, కార్యక్రమం రూపకల్పన: దశలవారీగా [4]

| | |
|---|---|
| చర్య1:సిఎస్‌పి పూర్వ విశ్లేషణ, మదింపులు<br>వ్యవధి:18-23 వారాలు | ఆర్థికవృద్ధి విశ్లేషణ, పేదరిక విశ్లేషణ, అంశాల విశ్లేషణ(స్త్రీలు, పరిపాలన, పర్యావరణ, ప్రైవేటు రంగం), సెక్టార్ల(వివిధరంగాల) మదింపులు, పోర్ట్‌ఫోలియో ఫలితాల మదింపులు వంటి అధ్యయనాలు, మదింపుల తయారీ |
| చర్య : 2 సిఎస్‌పి తయారీ-తాజా పరిస్థితి సమీక్షా సమావేశం (స్టాక్ టేకింగ్)<br>వ్యవధి: 2 వారాలు | ఈ క్రింది అంశాలతో ‘పరిస్థితి నివేదిక’ తయారవుతుంది:<br>• సిఎస్‌పి ఆవశ్యకత(5 ఏళ్ళ షెడ్యూలులో లేని పక్షంలో)<br>• అంతకు ముందు జరిపిన అధ్యయనాలు/మదింపుల సవరణ, అదనపు అధ్యయనాల అవసరం.<br>• అంతకు ముందు తయారు చేసిన సిఎస్‌పిపై టిఒఆర్<br>• అధ్యయనాలు/మదింపులకు అవసరమైన వనరులు<br>• దేశ బృందం, టిఒఆర్‌ల పేర్లు<br>• కొత్త సిఎస్‌పి తయారు చేయాలన్న నిర్ణయం |
| చర్య 3 : సిఎస్‌పి పూర్వ విశ్లేషణ, మదింపుల సవరణ<br>వ్యవధి: 4-6 వారాలు | --------- |
| చర్య 4: సిఎస్‌పి ప్రాథమిక పత్రం(సిఐపి) తయారీ<br>వ్యవధి: 2 వారాలు | సిఐపి తయారవుతుంది. అది ఈ క్రింది అంశాలను చర్చిస్తుంది:<br>• వృద్ధికి ప్రతిబంధకాలు<br>• ప్రధాన అభివృద్ధి అంశాల సారాంశం<br>• ఎడిబి కార్యకలాపాలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించే అంశాలు<br>• సిఎస్‌పి మిషన్ సభ్యులు, టిఒఆర్‌లు, సిఎస్‌పి తయారీకి కాలవ్యవధి. |

| | |
|---|---|
| చర్య 5 : సిఎస్‌పి ప్రాథమిక సంప్రదింపులు వ్యవధి: 2 వారాలు | సభ్యదేశం భాగస్వామ్య పక్షాలకు సిఐపిని అందజేసి వాటితో చర్చించడం. (ప్రభుత్వం, పౌరసమాజం, ప్రైవేటు రంగం, విదేశీ ఆర్థిక సహాయ సంస్థలు వగైరా) |
| చర్య 6: సిఎస్‌పి ప్రాథమిక సమావేశం వ్యవధి: 1 వారం | ఎడిబి కార్యకలాపల వ్యూహాత్మక ప్రాధాన్యం దేనికి ఇవ్వాలన్న దానిపై(రంగం/అంశం/ ప్రాంతీయ సహకారం) నిర్ణయం జరుగుతుంది. |
| చర్య 7: ఈ సెక్టర్, అంశాల ప్రణాళిక తాజా సమాచారం చేర్చి సవరించడం వ్యవధి : 4-6వారాలు | సవరించిన ప్రణాళికలు, ప్రాథమిక పత్రాలు తయారీ; సహ ఫైనాన్సింగ్ మార్గాల గుర్తింపు |
| చర్య 8: సిఎస్‌పి పర్యటనలు వ్యవధి:3-4 వారాలు | ఈ క్రింది పనుల కోసం ఎడిబి దేశబృందం దేశంలో పర్యటిస్తుంది:<br>•భాగస్వామ్య పక్షాల (ప్రభుత్వం, పౌరసమాజం, ప్రైవేటు రంగం వగైరా)తో సంప్రదింపులు జరపడానికి వాటికి సిఎస్‌పి ముసాయిదాను అందజేస్తారు.<br>•రంగం/అంశాల ఎంపిక, భౌగోళిక ప్రాధాన్యం, లక్ష్యాలు, ఉద్దేశాలపై ప్రభుత్వంతో ఒప్పందాలపై సంతకం చేయడం కోసం<br>• ఇతర సంస్థలతో కలిసి సహాయం అందించే విషయాన్ని ఖరారు చేయడానికి<br>• తాజా సమాచారంతో ప్రాథమిక పత్రాలను సిద్ధం చేయడానికి(మొదటి మూడేళ్ళు)<br>• అవగాహనా పత్రంపై సంతకానికి<br>• 'తిరిగి కార్యాలయానికి నివేదిక'(బిటిఒఆర్)ను ఉపాధ్యక్షుడు ఆమోదించడం కోసం |
| చర్య 9: సిఎస్‌పి ఖరారు వ్యవధి:13 వారాలు | • మొదటి సిఎస్‌పి ముసాయిదాను యాజమాన్య సమీక్షా సమావేశంలో చర్చించి, అందులో వ్యక్తమైన అభిప్రాయాల మేరకు దాన్ని సవరిస్తారు.<br>• రెండవ సిఎస్‌పి ముసాయిదాను తయారు చేసి ప్రభుత్వ "ఆమోదం" కోసం పంపుతారు.<br>• సరిచేయబడిన సిఎస్‌పిని బోర్డులో పంపిణీ చేసి ఎడిబి అధ్యక్షుడికి వివరిస్తారు.<br>• సిఎస్‌పిని బోర్డు ఆమోదిస్తుంది.<br>• ఆమోదించబడిన సిఎస్‌పిని ప్రచురించి, బహిరంగం చేస్తారు.<br>• బోర్డు ఆమోదించిన 90 రోజుల్లో దాన్ని అవసరమైన భాషల్లోకి అనువదిస్తారు. |

సిఎస్‌పిలతో సమస్యలు : యాజమాన్యం, భాగస్వామ్యం

పౌరసమాజం, ఇతర భాగస్వామ్య పక్షాల క్రియాశీల భాగస్వామ్యంతో సిఎస్‌పిని తయారు చేస్తానని ఎడిబి చెప్పే మాట ఆచరణలో సందేహాస్పదమే. ఉదాహరణకు, సిఎస్‌పిని డైరెక్టర్ల బోర్డు ఆమోదించే వరకూ ఎడిబి దాన్ని బయటపెట్టదు. చివరికి సభ్య దేశపు సర్వసత్తాక ప్రభుత్వం కూడా దీన్ని ఆమోదించడం కాక దానిపై "ఆమోదముద్ర" మాత్రమే వేస్తుంది. ఒక్కోసారి పౌరసమాజానికి, ఇతర భాగస్వామ్య పక్షాలకు సిఎస్‌పి ముసాయిదాను కనీసం చూపించకుండానే బ్యాంకు వారిని సంప్రదింపులకు పిలుస్తుంది.

ఆసియాలోని పేద, బలహీన వర్గాల అవసరాలను, ఆందోళనలను గ్రహించడానికి అవసరమైన యంత్రాంగం సిఎస్‌పికి లేదనే చెప్పాలి. భాగస్వామ్య పక్షాలు అర్ధవంతమైన భాగస్వామ్యం, ప్రభుత్వం, పార్లమెంటుల ఆమోదాలు లేకపోవడం వల్ల ఈ పత్రంపై దేశానికి నిజమైన యాజమాన్యం ఉండటం లేదు. దేశానికి ఎడిబి రుణాల స్థాయిని, స్వభావాన్ని, అంతిమంగా దేశ ప్రజలపై పడే రుణభారాన్ని నిర్ణయించే ఈ కీలక పత్రం తయారీలో ప్రభుత్వాలు, భాగస్వామ్యపక్షాల

పాత్ర అలంకార ప్రాయమన్న అభిప్రాయం ఉంది.

సిఎస్‌పి తయారీలో పౌరసమాజం ఏ విధంగా పాల్గొనగలదు?

మీ దేశానికి ఎడిబి కొత్త సిఎస్‌పిని ఎప్పుడు తయారు చేసింది ఎడిబి వెబ్‌సైట్(http://www.adb.org/Documents/CSPs/) ద్వారా గాని, మీ దేశం ఏ ప్రాంతీయ విభాగం పరిధిలోకి వస్తుందో దాని సమాచారయూనిట్(ఇన్‌ఫో యూనిట్)ను లేదా మీ దేశంలోని ఎడిబి రెసిడెంట్ మిషన్‌ను సంప్రదించడం ద్వారా గాని తెలుసుకోవచ్చు. ఈ కార్యాలయాలను సంప్రదించడానికి అవసరమైన సమాచారం అనుబంధం-III, IVలలో ఇవ్వబడింది. 2005 సమాచార వెల్లడి విధానం ప్రకారం ఎడిబి తాను ఆ సంవత్సరంలో తయారు చేయదలచుకున్న సిఎస్‌పిల జాబితాలను తన వెబ్‌సైట్‌లో ఉంచాలి. సిఎస్‌పి ప్రాథమిక సంప్రదింపులు(చర్య:5), సిఎస్‌పి మిషన్(పర్యటన) సంప్రదింపులకు (చర్య:8) ముందు పౌరసమాజ సంస్థలకు సిఎస్‌పి ముసాయిదాను అందజేయాలి.

ఎడిబి వెబ్‌సైట్‌లో లభించే సిఎస్‌పిలు, సిఎస్‌పి-యుల ఉదాహరణలు

| దేశం | వ్యవధి | లభించే వెబ్‌పేజీ |
|---|---|---|
| ఆఫ్ఘనిస్తాన్ | సిఎస్‌పి: 2002-2004<br>సిఎస్‌పి-యు: 2006-08 | http://www.adb.org./Documents/CSPs/AFG/default.asp |
| అజర్‌బైజాన్ | సిఎస్‌పి: జాబితాలో లేదు<br>సిఎస్‌పి-యు: 2005-06 | http://www.adb.org/Documents/CSPs/AZE/default.asp. |
| శ్రీలంక | సిఎస్‌పి: 2004-08<br>సిఎస్‌పి-యు: 2006-08 | http://www.adb.org/Documents/CSPs/SRI/default.asp |
| పాపు వాన్యూగినీ | సిఎస్‌పి: జాబితాలో లేదు<br>సిఎస్‌పి-యు: 2005-06 | http://www.adb.org/Documents/CSPs/PNG/default.asp |
| ఇండియా | సిఎస్‌పి: 2004-2006<br>సిఎస్‌పి-యు: 2005-07 | http://www.adb.org/Documents/CSPs/IND/default.asp |
| ఫిలిప్పీన్స్ | సిఎస్‌పి :2005-2007<br>సిఎస్‌పి-యు: 2004-06 | http://www.adb.org/Documents/CSPs/PHI/default.asp |

తన కార్యకలాపాలను ప్రధానంగా నిర్ణయించేది సిఎస్‌పియేనని ఎడిబి ఉద్ఘాటించింది. ఒక దేశంలో ఎడిబి తలపెట్టిన గురించిన కీలక సమాచారం ఉండటం వల్ల సిఎస్‌పి పౌరసమాజ బృందాలకు చాలా ముఖ్యమైన పత్రం. గమనించాల్సిన ఇంకో ముఖ్యమైన అంశం ఏమిటంటే దేశంలో ఎడిబి నిర్వహించే ప్రైవేటు రంగ కార్యకలాపాలు కూడా సిఎస్‌పికి అనుగుణంగానే ఉండాలి. ప్రాథమిక దశలోనే ప్రతిపాదిత ప్రైవేటు రంగ ప్రాజెక్టులు సిఎస్‌పికి అనుగుణంగా, దేశ అభివృద్ధి ప్రాధాన్యాలకు అనుగుణంగా ఉన్నది లేనిదీ ఎడిబి నిర్ణయించాలి.

సిఎస్‌పిలలో పౌరసమాజ భాగస్వామ్యానికి పనికొచ్చే సూచనలు

సిఎస్‌పిపై సంప్రదింపులకు బ్యాంకు బృందం ఆహ్వానించినప్పుడు పౌరసమాజ సంస్థలు ఎడిబికి, సంబంధిత ప్రభుత్వానికి సంప్రదింపులు ఫలప్రదంగా ఉండేందుకు కొన్ని ప్రమాణాలను సూచించవచ్చు. ఇందులో భాగంగా అవి ఈ క్రింది డిమాండ్లు చేయాలి:

1) ప్రక్రియ గురించి ముందుగా తెలియజేయాలి. భాగస్వామ్య పక్షాలు విషయాన్ని కూలంకషంగా తెలుసుకునే వ్యవధి ఉండాలి.

సిఎస్‌పికి అవసరమైన సమాచారం ఇవ్వదలచుకున్న పౌరసమాజసంస్థలు ప్రక్రియలోని చర్యల 4,5లలో (సిఐపి దశ) పాల్గొన్నట్లయితే సత్ఫలితాలు ఉంటాయి.

2) పౌరసంస్థలు సమావేశాలకు తయారవడానికి వీలుగా అవసరమైన పత్రాలు వాటికి అందించాలి. సిఎస్‌పి ముసాయిదా, దాని అనుబంధాలతో పాటు సంప్రదింపుల ఉద్దేశం, సిఎస్‌పి పూర్వ, సిఎస్‌పి-యుపూర్వ మందింపుల మౌలికాంశాలు, సిఎస్‌పి తయారీ కోసం చేపట్టిన అధ్యయనాల జాబితా, ప్రస్తుత సిఎస్‌పిలోని ప్రధానాంశాల సంక్షిప్త వర్ణన కోసం రాతపూర్వకంగా అభ్యర్థించవచ్చు.

3) ఇంగ్లీషు రాని వారికి అర్థమయ్యే భాషలో అనువదించిన పత్రాలు అందజేయాలి.

4) సంప్రదింపుల ప్రక్రియకు ఒక నిర్దిష్ట పరిధి(లేదా చట్రం) ఉండాలి. సంప్రదింపులు ఎలా జరుగుతాయి, ఎవరు పాల్గొంటారు, నిర్వాహకులు ఆశిస్తున్నదేమిటి మొదలైన అంశాలను ఎడిబి లేదా ప్రభుత్వ నిర్వాహకులు ముందుగా తెలియజేయాలి.

5) పౌరసమాజసంస్థల అభిప్రాయాలను ఎడిబి తిరస్కరించిన సందర్భంలో కూడా వాటికి సిఎస్‌పిలో చోటు కల్పించే ఏర్పాటు.

6) ఎన్‌జివో ప్రతినిధుల ఎంపికకు స్పష్టమైన, పారదర్శకమైన ప్రమాణాలు.

సిఎస్‌పిలో ఏ సమాచారం ఉంటుంది?

అభివృద్ధి ధోరణులు, అంశాలు

ఈ క్రింది తరగతుల క్రింద దేశ ఆర్థిక, రాజకీయ, సామాజికాభివృద్ధి ధోరణుల సంక్షిప్త వర్ణన.

- ఆర్థికాభివృద్ధి
- దారిద్ర్యం
- రాజకీయ వాతావరణం
- పరిపాలన, సంస్థాగత సామర్థ్యం
- స్త్రీల పరిస్థితి (ఇతర సామాజిక అంశాలు)
- ప్రైవేటు రంగం
- పర్యావరణం
- ప్రాంతీయ సహకారం

ప్రభుత్వ అభివృద్ధి వ్యూహం

ఈ విభాగంలో ఈ క్రింది అంశాలు ఉంటాయి:

- అభివృద్ధి చెందుతున్న సభ్య దేశం(డిఎంసి) దీర్ఘకాలిక లక్ష్యాలు, మధ్యకాలిక లక్ష్యాలు, సభ్యదేశం ప్రధానమైనవిగా గుర్తించిన అంశాలతో సహా దాని అభివృద్ధి కార్యక్రమం.
- అభివృద్ధి కార్యక్రమానికి నిధులు అందించడంలో విదేశీ సహాయం పాత్ర, పరిమాణం.
- సభ్యదేశం అభివృద్ధి వ్యూహంపైన, దానిని అమలుచేయడం ఎంతవరకూ సాధ్యమన్న దానిపైన ఎడిబి సొంత విశ్లేషణ.

ఎడిబి అభివృద్ధి అనుభవం

- గతంలో దేశానికి ఎడిబి నుంచి అందించిన సహాయం, దాని ప్రభావాల సంక్షిప్త వర్ణన
- ప్రస్తుతం సభ్యదేశపు రుణ పరిస్థితి, దేశంలోని ప్రాజెక్టు పనితీరుపై ఎడిబి అభిప్రాయం, ఎడిబి ఏదైనా సమస్యలను, రిస్కులను గుర్తించిందా?
- దేశానికి గతంలో ఎడిబి అందిన సహాయం నేర్పిన పాఠాలు, ప్రాజెక్టులు/కార్యక్రమాల పనితీరు, ఈ పాఠాలు, అనుభవాల దృష్ట్యా కొత్త సిఎస్‌పి ఏవిధంగా ఉండాలి.

ఎడిబి వ్యూహం

- దేశంలో అభివృద్ధికి ఎదురవుతున్న ప్రధానమైన సవాళ్ళను గుర్తిస్తుంది.
- పేదరిక భాగస్వామ్య ఒప్పందంలో ఎడిబి, సభ్యదేశం అంగీకరించిన దీర్ఘకాలిక, మధ్యకాలిక లక్ష్యాలను గుర్తిస్తుంది.

- సెక్టార్లు(రంగాలు), అంశాలు(స్త్రీల పరిస్థితి, పర్యావరణం వగైరా), భౌగోళిక ప్రదేశాలు, (అవసరమైతే) ప్రాంతీయ సహకారంలో సిఎస్‌పి వ్యూహం వేటిపై దృష్టి కేంద్రీకరించాలో చర్చిస్తుంది.

ఎడిబి సహాయ కార్యక్రమం

- స్థూలంగా ఎడిబి సాధారణ పెట్టుబడి వనరులు(ఒసిఆర్)5, ఆసియా అభివృద్ధి నిధి(ఎడిఎఫ్)6 వనరుల నుంచి ప్రతిపాదిత సహాయం స్థాయిని వివరిస్తుంది.
- విదేశీ సహాయ సమన్వయం, భాగస్వామ్య ఒప్పందాలను వర్ణిస్తుంది.
- సిఎస్‌పిని అమలు చేయడానికి ఎడిబికి అంతర్గతంగా అవసరమైన సిబ్బంది స్థాయిని సూచిస్తుంది.

రిస్కులు, పనితీరు పర్యవేక్షణ, మదింపు

- ఏదైనా అస్థిర రాజకీయ పరిస్థితులు, అంతర్గత నిధుల కొరత అంతర్గత లేదా విదేశీ సంఘర్షణ మొదలైన వాటితో సహా సిఎస్‌పి విజయానికి ఎదురయ్యే అవరోధాలను (రిస్కులను) వివరిస్తుంది.
- సిఎస్‌పి అమలును ఎలా పర్యవేక్షించనున్నదీ క్లుప్తంగా వర్ణిస్తుంది.

సిఎస్‌పిలో ముఖ్యమైన అనుబంధాలు

సిఎస్‌పిలోని అనేక అనుబంధాల్లో భవిష్యత్ ప్రాజెక్టులు, అవి దేనికి ప్రాధాన్యమిస్తాయి అనే వాటికి సంబంధించి ఉపయోగకరమైన సమాచారం ఉంటుంది. అందువల్ల ఈ అనుబంధాలను జాగ్రత్తగా చూడటం మంచిది. వాటిలో కొన్నిటి గురించి ఈ క్రింద వివరిస్తున్నాం.

రోడ్‌మ్యాప్(భావిప్రణాళిక)

తాను రుణాలు అందించే రంగాలకు ఎడిబి ఆంశిక(థీమాటిక్), సెక్టర్ ప్రణాళికలు రూపొందిస్తుంది. వీటినే "రోడ్‌మ్యాప్"లుగా వ్యవహరిస్తారు. ఆయా రంగాలకు ఎడిబి ప్రణాళికలను ఈ రోడ్‌మ్యాప్‌లు వివరిస్తాయి. ఆ రంగాల్లో ఎడిబి కోరుతున్న విధాన సంస్కరణలు, ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టులు, కార్యక్రమాలు అందులో ఉంటాయి. సంబంధిత రంగాల గురించి కీలకమైన సమాచారం ఈ రోడ్‌మ్యాప్‌లలో ఉంటుంది. ఒక ప్రత్యేక అంశం లేదా రంగంలో ఎడిబి ఒక దేశానికి నిధులు సమకూర్చాలంటే ఈ రోడ్‌మ్యాప్‌లలో ఆ ప్రాజెక్టులు/కార్యక్రమాల ప్రతిపాదనలు ఉండాలి.

ప్రతిపాదిత ప్రాజెక్టులు, కార్యక్రమాల ప్రాథమిక పత్రాలు

ప్రతి సిఎస్‌పిలోను ఒక దేశంలో ఎడిబి ప్రతిపాదించిన ప్రాజెక్టులు, కార్యక్రమాల ప్రాథమిక పత్రాలు(కాన్సెప్ట్ పేపర్స్) ఉంటాయి. ఈ పత్రాల్లో సాధారణంగా ఈ క్రింది సమాచారం ఉంటుంది:

- సహాయం ఏ తరహాకు చెందినది(అంటే రుణమా లేక గ్రాంటా?)
- పథకం ప్రధానంగా ఏ అంశానికి సంబంధించింది?(పర్యావరణ పరిరక్షణ, ఆర్థికవృద్ధి వగైరా)
- ప్రాజెక్టుకు బాధ్యుడైన ఎడిబి అధికారి, విభాగం
- ప్రాజెక్టు ఫలితాల సంక్షిప్త వర్ణన
- ప్రాజెక్టు అమలు సంస్థ
- ప్రాజెక్టు స్థూలంగా ప్రాజెక్టు ప్రతిపాదన ఎప్పుడు సమర్పించబడుతుంది, ఎంత వ్యవధిలో అమలు అవుతుంది.
- ఎడిబి నిధులు ఎక్కడ నుంచి వస్తాయి(అంటే ఒసిఆర్ లేదా ఎడిఎఫ్ లేదా గ్రాంటులు), సహ ఫైనాన్సింగ్ ఎవరు చేస్తారు.

ప్రాంతీయ, ఉపప్రాంతీయ సహకార వ్యూహం, కార్యక్రమం

"ఆసియా అభివృద్ధి బ్యాంకు దీర్ఘకాల వ్యూహాత్మక చట్రం(2001-2015)", "పేదరికం తగ్గింపు వ్యూహం"(పిఆర్ఎస్)లలోని మూడు ప్రధానాంశాలలో ప్రాంతీయ సహకారం ఒకటి. సమన్వయ, వ్యూహాత్మక ప్రాధాన్యకరణల కోసం ఎడిబి ప్రాంతీయ విభాగాల పరిధిలోని ఐదు ఉపప్రాంతాలకు ఉపప్రాంతీయ సహకార వ్యూహాలను, కార్యక్రమాలను తయారు చేసి వీటిని ఏడాదికి ఒకసారి తాజా సమాచారంతో సవరిస్తారు(ఆర్‌సిఎస్‌పి-యు). నిర్ధారించిన ప్రాధాన్యాలను

బట్టి ఎడిబి సాంకేతిక సహాయ గ్రాంటులు, ప్రాజెక్టు రుణాల ద్వారా ఎడిబి సభ్యదేశాల ప్రాంతీయ సహకారానికి తోడ్పడుతుంది. ఎడిబి ప్రాంతీయ, ఉపప్రాంతీయ సహకార వ్యూహాలు, కార్యక్రమాల రూపకల్పన వివిధ దశలో ఉంది. ఇప్పటి వరకు మెకాంగ్ ప్రాంత7, మధ్యాసియా8, పసిఫిక్‌లకు ప్రాంతీయ సహకార వ్యూహాలు, కార్యక్రమాలు(ఆర్‌సిఎస్‌పిలు) తయారు కాగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి.

ఈ క్రింది మార్గాల్లో ప్రాంతీయ సహకారానికి ఎడిబి దోహదం చేస్తుంది: (1) ప్రాంతీయ సహకారం వల్ల ప్రయోజనాలను అభివృద్ధి చెందుతున్న సభ్యదేశం(డిఎంసి) అర్థం చేసుకునేటట్లు చేయడం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రాంతీయ సంస్థలు, సహకార మార్గాలపై అవగాహన కల్పించడం (2) సాంకేతిక సహాయ వనరులు, ముఖ్యంగా గ్రాంటుల రూపంలో అందించి సాధ్యాసాధ్య అధ్యయనాలను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించే ప్రాజెక్టులను గుర్తించడం (3) ప్రాంతంలో పేదరికాన్ని తగ్గించగలిగే, ఆర్థికంగా బలమైన పునాది గల ప్రాంతీయ ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడం లేదా రుణాలు సమీకరించడం.

ఇంకేవైనా విధానాలు మరింత ఉపయోగకరమనుకుంటే బ్యాంకు తన విధానాలను సవరించుకుంటుంది. ఈ ప్రస్తుత విధానం క్రింద ఎడిబి ప్రాంతీయ ప్రాముఖ్యం గల ప్రాజెక్టులకు నిధులు అందించడం లేదా ఒక దేశంలోని అటువంటి ప్రాజెక్టుపై పెట్టుబడి పెట్టేటట్లు ఇతర ప్రాంతీయ ప్రభుత్వాలను ఒప్పించడం కూడా చేయవచ్చు.

1) దీర్ఘకాలిక వ్యూహాత్మక చట్రం వచ్చే 15 ఏళ్ళలో పేదరికం తగ్గింపునకు ఎడిబి అనుసరించే వ్యూహాన్ని వివరిస్తుంది http://www.adb.org/Documents/Policies/LTSF/default.asp.చూడండి. వివిధ మధ్యకాలిక వ్యూహాల(ఎంటిఎస్‌లు) ద్వారా ఈ దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చేస్తారు. మధ్యకాలిక వ్యూహం వ్యవధి ఐదేళ్ళు. దీర్ఘకాలిక వ్యూహానికి, సిఎస్‌పికి వారధి అయిన మొదటి మధ్యకాలిక వ్యూహం 2001–2005 మధ్య కాలంలో అమలయ్యింది. http://www.adb.org/Documents/Policies/MTS/2001/default.asp. చూడండి.

2) ఎడిబి 2006లో తన సిఎస్‌పి రూపకల్పన ప్రక్రియను సవరించనుంది. నవకల్పన, సమర్థత పథకం(ఐఇఐ) క్రింద ఈ సవరణ చేపడుతోంది.

3) రంగాల విభజనలో సాధారణంగా ఈ రంగాలు ఉంటాయి: వ్యవసాయం, పర్యావరణం, సహజవనరులు, సామాజిక రంగాలు, ప్రభుత్వం, ఫైనాన్స్, వ్యాపారం.

4) ఈ పట్టికలోని సమాచారాన్ని సిఎస్‌పి కార్యకలాపాల నియమావళిలోని ఎడిబి వ్యాపార ప్రక్రియలు(2001), అనుబంధం–2, 2005 ప్రజాసమాచార విధానం నుంచి తీసుకోవడం జరిగింది.
http://www.adb.org/Documents/Policies/Reorganized-ADB/in296-01.pdf,
http://www.adb.org/Documents/Policies/Review-Business Process/Business-Process.pdf,
http://www.adb.org/Documents/Manuals/Operations/OMA02-29oct03.pdf, and
http://www.adb.org/Documents/Manuals/Operations/OML03-1sep05.pdf.

5) సాధారణ పెట్టుబడి వనరుల(ఒసిఆర్) రుణాలు సాధారణంగా 15–25 సంవత్సరాల వ్యవధి కలిగి ఉంటాయి. వడ్డీ రేటు మార్కెట్ రేట్లను బట్టి ఉంటుంది. ఆర్థికాభివృద్ధి స్థాయి ఎక్కువగా ఉన్న దేశాలకు ఎడిబి ఈ రుణాలు ఇస్తుంది.

6) ఆసియా అభివృద్ధి నిథి(ఎడిఎఫ్) రుణాల వ్యవధి ఎక్కువగా ప్రాజెక్టులకు 32 సంవత్సరాలు, కార్యక్రమ రుణాలకు 24 సంవత్సరాలు ఉంటుంది. ఇందులో 8 ఏళ్ళ వెసలుబాటు వ్యవధి ఉంటుంది. ఈ కాలంలో రుణగ్రహీత వడ్డీ చెల్లించనక్కర్లేదు. వడ్డీ రేటు స్వల్పంగా (1 నుంచి 1.5 శాతం) ఉంటుంది.

7) http://www.adb.org/Documents/CSPs/GMS/2004/default.asp

8) http://www.adb.org/CAREC/default.asp

9) http://www.adb.org/Documents/CSPs/PAC/2003/default.asp

## ఎడిబి విధాన చట్రం,స్వతంత్ర్య జవాబుదారీ యంత్రాంగం

### ఎడిబిని మనం ఎలా జవాబుదారీగా చేయవచ్చు?

తన సొంత కార్యకలాపాలు ఎలా ఉండాలన్న దానిపై ఎడిబి కొన్ని విధానాలను, వ్యూహాలను రూపొందించుకుంది.

ఎడిబి బోర్డు ఆమోదించిన విధానాలను నిర్వహణ నియమావళిగా బ్యాంకు సిబ్బంది రూపొందించింది. బ్యాంకు అధికారులు బ్యాంకు విధానాలను ఎలా అమలు చేయాలో ఈ నియమావళి వివరిస్తుంది. బ్యాంకు "విధానాలు, కార్యకలాపాల నిర్వహణ నియమావళి" గురించి తెలుసుకోవడం పౌర సమాజానికి అవసరం. ఎందుకంటే (1) ఎడిబి తమ దేశంలో కార్యకలాపాలు సాగించినప్పుడు ఆ దేశ పౌరులు ఉపయోగించుకోగల హక్కులను – సమాచారం తెలుసుకునే హక్కు, తమను ఎడిబి సంప్రదించాలని, ప్రాజెక్టు గురించి తమ అభిప్రాయాలను, ఆందోళనలను తెలుసుకోవాలని డిమాండు చేసే హక్కుతో సహా – అది వివరిస్తుంది. (2) పర్యావరణ పరిరక్షణ విధానాలను తెలియజేస్తుంది, (3) అన్ని ప్రాజెక్టుల ప్రణాళిక, అమలు సమయంలో ఈ నిబంధనలకు కట్టుబడాలని ఈ నియమావళి ఎడిబిని నిర్దేశిస్తుంది.

ఎడిబిలో విధానాలను, మార్గదర్శకాలను తయారు చేసే పని బ్యాంకు వ్యూహ, విధాన విభాగాని(ఎస్పిడి)ది. ఎడిబి తన సొంత విధానాలు, మార్గదర్శకాలక.

ు కట్టుబడి నడచుకుంటున్నదీ లేనిదీ ప్రాంతీయ సుస్థిరాభివృద్ధి విభాగం(ఆర్ఎస్డిడి) గమనిస్తూ ఉంటుంది. కరదీపికల 3వ అనుబంధంలో ఈ విభాగాలను ఎలా సంప్రదించవచ్చో వివరాలు ఇవ్వబడ్డాయి.

ఎడిబి వెబ్సైట్లో ఈ క్రింది అడ్రస్లలో ఎడిబి విధానాలు, కార్యకలాపాల నియమావళి లభిస్తుంది.

- విధానాలు: httpG://www.adb.org/Development/Policies.asp
- కార్యకలాపాల నియమావళి: http://www.org.adb.org/Documents/Manuals/operations/default.asp?p=adb

కొన్ని ప్రధాన విధానాల్లోని ముఖ్యాంశాలు

| విధానం (ఆమోదించిన తేదీ) | ముఖ్యాంశాలు | ఎడిబిలో ఎవరిని సంప్రదించాలి |
|---|---|---|
| పర్యావరణ విధానం (నవబంర్, 2002) | • రుణం తీసుకునే ప్రభుత్వం లేదా సంస్థ పర్యావరణపై ప్రాజెక్టుల ప్రభావాన్ని మదింపు చేసి, వాటి తీవ్రతను తగ్గించే చర్యలను గుర్తించాలి. | • డైరెక్టర్, పర్యావరణ, సామాజిక రక్షణల విభాగం,ప్రాంతీయ సుస్థిరాభివృద్ధి విభాగం (ఆర్ఎస్డిడి). |
| ఒఎం ఎఫ్1/బిపి: అక్టోబర్ 2003 | • ఈ మదింపు ప్రక్రియలో ప్రజలు (ముఖ్యంగా ప్రాజెక్టుల వల్ల ప్రభావితులయ్యే వారు) పాల్గొనాలి. నష్టాలను తగ్గించే చర్యల అమల్లోనూ వారు భాగస్వాములు కావాలి. | |
| | • ఒక ప్రాజెక్టుపై బ్యాంకు బోర్డు ఓటు చేసే ముందు దాని పర్యావరణ మదింపు నివేదికలను సంక్షిప్తంగా బహిరంగం చేయాలి. కోరిన వారికి పూర్తి నివేదికలను ఇవ్వాలి. | • ముఖ్య అమలు అధికారి, ఆర్ ఎస్డిడి |
| | • సమీప భవిష్యత్తులోనే కాక దీర్ఘకాలంలో పర్యావరణ ప్రాజెక్టు ప్రభావాన్ని అంచనా వేసి దాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. | |

| విధానం (ఆమోదించిన తేదీ) | ముఖ్యాంశాలు | ఎడిబిలో ఎవరిని సంప్రదించాలి |
|---|---|---|
| నిర్బంధ పునరావాస విధానం (ఆగస్టు, 1995) ఒఎంఎఫ్ 2/బిపి : అక్టోబర్, 2003 | • సాధ్యమైన చోట్ల నిర్బంధ పునరావాసాన్ని నివారించాలి.<br>• ప్రభావిత ప్రజలతో సంప్రదించి పునరావాస ప్రణాళికలను తయారు చేయాలి.<br>• ప్రాజెక్టు బాధితులకు తప్పనిసరిగా నష్ట పరిహారం ఇవ్వాలి.<br>• ప్రభావితులకు పూర్తి సమాచారం అదించాలి.<br>• భూములకు పట్టాలు లేనంత మాత్రాన పరిహారం నిరాకరించకూడదు.<br>• బాధితులు ప్రాజెక్టుకు ముందు ఆర్థికంగా, సామాజికంగా ఏ స్థాయిలో ఉన్నారో ప్రాజెక్టు అమలైన తరువాత కూడా కనీసం వారికి ఆ స్థాయి కల్పించాలి. | • ముఖ్య అమలు అధికారి ఆర్ఎస్‌డిడి |
| గిరిజనుల పట్ల విధానం(ఏప్రిల్, 1998) ఒఎంఎఫ్3/బిపి: మే, 2004 | • గిరిజనులతో బ్యాంకు నేరుగా చర్చించాలి.<br>• గిరిజన ప్రాంతాల్లో కార్యక్రమాలకు సామాజిక, రక్షణల ప్రణాళిక రూపొందించేటప్పుడు, అమలు చేసేటప్పుడు సాధ్యమైనంత మేరకు ప్రభావితుల ఆమోదంపొందాలి.<br>• గిరిజన ప్రజలకు ప్రణాళికను రూపొందించాలి.<br>• గిరిజనులకు ప్రాజెక్టు సమాచారం తెలియ జేయడానికి సమర్థమైన సాధనాలను ఉపయోగించాలి. అంటే గిరిజనులకు పరిచితమైన కళా, సాంస్కృతిక రూపాలన్నమాట.<br>• ప్రతి అభివృద్ధి చెందుతున్న సభ్య దేశం(డిఎంసి) లోను ఎడిబి ఆ దేశం రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం గిరిజనులను వర్గీకరించాలి. | • డైరెక్టర్, పర్యావరణ, విభాగం, ఆర్ఎస్‌డిడి |

| విధానం (ఆమోదించిన తేదీ) | ముఖ్యాంశాలు | ఎడిబిలో ఎవరిని సంప్రదించాలి |
|---|---|---|
| | సెక్టారు విధానాలు (రంగం) | |
| అటవీ విధానం (ఫిబ్రవరి,1995) ఒఎం ఏదీ లభ్యం | • ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని గణనీయంగా అడవుల క్షీణతకు దోహదం చేసే ప్రాజెక్టులకు సహాయం చేయకూడదు. | • డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఆర్ఎస్‌డిడి |

| | | |
|---|---|---|
| కాలేదు. | • పర్యావరణ ప్రభావ మదింపు(ఇఐఎ) అడవులపై ప్రభావం చూపే ప్రతి ప్రాజెక్టుకూ తప్పనిసరి. | • ముఖ్య అమలు అధికారి, ఆర్ఎస్‌డిడి |
| | ఇతర ముఖ్య విధానాలు | |
| ప్రజాసమాచార విధానం (ఏప్రిల్, 2005)<br>ఒఎం ఎల్ 3/బిపి:సెప్టెంబర్ 2005 | • బోర్డు సమావేశాల వివరాలు, బోర్డు తాత్కాలిక షెడ్యూలు, బోర్డు చర్చలపై ఛైర్మెన్ సంక్షిప్త వివరణలను బహిరంగం చేయాలి.<br>• దేశం వ్యూహం/ విధాన డాక్యుమెంట్లు, పర్యావరణ/సామాజిక పర్యవేక్షణ నివేదికల ముసాయిదా మదింపు అంచనా ముసాయిదాలను వెల్లడించాలి.<br>• ఏదైనా సమాచారం కోసం వచ్చిన అభ్యర్థనలకు నెలరోజుల్లో స్పందించాలి.<br>• పర్యావరణ మదింపు సారాంశాలను రుణాన్ని ఆమోదించడానికి నెలరోజుల్లోపే విడుదల చేయాలి. | • డైరెక్టర్ జనరల్, ప్రజా సంబంధాల విభాగం |
| ప్రాజెక్టుల పనితీరు నిర్వహణ వ్యవస్థ<br>ఒఎంజె 1/0పి: అక్టోబర్,2003 | • ప్రాజెక్టు సన్నాహక సమయంలోనే వివిధ దశల్లో ఎడిబి ప్రాజెక్టు పనితీరు, అభివృద్ధి ప్రభావాన్ని పర్యవేక్షించాలి,మదింపు చేయాలి.<br>• వివిధ ఎడిబి నివేదికల్లో గమనించవలసిన కొలవడానికి వీలైన సూచికలను, ప్రధానమైన రిస్కులను, ఇతర ప్రమాణాలను ఎడిబి రూపొందించాలి. ప్రాజెక్ట్ /కార్యక్రమంలో పనితీరు నివేదికలు (పిపిఆర్), సాంకేతిక సహాయ పురోగతి నివేదికలు (టిపిఆర్), ప్రాజెక్టు/కార్యక్రమ పరిపూర్తి నివేదికలు(పిసిఆర్), సాంకేతిక సహాయ పరిపూర్తి నివేదికలు(టిసిఆర్‌లు), ప్రాజెక్టు/కార్యక్రమ ఆడిట్ నివేదికలు(పిపిఎఆర్‌లు), సాంకేతిక సహాయ మదింపు నివేదికలు(టిపిఎఆర్‌లు) | • డైరెక్టర్, కార్యకలాపాల మదింపు విభాగం |

ఈ తరగతిలోకి వస్తాయి.

| విధానం (ఆమోదించిన తేదీ) | ముఖ్యాంశాలు | ఎడిబిలో ఎవరిని సంప్రదించాలి |
|---|---|---|
| బ్యాంకు కార్యకలాపాలలో సామాజిక కోణాన్ని పరిగణన లోకి తీసుకోవడం | • ప్రాజెక్టు వల్ల లాభపడేదెవరో, నష్టపోయే దెవరో గుర్తించేందుకు ప్రాథమిక సామాజిక మదింపు(ఐఎస్ఎ) ఒకటి నిర్వహించాలి.<br>• ప్రాజెక్టు రూపకల్పన, అమలులో ప్రభావిత | • ముఖ్య అమలు అధికారి, ఆర్ఎస్‌డిడి. |

| | | |
|---|---|---|
| ఒఎం 47:జనవరి<br>1997 | వర్గాలను భాగస్వాముల్ని చేసేభాగస్వామ్య అభివృద్ధి ప్రక్రియను తయారు చేయాలి.<br>• ప్రాజెక్టు బాధితులకు రక్షణ కల్పించే వ్యవస్థల ఏర్పాటుకు ఎడిబి చర్యలు తీసుకోవాలి, వారికి తగుపరిహారం లభించేటట్లు చూడాలి. | |
| అవినీతి నిరోధక విధానం (జూన్, 1998)<br>ఒఎం సి5/బిపి: అక్టోబర్, 2003. | • ప్రాజెక్టు అమలుకు సంబంధించి అవినీతి జరిగినట్లు ఏవైనా ఆరోపణలు వచ్చినా, లేక ఏవైనా సాక్ష్యాధారాలు తమ దృష్టికి వచ్చినా ఎడిబి సిబ్బంది వాటిని జనరల్ ఆడిటర్ కార్యాలయం దృష్టికి తీసుకువెళ్ళాలి.<br>• బ్యాంకు ప్రాజెక్టులు, కార్యక్రమాలలో అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు వాటిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకునేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందించాలి.<br>• అవినీతిపై ఫిర్యాదు చేసేవారు అజ్ఞాతంగా ఉండదలిస్తే బ్యాంకు వారి వివరాలు రహస్యంగా ఉంచాలి.<br>• మొత్తం ఎడిబి కార్యకలాపాలు, ప్రాజెక్టు అన్ని దశల్లో అవినీతి ఏ మేరకు ఉండగలదన్న అవకాశాలను ఎడిబి సిబ్బంది అంచనా వేయాలి.<br>• అవినీతికి పాల్పడిన సంస్థలను ఎడిబి తన కార్యక్రమాల నుంచి నిషేధిస్తుంది. ఈ జాబితాను బ్యాంకు బహిరంగం చేయదు. | • జనరల్ ఆడిటర్ |
| విధానం<br>(ఆమోదించిన తేదీ) | ముఖ్యాంశాలు | ఎడిబిలో ఎవరిని సంప్రదించాలి |
| స్త్రీ, పురుష, అభివృద్ధి విధానం(మే, 1998)<br>ఒఎంసి2/బిపి: అక్టోబర్,2003 | • అన్ని ఎడిబి రుణ పథకాల విషయంలోను ఒక ప్రాథమిక పేదరిక, సామాజిక మదింపు (ఐపిఎస్ఎ)ను నిర్వహించాలి. ఇందులో స్త్రీ, పురుషుల పరిస్థితులపై ప్రాజెక్టుల ప్రభావం ఏ విధంగా ఉంటుందనేది ఒక ముఖ్యాంశం కావాలి. ప్రాజెక్టువల్ల ప్రభావితులయ్యే వర్గాలు ఇందులో పాల్గొనాలి. | • డైరెక్టర్, దారిద్ర్యం తగ్గింపు, సామాజిక అభివృద్ధి విభాగం, ఆర్ఎస్డిడి |
| దారిద్ర్యం తగ్గింపు | • ఎడిబి ఇచ్చే అన్ని రుణాలూ, సాంకేతిక | • డైరెక్టర్, |

| | | |
|---|---|---|
| విధానం (నవంబర్, 99) ఒఎం సి1/బిపి: అక్టోబర్, 2003. | సహాయం పేదరికాన్ని తగ్గించడానికి తోడ్పడాలి.<br>• ప్రాజెక్టుల ఎంపికలో ఎడిబి దారిద్ర్యం తగ్గింపునకు అత్యంత అధికంగా దోహదం చేసే వాటికి ప్రాముఖ్యం ఇవ్వాలి. | దారిద్ర్యం తగ్గింపు, సామాజిక అభివృద్ధి విభాగం, ఆర్ఎస్‌డిడి. |
| ప్రాజెక్టుల ఆర్థిక విశ్లేషణ ఒఎం జి/బిపి: డిసెంబర్, 2003 | • ప్రతిపాదిత ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయాలను కూడా మదింపు చేయాలి, పరిశీలించాలి. ప్రతిపాద ప్రాజెక్టు లేనంత మాత్రాన వచ్చే నష్టమేమిటో విశ్లేషించాలి.<br>• ఇతర ప్రత్యామ్నాయాలను కాకుండా తాము ఎంపిక చేసిన డిజైన్‌ను ఎందుకు ఎంపిక చేయవలసి వచ్చిందో స్పష్టంగా వివరించాలి.<br>• ఈ ప్రాజెక్టు వల్ల లాభపడే లేదా నష్టపోయే బృందాలను లాభనష్టాల విస్తృతిని బ్యాంకు సిబ్బంది గుర్తించాలి. | • సహాయ ముఖ్య ఆర్థికాధికారి, ఆర్థిక విశ్లేషణ, కార్యకలాపాల మద్దతు యూనిట్, ఆర్థిక, పరిశీలక విభాగం |

### అక్కరకు రాని నిబంధనలు

పైన పేర్కొన్న నిబంధనలు, విధానాలు ఎడిబి రుణాల వల్ల పర్యావరణకు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యాయి. వివిధ ప్రాజెక్టుల విషయంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వేతర సంస్థలు(ఎన్జీవోలు), బాధిత ప్రజలు జరుపుతున్న పోరాటం తెలియజెప్పేదేమిటంటే తన సొంత విధానాలను అమలు చేయడంలోనే బ్యాంకు విఫలమయ్యిందని, బ్యాంకు అధికారులు నాణ్యత కంటే పరిమాణానికికే ప్రాధాన్యమివ్వడమూ ఈ వైఫల్యానికి కారణమన్నది ఈ ఉద్యమాల్లో పాల్గొన్న ఎన్జీవోల అభిప్రాయం. విధానాలను కచ్చితంగా, అర్థవంతంగా అమలు చేసిన అధికారుల కంటే ఎక్కువగా రుణాలు ఇవ్వడానికి ప్రయత్నించిన వారికే ఎడిబిలో ప్రమోషన్లు, ఇతర ప్రయోజనాలూ తక్కువవుతున్నాయి. బ్యాంకువిధానాలను ఉల్లంఘించిన బ్యాంకు అధికారులకు సాధారణంగా ఏ శిక్షలూ ఉండవు.

దీని ఫలితంగా, బ్యాంకు విధాన చట్రం(సొంత నియమ నిబంధనలు) సమస్యాత్మక ప్రాజెక్టుల వల్ల బాధితులైన వారికి రక్షణ కల్పించడం లేదు. అయితే పౌరసమాజ సంస్థలు ఈ విధానాలను తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే బ్యాంకు తన సొంత విధానాలకు కట్టుబడకపోవడమే ప్రాజెక్టు దుష్ఫలితాలకు కారణమని అవి నిరూపించగలవు. ఏదైనా ఒక ప్రాజెక్టు విషయంలో ఆందోళనలు, అభ్యంతరాలు లేవనెత్తేటప్పుడు పౌరసంస్థలు ఎడిబి ఫలానా విధానాన్ని ఉల్లంఘించిందని బ్యాంకు అటువంటి ఆక్రమణకు పాల్పడటం వల్లే సమస్యలు తలెత్తున్నాయని నిర్దిష్టంగా ఎత్తిచూపవచ్చు. ఎడిబి ఏదైనా విధానాలను ఉల్లంఘిస్తున్నదని మీరు భావిస్తే అనుబంధం-7లో పేర్కొన్న అనేక సంస్థలు మీ ఉద్యమానికి అండగా నిలుస్తాయి.

### ఎడిబి జవాబుదారీ యంత్రాంగం

2003లో బ్యాంకు ఆమోదించిన జవాబుదారీ యంత్రాంగం ఎడిబి ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన ప్రజలకు ఉపయోగపడే ఒక సాధనం. అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఇతర బహుళపక్ష అభివృద్ధి బ్యాంకు (ఎండిబి)ల మాదిరిగానే ఎడిబి కూడా సభ్య దేశాల చట్టాలకు అతీతం. అంటే ఏ సభ్య దేశంలోనూ ఎడిబిపై కేసులు వేయడానికి వీలు లేదు. అందువల్ల ప్రాజెక్టు బాధితులు తమ అభ్యంతరాలు ఎడిబికి తెలియజేసి, ఒక స్వతంత్ర, నిష్పాక్షిక సంస్థ చేత వాటిని పరిశీలింపజేయడానికి గల ఒకే ఒక ఆధారం 'జవాబుదారీ యంత్రాంగం.'

ఎడిబి జవాబుదారీ యంత్రాంగంలో పరస్పరపూరకమైన రెండు దశలు ఉంటాయి. సంప్రదింపుల దశ, అమలు

సమీక్ష దశ. సంప్రదింపుల దశలో ప్రాజెక్టు బాధితులు ఎడిబి ప్రాజెక్టుల వల్ల తలెత్తే నిర్దిష్ట సమస్యలను అన్ని పక్షాల ఆమోదం, భాగస్వామ్యాలతో అనధికారిక పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. ప్రత్యేక ప్రాజెక్టు అనుసంధానకర్త(ఎస్‌పిఎఫ్) ఈ దశను నిర్వహిస్తారు. ఆయన నేరుగా ఎడిబి అధ్యక్షుడికి బాధ్యత వహిస్తారు. అన్ని రకాల ఫిర్యాదులను మొదట ఈ విభాగంలోనే దాఖలు చేయాలని విధానం నిర్దేశిస్తోంది. అయితే ఈ విభాగం పట్ల సంతృప్తి చెందని ఫిర్యాదుదారులు కొన్ని లాంఛనాలు పూర్తి చేసిన తరువాత అమలు సమీక్షా సంఘాన్ని (సిఆర్‌పి) ఆశ్రయించవచ్చు.

స్థానిక ప్రజలపై నేరుగా, ప్రతికూలంగా ప్రభావం చూపిన ప్రాజెక్టు రూపకల్పన, ఆమోదం, అమలులో ఎడిబి తన నిర్వహణ విధానాలను ఏమైనా ఉల్లంఘించిందా అనే విషయాన్ని అమలు సమీక్షా దశలో నిర్ణయిస్తారు. ఇందులో ముగ్గురు సభ్యులతో కూడిన అమలు సమీక్షా సంఘం(సిఆర్‌పి) ఉంటుంది. తర్వాత సంఘం నేరుగా ఎడిబి డైరెక్టర్ల బోర్డుకు తన నివేదిక అందజేస్తుంది.

## ఫిర్యాదులను దాఖలు చేసే విధానం: ప్రత్యేక ప్రాజెక్టు అనుసంధానకర్త కార్యాలయం

ఏదైనా ఫిర్యాదు దాఖలు చేయాలంటే ఫిర్యాదుదారులు మొదటదాన్ని ప్రత్యేక ప్రాజెక్టు అనుసంధానకర్త కార్యాలయానికి పంపాలి. ఫిర్యాదులో అవసరమైన సమాచారం అంతా ఉంటే చాలు. దానికి ప్రత్యేక నమూనా అంటూ లేదు.

ఎవరు అర్హులు?

ప్రత్యేక ప్రాజెక్టు అనుసంధానకర్త కార్యాలయంలో ఈ క్రింది వారు ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు:

(1) ఎడిబి సహాయం అందుకునే ప్రభుత్వ లేదా ప్రైవేటురంగ ప్రాజెక్టు వల్ల నేరుగా నష్టపోయిన లేదా నష్టపోయే అవకాశం ఉన్న ఇద్దరు లేదా అంతకు మించి(ఒక సంస్థ, సంఘం లేదా వ్యక్తుల సమూహం) సభ్యులున్న బృందం, లేదా ప్రాజెక్టు అమలయ్యే సభ్య దేశానికి పొరుగునే ఉన్న దేశంలోని వారు.

(2) నేరుగా నష్టపోయిన ప్రజల తరపున ఎన్జీవో వంటి వారి స్థానిక ప్రాతినిధ్య సంస్థ. అయితే తాను బాధితుల ప్రతినిధినన్న విషయాన్ని ఆ సంస్థ రుజువు చేసుకోవాలి.

(3) కొన్ని అసాధారణ సందర్భాలలో, అంటే బాధితులకు ప్రతినిధులుగా వ్యవహరించడానికి స్థానిక సంస్థలేవీ ముందుకు రానప్పుడు, లేదా ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతుందనే భయాలు ఉన్నప్పుడు, స్థానికేతర వ్యక్తులు లేదా సంస్థలు బాధిత ప్రజల తరపున ఫిర్యాదు దాఖలు చేయవచ్చు. వారు తాము బాధితులకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయాన్ని రుజువు చేసుకోవాలి. ఎస్‌పిఎఫ్ ఈ వ్యక్తులను లేదా సంస్థలను బాధితుల ప్రతినిధులుగాఅంగీకరించాలి.

పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అప్పటికే ఆమోదించబడిన ప్రాజెక్టుల మీద కూడా ఫిర్యాదులు చేయవచ్చు. అయితే ఎడిబి అప్పటికే ప్రాజెక్టు పరిపూర్తి నివేదిక విడుదల చేసిన ప్రాజెక్టులపై ఫిర్యాదులు చెల్లవు. సాధారణంగా ప్రాజెక్టు పూర్తయిన ఒకటి రెండు సంత్సరాలకు గాని ఎడిబి పరిపూర్తి నివేదికలను విడుదల చేయదు.

ఫిర్యాదులు రాతపూర్వకంగా ఉండాలి. ప్రత్యేక ప్రాజెక్టు అనుసంధానకర్త (స్పెషల్ ప్రాజెక్ట్ ఫెసిలిటేటర్) అని ఫిర్యాదుపై నిర్దిష్టంగా పేర్కొనాలి. పోస్టు ద్వారా గాని, ఫ్యాక్స్, ఇ-మెయిల్ ద్వారా గాని ఎడిబి ప్రధాన కార్యాలయానికి లేదా ప్రతినిధి కార్యాలయానికి లేదా దేశంలోని కార్యాలయానికి, లేదా ఏదైనా రెసిడెంట్ మిషన్‌కు పంపవచ్చు. స్వయంగా కూడా ఫిర్యాదును పైన పేర్కొన్న కార్యాలయాలలో ఏ ఒక్క దానిలోనైనా అందజేయవచ్చు. ఈ ఫిర్యాదును ఎక్కడ ఇచ్చినా అది ఎస్‌పిఎఫ్‌కు పంపబడుతుంది. ఎడిబి సభ్య దేశాల్లోని ఏ జాతీయ లేదా అధికార భాషలోనైనా ఫిర్యాదు ఉండవచ్చు. తమ వివరాలను గోప్యంగా ఉంచమని ఫిర్యాదీదారులు ఎడిబిని అభ్యర్థించవచ్చు. అటువంటి సందర్భాలలో ఎస్‌పిఎఫ్ బ్యాంకు ఉద్యోగులకు కూడా ఫిర్యాదీ వివరాలను వెల్లడించదు. అయితే ఆకాశరామన్న ఫిర్యాదులను మాత్రం ఎస్‌పిఎఫ్ స్వీకరించదు.

ఎస్‌పిఎఫ్‌కు ఇచ్చే ఫిర్యాదులో ఏయే వివరాలు ఉండాలి?

ఫిర్యాదులో ఈ క్రింది అంశాలు తప్పనిసరిగా ఉండాలి:

(1) ఫిర్యాదీదారులు తాము ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎడిబి ప్రాజెక్టు వల్ల నష్టపోతామనే ప్రకటన.

(2) ఎడిబి చర్యలు లేదా అతిక్రమణల వల్లే నష్టం జరుగుతున్నది లేదా మున్ముందు జరుగుతుంది అనే ప్రకటన.

(3) ప్రతికూల పర్యవసానాల వివరణ

(4) ఫిర్యాదుదారు వివరాలు, వారితో మాట్లాడడానికి సంప్రదించడానికి అవసరమైన సమాచారం.

(5) స్థానిక ప్రజల తరఫున ఏదైనా సంస్థ ఫిర్యాదు దాఖలు చేసిన సందర్భాలలో స్థానికులకు తాను ప్రతినిధిననే రుజువు. స్థానిక ప్రజలు ఫిర్యాదీదారు తమ తరఫునే వ్యవహరిస్తుందని ఒక ప్రకటన పైన సంతకాలు చేయవచ్చు. లేదా ఒక అధీకృత ప్రకటనను ఇవ్వవచ్చు.

(6) ప్రాజెక్టు గురించి సంక్షిప్త వర్ణన. వీలైతే పేరు, ప్రదేశం వివరాలు.

(7) బ్యాంకు యాజమాన్యానికి తమ సమస్యలను వివరించడానికి బాధితులు చేసిన ప్రయత్నాల సంక్షిప్త వర్ణన.

పైన పేర్కొన్న సమాచారంలో దేన్నైనా ఇవ్వలేకపోతే అందుకు కారణాలను వివరించాలి.

ఎస్‌పిఎఫ్‌కు ఫిర్యాదు ఇచ్చిన తరువాత ఏమి జరుఏగుతుంది?

(1) ఎస్‌పిఎఫ్ ఫిర్యాదును నమోదు చేసుకుని, తనకు ముట్టినట్లు తెలియజేస్తుంది.

ఫిర్యాదును స్వీకరించిన తరువాత ఎస్‌పిఎఫ్ తనకు అందినట్లు ఏడు రోజుల లోపల రాతపూర్వకంగా ఫిర్యాదీదారుకు తెలియజేయాలి. దాని ఫిర్యాదుల రిజిస్టర్‌లో నమోదు చేసి, ఎడిబి యాజమాన్యానికి పంపడంతో పాటు ఎస్‌పిఎఫ్ వెబ్‌సైట్‌లో ఉంచాలి.

(2) ఫిర్యాదు అర్హమైనదో కాదో ఎస్‌పిఎఫ్ నిర్ణయిస్తుంది.

"ఎవరు అర్హులు" అనే భాగంలో నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఫిర్యాదు పరిశీలనకు అర్హమైనదా? కాదా? అన్న విషయాన్ని ఎస్‌పిఎఫ్ 21 రోజుల వ్యవధిలో నిర్ణయిస్తుంది. ఇందు కోసం ఎస్‌పిఎఫ్ ఎడిబి ప్రధాన కార్యాలయంలోని ప్రాజెక్టు పత్రాలను పరిశీలిస్తుంది. అవసరమైతే ప్రధానాధికారి ప్రాజెక్టు ప్రదేశానికి వెళ్ళి ఫిర్యాదీదారులను స్వయంగా కలుస్తారు కూడా. ఫిర్యాదు అర్హమైనది కాదని తేలితే ఎందుకు కాదో కారణాలను తెలియజేస్తూ ఆయన/ఆమె ఫిర్యాదుదారులకు లేఖ రాస్తారు. అవసరమైతే సిఆర్‌పి(అమలు సమీక్షా సంఘానికి) ఫిర్యాదు చేసుకోవచ్చని కూడా ఫిర్యాదుదారులకు తెలియజేస్తారు.

(3) ఎస్‌పిఎఫ్ ఫిర్యాదును సమీక్షించి సమస్య పరిష్కారానికి మార్గాన్ని ప్రతిపాదిస్తుంది.

ఎస్‌పిఎఫ్ గనుక ఫిర్యాదును ఆమోదిస్తే ప్రధానాధికారి ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించడం, బాధితులను, ప్రాజెక్టు అమలు సంస్థను, ప్రభుత్వ అధికారులను, ఎడిబి సిబ్బందిని కలిసి చర్చించడం, ప్రాజెక్టు పత్రాలను పరిశీలించడం ద్వారా ప్రాజెక్టును క్షుణ్ణంగా సమీక్షించడం ప్రారంభిస్తారు. ఈ సమీక్షలో ఆయన సమస్యలు ఏమిటో తెలుసుకుని, ఫిర్యాదీ లేవనెత్తిన సమస్యలపరిష్కారానికి మార్గాలు సూచిస్తారు. సమీక్షలో తన దృష్టికి వచ్చిన అంశాలు, తన సిఫార్సులతో ఆయన 'సమీక్ష, మదింపు నివేదిక' తయారు చేసి దాన్ని సంబంధిత కార్యకలాపాల విభాగానికి, ఎడిబి అధ్యక్షుడికి పంపుతారు.

ఈ దశలో రెండు అంశాలపై ఏదొకటి తేల్చుకోడానికి ఫిర్యాదీకి ఏడు రోజుల గడువు ఉంటుంది. ఎస్‌పిఎఫ్ సిఫార్సులకు అంగీకరించకపోతే ఫిర్యాదీ సిఆర్‌పికి ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ ఎస్‌పిఎఫ్ సూచించిన పరిష్కార మార్గాలతో సంతృప్తి చెందితే సంప్రదింపులు కొనసాగించవచ్చు.

(4) ఫిర్యాదీలు, ఎడిబి సిబ్బంది ఎస్‌పిఎఫ్ ప్రతిపాదనపై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. ఎస్‌పిఎఫ్ తన ప్రతిపాదనను ఎడిబి అధ్యక్షుడి ఆమోదానికి పంపుతారు.

ఫిర్యాదీలు గనుక సంప్రదింపులకే మొగ్గు చూపితే ఫిర్యాదీలు, ఎడిబి కార్యకలాపాల విభాగం 14 రోజుల్లో ఎస్‌పిఎఫ్ ప్రతిపాదనపై స్పందించాలి. అప్పుడు ఎస్‌పిఎఫ్ వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నివేదిక తయారు చేసి ఎడిబి అధ్యక్షుడి ఆమోదానికి పంపుతారు. ఒకవేళ అధ్యక్షుడు దాన్ని ఆమోదిస్తే ఎస్‌పిఎఫ్ ప్రతిపాదన అమలు కావడం మొదలవుతుంది.

(5) సమస్యా పరిష్కార పద్ధతి అమలు

ఈ దశలో రెండు పక్షాలు తాము ముందుగా అంగీకరించిన చర్యలు తీసుకుని సమస్య పరిష్కారినికి కృషి చేస్తాయి. దీని కార్యాచరణగా వ్యవహరిస్తారు. సంబంధిత పక్షాలు ఒప్పుకుంటే ఈ కార్యాచరణ అమలును బహిర్గతం చేయవచ్చు. కార్యాచరణ ప్రణాళిక అమలు పట్ల ఫిర్యాదీలు సంతృప్తి చెందకపోతే వారు ఏ దశలోనైనా దాన్నుంచి తప్పుకుని సిఆర్‌పికి ఫిర్యాదు చేయవచ్చు.

సమస్యా పరిష్కార పద్ధతి పూర్తిగా అమలైన తరువాత ఎస్‌పిఎఫ్ సంప్రదింపుల దశ విజయవంతంగా పూర్తయ్యిందా? ఏమేమి ఒప్పందాలు కుదిరినా, పరిస్థితిని సరిదిద్దే చర్యలు ఏమైనా తీసుకోవడం జరిగిందా? తదితర వివరాలతో ఎస్‌పిఎఫ్ ఒక ముసాయిదా నివేదిక తయారు చేసి అందులో సిఫార్సులు చేస్తుంది. ఎస్‌పిఎఫ్ ఈ నివేదికను బ్యాంకు అధ్యక్షుడికి పంపిస్తే ఆయన పరిష్కార చర్యల అమలుపై ఒక నిర్ణయం తీసుకుంటారు. అధ్యక్షుడి తుది నిర్ణయంతో కూడిన నివేదికను ఫిర్యాదీలకు, ఇతర సంబంధిత పక్షాలకు పంపిస్తారు.

అమలు సమీక్షా సంఘానికి ఫిర్యాదు

ఎవరు అర్హులు?

ఎస్‌పిఎఫ్ ముందు ఫిర్యాదు దాఖలు చేయడానికి అర్హులైన వారు, లేదా దాని ముందు ఫిర్యాదు దాఖలు చేసిన వారు సిఆర్‌పికి ఫిర్యాదు చేయడానికి అర్హులు. తమ ఫిర్యాదులపై ఎడిబి ఫిర్యాదును నమోదు చేసుకున్న రోజు నుంచి కనీసం 128 రోజులు ఆగాలి.

ఫిర్యాదు అర్హమైనదే అని ఎస్‌పిఎఫ్ నిర్ధారించి ఉంటే సిఆర్‌పి ప్రాజెక్టు వల్ల కలిగిన నష్టం నిజంగా ఎడిబి తన విధానాలను, కార్యకలాపాల నియమాలను నిర్ధారిస్తుంది. ఒకవేళ ఎస్‌పిఎఫ్ గనుక ఫిర్యాదు అర్హమైనది కాదని నిర్ణయిస్తే, సిఆర్‌పి తన అర్హతా ప్రమాణాలకు ఫిర్యాదు అనువుగా ఉన్నదీ లేనిదీ స్వతంత్రంగా నిర్ణయిస్తుంది.

ఫిర్యాదును ఒకసారి ఎస్‌పిఎఫ్ కార్యాలయంలో దాఖలు చేసిన తర్వాత మళ్ళీ సిఆర్‌పికి దాఖలు చేయవలసిన అవసరం ఏమిటి?

ఎస్‌పిఎఫ్ ప్రక్రియలో ఇందులో ఏ ఒక్కటి జరిగినా ఫిర్యాదీదారు సిఆర్‌పికి వెళ్ళవచ్చు.

- ఫిర్యాదు అర్హమైనది కాదని ఎస్‌పిఎఫ్ నిర్ణయించనప్పుడు
- కేసుపై ఎస్‌పిఎఫ్ నివేదిక, దాని ప్రతిపాదనలతో ఫిర్యాదిదారు సంతృప్తి చెందనప్పుడు
- ఎస్‌పిఎఫ్ చూపిన పరిష్కార పద్ధతి సవ్యంగా అమలు జరగనప్పుడు, దాని ఫలితాలు సంతృప్తికరంగా లేనప్పుడు, దాన్నుంచి తప్పుకోవాలని ఫిర్యాదీదారు నిర్ణయించుకున్నప్పుడు.
- సమస్యా పరిష్కార పద్ధతి అమలు సమయంలో దాని ఫలితాలు సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ ఎడిబి విధానాల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన అంశాలు ఇమిడి ఉన్నాయని ఫిర్యాదీ భావించినట్లయితే ఎస్‌పిఎఫ్ పరిష్కార ప్రక్రియలో పాల్గొంటూనే సిఆర్‌పికి ఫిర్యాదు చేయవచ్చు.

సిఆర్‌పికి ఇచ్చే ఫిర్యాదులో ఏమేమి ఉండాలి?

ఎస్‌పిఎఫ్‌కు సమర్పించిన ఫిర్యాదులో ఉండే సమాచారమే సిఆర్‌పి ఫిర్యాదులో ఉండాలి. ప్రాజెక్టు విషయంలో ఎడిబి కచ్చితంగా ఫలానా విధానాన్ని, నిబంధనను ఉల్లంఘించిందని ఫిర్యాదీ పేర్కొనవలసిన అవసరం లేదు. కానీ ఇవ్వాలనుకుంటే సదరు వివరాలు ఇవ్వవచ్చు.

సిఆర్‌పికి ఫిర్యాదు ఇచ్చిన తరువాత ఏమవుతుంది?

1) సిఆర్‌పి ఫిర్యాదును స్వీకరిస్తుంది.

ఎస్‌పిఎఫ్‌లో మొదట“సంప్రదింపుల దశ”లో పాల్గొన్న అనంతరం ఫిర్యాదీలు సిఆర్‌పి కార్యాలయంలో ఫిర్యాదు దాఖలు చేస్తారు. ఎస్‌పిఎఫ్ ప్రక్రియ మూడవ దశలో (ఎస్‌పిఎఫ్ ఆ ఫిర్యాదును అనర్హమైనదిగా భావిస్తే) గాని, లేదా ఐదవ దశలో గాని (ఎస్‌పిఎఫ్ ప్రక్రియ సంతృప్తికరంగా లేదని ఫిర్యాదీ భావిస్తే) ఫిర్యాదీ సిఆర్‌పిని ఆశ్రయించవచ్చు.

2) సిఆర్‌పి ఫిర్యాదును నమోదు చేసి, ముట్టినట్లు అంగీకరిస్తుంది.

ఫిర్యాదు అందిన ఏడు రోజులలోపు సిఆర్‌పి దాన్ని నమోదు చేస్తుంది. దాన్ని ఎడిబి వెబ్‌సైట్‌లో ఉంచి, బోర్డుకు పంపుతుంది. ఫిర్యాదు అందినట్లు అంగీకరిస్తూ ఒక పత్రికా ప్రకటన చేస్తుంది.

3) ఫిర్యాదు అర్హమైనదో కాదో నిర్ణయిస్తుంది.

ఫిర్యాదు దాఖలైన 14 రోజుల లోపల అది అర్హమైనదో కాదో సిఆర్‌పి నిర్ణయిస్తుంది. అంతకు ముందు ఎస్‌పిఎఫ్ ఆ ఫిర్యాదును అనర్హమైనదిగా భావిస్తే సిఆర్‌పి 21 రోజులలో దాని అర్హతను తాజాగా నిర్ధారిస్తుంది. ఈ సందర్భంలో ఫిర్యాదుదారు కచ్చితంగా ఫలానా విధానం ఉల్లంఘించబడిందని చెప్పనక్కర్లేదు. సిఆర్‌పియే దాన్ని కూడా నిర్ధారిస్తుంది. ఫిర్యాదు అర్హతను నిర్ణయించే ప్రయత్నంలో సిఆర్‌పి అన్ని సంబంధిత పక్షాలనూ కలుసుకోవచ్చు. అవసరమైతే ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించవచ్చు.

4) అమలు సమీక్షను నిర్వహించడానికి బోర్డు అధికారమివ్వడం

ఒక నిర్దిష్ట ఫిర్యాదుపై సిఆర్‌పి సమర్పించిన నివేదికకు బోర్డు 21 రోజుల్లో "నో అబ్జెక్షన్" ప్రాతిపదికన ప్రతిస్పందిస్తుంది. బోర్డు నివేదిక వచ్చిన 7 రోజుల్లో సిఆర్‌పి ఆ విషయాన్ని ఫిర్యాదీకి తెలియజేయడంతో పాటు బోర్డు నిర్ణయాన్ని ఎడిబి వెబ్‌సైట్‌లో ఉంచుతుంది.

5) అమలు సమీక్షను నిర్వహించడం

సిఆర్‌పి సమీక్షకు నిర్దిష్ట కాల వ్యవధి లేదు. సమీక్ష పరిధిని, గడువును డైరెక్టర్ల బోర్డుకు చెందిన అమలు సమీక్షా సంఘం(బిసిఆర్‌సి) ఆమోదించాలి. తరువాత ఆ వివరాలను బోర్డు నివేదిక వెలువడిన (నాల్గవ దశ) 14 రోజుల లోపల వెబ్‌సైట్‌లో ఉంచుతారు. ఈ సమయంలో సిఆర్‌పి అన్ని సంబంధిత వర్గాలనూ సంప్రదిస్తుంది. ప్రాజెక్టు పత్రాలన్నీ పరిశీలించి, సంబంధిత దేశం లేదా ప్రైవేటు రంగ స్పాన్సర్ అనుమతి పొంది ప్రాజెక్టు స్థలాన్ని సందర్శిస్తుంది.

6) సిఆర్‌పి ముసాయిదా నివేదిక విడుదల

సమీక్ష పూర్తయిన తరువాత సిఆర్‌పి ఒక ముసాయదా నివేదిక తయారు చేసి దాన్ని ఎడిబి యాజమాన్యానికి, ఫిర్యాదీకి పంపుతుంది.

7) ముసాయిదా నివేదికపై యాజమాన్యం, ఫిర్యాదీల స్పందన.

సిఆర్‌పి ముసాయిదా నివేదిక తమకు అందిన రోజు నుంచి నెల రోజులలోపు ఫిర్యాదుదారు, ఎడిబి యాజమాన్యం దానిపై తమ వైఖరి తెలియజేయాలి. వారి అభిప్రాయాలను నివేదికలో చేర్చాలా లేదా అన్నది సిఆర్‌పి ఇష్టం. 8) సిఆర్‌పి తుది నివేదిక

ఫిర్యాదీలు, యాజమాన్యం నుంచి సమాధానాలు వచ్చిన తరువాత 14 రోజులలోపు ముసాయిదా నివేదికలు అవసరమైన మార్పులు చేసి సిఆర్‌పి తుది నివేదికను తయారు చేసి బోర్డుకు పంపుతుంది. ఇందులో సిఆర్‌పి జరిపిన పరిశోధనలో తేలిన విషయాలు, ప్రాజెక్టు ఎడిబి విధానాలకు కట్టుబడి అమలు జరిగేందుకు సిఆర్‌పి చేసే సిఫార్సులు ఉంటాయి. అవసరమైతే సిఆర్‌పి ప్రాజెక్టు పరిధిలో మార్పులను కూడా సూచించవచ్చు. అంతకు ముందు ఫిర్యాదీలు, యాజమాన్యం వ్యక్తం చేసిన అభిప్రాయాలు తుది నివేదికకు జత చేసి ఉంటాయి. తుది నివేదికను యాజమాన్యానికి గాని, ఫిర్యాదుదారులకు గాని పంపరు.

9. సిఆర్‌పిసి సిఫార్సులపై బోర్డు నిర్ణయం

సిఆర్‌పి నుంచి తుది నివేదిక అందిన తరువాత, ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాలను తగ్గించడం లేదా ప్రాజెక్టు బ్యాంకు విధానాలకు కట్టుబడి ఉండేటట్లు చూడటానికి సిఆర్‌పి తుది నివేదికలో చేసిన సిఫార్సులపై బోర్డు 21 రోజులలోపు ఒక తుది నిర్ణయం తీసుకుంటుంది. బోర్డు నిర్ణయం జరిగిన ఏడు రోజులలోగా సిఆర్‌పి తుది నివేదిక, బోర్డు నిర్ణయం, అన్ని పక్షాల స్పందనలు ఫిర్యాదీదారుకు అందుతాయి. వీటన్నిటిని ఎడిబి వెబ్‌సైట్‌లో కూడా ఉంచుతారు.

10. సిఫార్సుల పర్యవేక్షణ

బోర్డు సిఫార్సు చేసిన దిద్దుబాటు చర్యల అమలును సిఆర్‌పి పరిశీలిస్తూ ఐదేళ్ళ పాటు ప్రతి సంవత్సరం బోర్డుకు తెలియజేస్తూ ఉంటుంది. పర్యవేక్షణలో భాగస్వామ్య నియమాన్ని అనుసరిస్తూ అమలులో ప్రగతిని మదింపు చేయడానికి అన్ని పక్షాలనూ భాగస్వాములను చేస్తారు. ప్రాజెక్టు స్థలాన్ని కూడా సందర్శిస్తారు.

బోర్డు అనుగుణ్య సమీక్షా సంఘం(బిఎంఆర్‌సి) అంటే ఏమిటి?

బోర్డ్ అనుగుణ్య సమీక్షా సంఘం(బోర్డ్ కంప్లయన్స్ రివ్యూ కమిటీ) అనేది ఎడిబి బోర్డు డైరెక్టర్ల ఉపసంఘం. దాని విధులు (1) సిఆర్‌పి నివేదించిన ఒక ఫిర్యాదుకు సంబంధించిన పరిశీలనాంశాల ముసాయిదా, దర్యాప్తు కాలవ్యవధిని ఆమోదించడం (2) సిఆర్‌పి సమర్పించే పర్యవేక్షణ నివేదికల ముసాయిదాలను ఖరారు చేసి పూర్తి స్థాయి బోర్డుకు పంపడానికి ముందు వాటిని పరిశీలించడం. బిసిఆర్‌సిలో ఆరుగురు బోర్డు సభ్యులు ఉంటారు. వారిలో నలుగురు ప్రాంతీయ దేశాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(కనీసం ముగ్గురు రుణగ్రహీత దేశాలకు చెందిన వారై ఉండాలి), ఇద్దరు ప్రాంతీయేతర దేశాల డైరెక్టర్లు.

జవాబుదారీ యంత్రాంగంపై ఆంక్షలు ఏమైనా ఉన్నాయా?

జవాబుదారీ యంత్రాంగం ఈ క్రింది తరహా ఫిర్యాదులను పరిశీలించదు:

- ఎడిబి చేసిన లేదా చేస్తుందని భావించిన పనులకు సంబంధించని చర్యలు
- వస్తువులు, కన్సల్టెన్సీ సర్వీసులతో సహా సేవల కొనుగోలుకు సంబంధించి ఎడిబి లేదా రుణగ్రహీత దేశం తీసుకున్న నిర్ణయాలు.
- అవినీతి లేదా మోసం ఆరోపణలు (వీటిని అవినీతి నిరోధక విభాగం చేపడుతుంది).
- ప్రాజెక్టు పరిపూర్తి నివేదిక(పిసిఆర్) జారీ చేయబడిన ప్రాజెక్టు గురించి వచ్చిన ఫిర్యాదులు (సాధారణంగా ప్రాజెక్టు పూర్తయిన ఒకటి రెండేళ్ళ తరువాత ఈ నివేదిక జారీ అవుతుంది).
- కొత్త జవాబుదారీ యంత్రాంగం లేదా మునుపటి విభాగం ఇప్పటికే పరిశీలించిన ఫిర్యాదులు. అయితే కొత్త సాక్ష్యమేదైనా వెలుగు చూసే ఆ ఫిర్యాదులను తిరిగి పరిశీలిస్తుంది.
- ఎడిబి ప్రస్తుత విధానాల సవ్యతపై ఫిర్యాదులు.
- చిల్లర, అనవసరపు, అప్రధానమైన లేదా పోటీలో పై చేయి సాధించే ఉద్దేశంతో చేసే ఫిర్యాదులు.
- ఎడిబి అప్పీళ్ళ కమిటీ, ఎడిబి పరిపాలనా ట్రిబ్యునల్ పరిధిలోని వివాదాలు లేదా ఎడిబి సిబ్బందికి సంబంధించిన అంశాలు.
- ఎడిబి కార్యకలాపాలతో సంబంధంలేని అంశాలు. ఉదా: ఫైనాన్స్, పరిపాలన.

జవాబుదారీ యంత్రాంగం– పరిమితులు

2003లో ఏర్పాటైన జవాబుదారీ యంత్రాంగం అమల్లోకి వచ్చి ఎంతో కాలం కాలేదు గనుక ప్రాజెక్టు బాధితుల ఆందోళనల పట్ల అది ఎలా వ్యవహరిస్తుందో ఇప్పుడే చెప్పలేము. అయితే గతంలో ఎడిబి తనిఖీ విభాగం, ప్రపంచబ్యాంకు, ఇతర ఎండిబిల జవాబుదారీ యంత్రాంగాల పని తీరు వ్యవహరించిన అనుభవం దృష్ట్యా ఈ యంత్రాంగమూ ఎదుర్కోగల పరిమితులను మనం ఊహించగలం.

ఎడిబి విధానాలను ఎడిబి సిబ్బంది ఉల్లంఘించిన సంఘటనలపై దర్యాప్తు జరపడం మాత్రమే జవాబుదారీ యంత్రాంగం పని అన్న విషయం మనమిక్కడ జ్ఞాపకం ఉంచుకోవాలి. రుణం తీసుకున్న దేశం రుణ ఒప్పందంలో ఇచ్చిన హామీలను అమలు చేసిందా లేదా అన్న విషయం అది నిర్ణయించదు. అలాగే ఎస్‌పిఎఫ్ ఎడిబి అధ్యక్షుడికి, సిఆర్‌పి డైరెక్టర్ల బోర్డుకి ప్రాజెక్టు సమస్యల పరిష్కారంపై సిఫార్సులు మాత్రమే చేయగలవు. ఎస్‌పిఎఫ్ సూచించిన కార్యాచరణపై ఎడిబి అధ్యక్షుడు, సిఆర్‌పి సూచించిన దిద్దుబాటు చర్యలపై డైరెక్టర్ల బోర్డులు మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటాయి. అందువల్ల ఇక్కడ తెలుసుకోవలసింది ఏమిటంటే ఒక ఫిర్యాదుపై ఎస్‌పిఎఫ్/సిఆర్‌పిల నివేదికలు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ తమకు జరిగిన నష్టానికి పరిహారం లభిస్తుందనో లేక విధ్వంసకర ప్రాజెక్టు నిలిచి పోతుందనో ఫిర్యాదిదారులు ఆశించడానికి

వీలు లేదు. ఫిర్యాదుపై తుది న్ణియాలు ఎలా ఉంటాయో ఎవరూ చెప్పలేరు.

అదే విధంగా, దిద్దుబాటు చర్యలను అమలు చేసే బాధ్యత రుణగ్రహీత దేశాలది. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఈ చర్యలను అమలు జరిపేటట్లు ఫిర్యాదుదారులు, బాధితులు తమ ప్రభుత్వంపై తగినంత ఒత్తిడి తేవాలి. కొత్త జవాబుదారీ యంత్రాంగంలో ఎస్‌పిఎఫ్/సిఆర్‌పిలు తప్పనిసరిగా ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించాలని లేదు. ఈ అధికారులు ప్రాజెక్టు స్థలానికి వెళ్ళాలంటే ఎడిబి ముందుగా రుణగ్రహీత ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలి.

ఫిర్యాదు దాఖలు చేసిన తరువాత మీరు చేయగలిగింది ఏమిటి?

ఒక ప్రాజెక్టు వల్ల కలిగే నష్టాలకు పరిహారం పొందడానికి జరిగే ప్రయత్నాల్లో జవాబుదారీ యంత్రాంగం ఒకటి అన్న దృష్టితో ఉండాలి. మన సొంత ప్రభుత్వం(దానిలో చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయస్థానాలు), మీడియా, జాతీయ, అంతర్జాతీయ పౌరసమాజం ఇలా ఇతర సంస్థలను కూడా వ్యూహాత్మకంగా ఉపయోగించుకోవాలి. సంబంధిత సంస్థలతో సమన్వయం పెంచుకోవడం ద్వారా మన వాదనలకు బలం చేకూరుతుంది.

కొందరు ఫిర్యాదు చేయడానికి ఎందుకు ఇష్టపడరు?

ఎడిబిలో ఫిర్యాదు చేయడం వల్ల పర్యవసానాలేమిటో ఒకసారి ఆలోచించుకోవడం ముఖ్యం. ఫిర్యాదును తయారు చేయడం, బాధితులను, ఇతర పౌరసమాజ సంస్థలను సమీకరించడం, నిరంతర పరిశీలన, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం. ఇవన్నీ వ్యయప్రయాసలతో కూడిన పనులు. వీటికి చాలా సమయం కూడా పడుతుంది. కనుక ఈ విషయాలన్నీ ఫిర్యాదు దాఖలు చేసే ముందుగానే ఆలోచించుకోవాలి.

అలాగే అవతలి పక్షం భౌతికంగా లేక మరో విధంగా ప్రతీకారానికి దిగే అవకాశం ఉందేమో పరిశీలించాలి. ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టుపై ఫిర్యాదు చేయడం వల్ల నష్టపోయే వ్యక్తులు, సంస్థలూ ఉండవచ్చు. కనుక ప్రతీకార ప్రమాదాన్ని ముందే పసిగట్టి దాన్ని నివారించే ప్రయత్నం చేయాలి. పేరు, వివరాలు బయటపెట్టకుండా ఎడిబికి ఫిర్యాదు చేయవచ్చు అయితే అప్పటికీ ఫిర్యాదుదారు ఎవరో అవతలి వారు ఊహించే అవకాశం ఉంది.

ఫిర్యాదు చేయడం వలన లాభాలను, నష్టాలను పోల్చి చూసుకోవడం మంచిది. ఫిర్యాదు కోసం తాము వెచ్చించే సమయం, శ్రమ, వనరులు, ఎదుర్కొనే ప్రమాదాలకు దీటుగా ఫలితాలు ఉంటాయా అన్న విషయం విశ్లేషించాలి. ఇతర వ్యూహాలలో భాగంగా మాత్రమే జవాబుదారీ యంత్రాగాన్ని పరిగణించే అవకాశాన్ని పరిశీలించాలి.

ఎడిబి జవాబుదారీ యంత్రాంగంపై సమాచారం కోసం సంప్రదించవలసిన వారు:

1. **Office of the Special Project Facilitator(OSPF)**
Special Project Facilitator
Asian Development Bank
6 ADB Avenue, Mandaluyong City
0401 Metro Manila, Philippines
Tel: (63-2)632-4825
Fax:(63-2)636-2490
Email: **spf@adb.org**

## ఎడిబి పారదర్శకత

ఎడిబి నుంచి సమాచారాన్ని పొందడం ఎలా?

ఈ క్రింది అవసరాల కోసం ఎడిబిని గురించి సమాచారం తెలుసుకోవాలనుకునే వారి కోసం ఇందులో వివరాలు ఇవ్వబడ్డాయి:

1) తమ దేశంలో ఎడిబి ఏ ప్రాజెక్టులకు, కార్యక్రమాలకు నిధులు ఇస్తున్నదో లేక ఇవ్వాలనుకుంటున్నదో తెలుసుకోవాలనుకునే వారు;
2) ఏదైనా ఒక ఎడిబి ప్రాజెక్టు గురించి ఆందోళన చెందుతున్నవారు;

3) ఏదైనా సంప్రదింపుల కోసం ఎడిబిచే ఆహ్వానించబడిన వారు.

తమపై ప్రభావం చూపించే ఎడిబి ప్రాజెక్టులు, విధానాల గురించి తెలుసుకునే హక్కు పౌరులకు ఉంది. ఎడిబి కార్యకలాపాలు తమ దేశ పర్యావరణ, ఆర్థిక వ్యవస్థ, సమాజం, ప్రభుత్వ వ్యవస్థలు, విధానాలపై ఏ విధమైన ప్రభావం చూపుతున్నదీ తెలుసుకోవడం వారి హక్కు. అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాల్లో వారు మౌనప్రేక్షకుల్లా కాక అన్నీ తెలిసిన భాగస్వాములుగా పాల్గొనేందుకు వారికి సమాచారం కూడా సకాలంలో అందాలి. అయితే దురదృష్టవశాత్తూ వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంటున్నది. చాలా సందర్భాలలో ఎడిబి ప్రాజెక్టుల గురించి వాటి వల్ల నష్టపోయేవారికి అందరి కంటే ఆఖరున తెలుస్తోంది. ఈ విధంగా వారు ఎడిబి నిధులతో అమలయ్యే ప్రాజెక్టు లబ్ధిదారులుగా కాక బాధితులుగా మారుతున్నారు.

2005లో ఎడిబి ప్రకటించిన సమాచారం వెల్లడి విధానం(పిసిపి) ఇలా స్పష్టం చేస్తోంది. "ప్రాజెక్టు వల్ల ప్రభావితులు కాగల ప్రజలు ప్రాజెక్టు రూపకల్పన, అమలుకు అవసరమైన అర్థవంతమైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవసరమైనంత ముందుగా బ్యాంకు వారికి ప్రాజెక్టు సమాచారాన్ని అందజేస్తుంది." అంతేకాదు, దాచిపెట్టడానికి బలమైన కారణం ఉన్న సమాచారాన్ని తప్ప ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని వివరాలనూ తప్పనిసరిగా బహిరంగం చేయాలని బ్యాంకు సమాచార వెల్లడి విధానం నిర్దేశిస్తోంది. అభివృద్ధి నిర్ణయాల ప్రక్రియలో అన్నీ తెలిసిన భాగస్వాములుగా మారేందుకు పౌరులు బ్యాంకు నిర్దేశించుకున్న ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

2005 నాటి సమాచార వెల్లడి విధానం(పిసిపి) ఆధారంగా ఎడిబి దగ్గర ఏయే సమాచారం లభిస్తుందో ఈ కరదీపిక వివరిస్తుంది. ప్రాజెక్టు ఏయే దశల్లో ఏ విధంగా ఈ వివరాలను తెలుసుకోవచ్చో ఇందులో తెలియజేయడం జరిగింది.

ఏ తరహా పత్రాలు లభిస్తాయి?

ఎడిబి ప్రస్తుతం తనకు తానుగా విడుదల చేసే పత్రాల వివరాలను ఈ క్రింద ఇచ్చాం. ఇక్కడ పేర్కొనని పత్రాలతో సహా ఏ తరహా ఎడిబి పత్రాన్నయినా కార్యకర్తలు కోరవచ్చు.

ఒక నిర్దిష్ట ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు: ఎడిబి ప్రాజెక్టు ఒక్కొక్క దశలో వివిధ రకాల పత్రాలు విడుదల అవుతాయి. ప్రభుత్వరంగ ప్రాజెక్టులను రుణగ్రహీత ప్రభుత్వమే అమలు చేస్తుంది. వీటిలో రోడ్లు, డ్యామ్‌లు, నీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, విద్య, ఆరోగ్యం వంటి సామాజిక రంగ కార్యక్రమాలు, మైనింగ్, వ్యవసాయం, చేపల పెంపకం వంటి సెక్టార్ రుణాలు మొదలైనవి ఉంటాయి. నిర్మాణం-నిర్వహణ- బదిలీ(బిల్డ్-ఆపరేట్ ట్రాన్స్‌ఫర్-బిఒటి) ప్రాతిపదికగా చేపట్టే ప్రైవేటు రంగ కంపెనీల ప్రాజెక్టులకు రుణాలివ్వడం, అవి తీసుకునే వాణిజ్య రుణాలకు హామీ ఇవ్వడం కూడా ఎడిబి చేస్తుంది.

ఈ క్రింద ఇచ్చిన పట్టికలో "ప్రాజెక్టు వలయం"(ప్రాజెక్టులోని వివిధ దశలు)లో తయారయ్యే పత్రాలు, అవి బయటి వారికి ఎంత వరకు లభ్యమవుతాయి అన్న విషయాలను వివరించాం. ఇవి ప్రధానంగా ప్రభుత్వరంగ ప్రాజెక్టులకు సంబంధించిన పత్రాలు. ప్రైవేటు రంగ ప్రాజెక్టులవైతే ఆ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది. ఈ పట్టికలో ఆయా పత్రాలు దొరికే వెబ్‌సైట్ చిరునామాలను ఇవ్వడంతో పాటు వాటిని ఇతర మార్గాల ద్వారా ఎలా పొందవచ్చో ఆ తరువాత సెక్షన్‌లో చర్చించాం. వేరే భాషలో ఉన్నట్లు నిర్దిష్టంగా పేర్కొంటే తప్ప ఈ పత్రాలన్నీ ఇంగ్లీషులోనే ఉన్నట్లు భావించాలి.

ఒకటవ దశ: ప్రాజెక్టు గుర్తింపు

| పత్రం తరహా | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు/ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| ప్రాథమిక పత్రాలు | ఒక దేశంలో ప్రతిపాదించిన ఎడిబి ప్రాజెక్టుల ప్రాథమిక పత్రాలు, 'దేశ వ్యూహం, కార్యక్రమం' (సిఎస్‌పి)కి అనుబంధంగా ఉంటాయి. ఈ | • రెసిడెంట్ మిషన్‌లో సిఎస్‌పి ముసాయిదా దొరుకుతుంది.<br>• బోర్డు ఆమోదం తెలిపిన 90 |

| | | |
|---|---|---|
| | ప్రాథమిక పత్రాలు ఈ క్రింది వాటిని వివరిస్తాయి.<br>• ఏ తరహా సహాయం(అంటే రుణం లేదా గ్రాంటు)<br>• ప్రధానాంశం(ఉదా:పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వృద్ధి మొదలైనవి).<br>• ప్రాజెక్టుకు బాధ్యుడైన ఎడిబి అధికారి లేదా విభాగం.<br>• ప్రాజెక్టును అమలు చేసే సంస్థ<br>• ప్రాజెక్టు ప్రతిపాదనలు ఎప్పుడు సమర్పిస్తారు, అది ఎప్పుడు అమవుతుంది.<br>• ఎడిబి నిధుల మూలాలు(ఒసిఆర్,ఎడిఎఫ్, గ్రాంటు లేదా భాగస్వామ్య ఫైనాన్సింగ్) | రోజుల్లో అనువదించిన నివేదిక వెల్లడి కావాలి.<br>• సిఎస్‌పి బోర్డు చర్చలపై అధ్యక్షుడి సంక్షిప్త అభిప్రాయం బోర్డు ఆమోదం పొందిన అనంతరం వెబ్‌సైట్‌లో పెట్టబడుతుంది.<br>వెబ్‌సైట్:http://www.adb.org/Documents/CSPs/default.asp. or http://www.adb.org/Countries/default.asp |
| ప్రాజెక్టు సమాచార పత్రం(పిఐడి) | ప్రాజెక్టు సమాచార పత్రం(పిఐడి)లో ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు సంక్షిప్తంగా ఉంటాయి. అందులో ఈ క్రింది అంశాలు ఉంటాయి:<br>• సంక్షిప్త వర్ణన, లక్ష్యాలు, ‘ఆశిస్తున్న అభివృద్ధి ఫలితాలు.<br>• వ్యయం నిధుల ప్రణాళిక<br>• ప్రాజెక్టు మదింపు, బోర్డు పరిశీలన తేదీలతో సహా టైంటేబుల్<br>• పర్యావరణ వర్గీకరణ(పర్యావరణపై ప్రాజెక్టు తీవ్రప్రభావం చూపుతందా, లేదా)<br>• పర్యావరణ, సామాజిక అంశాల సంక్షిప్త వివరణ.<br>• నిర్వహించాలనుకుంటున్న, నిర్వహించిన చర్చలు<br>• తయారు చేయబడిన సాధ్యాసాధ్య, సాంకేతిక పత్రాలు<br>• బాధ్యుడైన ఎడిబి అధికారి, అతని చిరునామా | • సన్నాహక పనులు మొదలైన వెంటనే, ప్రాథమిక పత్రాలు ఆమోదించబడిన 30 రోజుల లోపల వెబ్‌సైట్‌లో ఉంచబడుతుంది.<br>• ప్రైవేటు రంగ ప్రాజెక్టులకు వర్తిస్తుంది.<br>• ప్రాజెక్టు సన్నాహాలు అమలు సమయంలో ఎడిబి సిబ్బంది మూడు నెలలకు ఒకసారి తాజా సమాచారాన్ని ఈ ప్రాజెక్టు సమాచార పత్రం(పిఐడి)లో చేరుస్తూ ఉండాలి.<br>• 2005 సెప్టెంబర్ నుంచి రెండేళ్ళ లోపు ఎడిబి అన్ని ప్రాజెక్టు పిఐడిలను బహిరంగం చేయాలి.<br>వెబ్‌సైట్ :http:www.adb.org/<br>• అమలు సంస్థ, దాని చిరునామా<br>Projects/Profiles/asp |
| పాజెక్టు సన్నాహక సాంకేతిక సహాయ నివేదికలు(పిపిటిఎలు) | ప్రాజెక్టు తొలి దశలోనే దాన్ని గురించి తెలుసు కోడానికి పిపిటిఎలు బాగా పనికొస్తున్నాయి. ఎందుకంటే సాంకేతిక సహాయ గ్రాంటులతో వీటిని ముందుగా తయారు చేస్తారు. ఈ గ్రాంటులతో రుణగ్రహీత దేశాలు సాధ్యాసాధ్య అధ్యయనాలు, ప్రభావ మదింపు అధ్యయనాలు, నిర్వహించడంతో పాటు ప్రతిపాదిత ప్రాజెక్టుకు | • పూర్తయిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచబడుతుంది.<br>వెబ్‌సైట్ :http://www.prg/Business/Opportunities/PPTA.asp |

| | | |
|---|---|---|
| | సంబంధించిన సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటాయి. | |
| ప్రాజెక్టు సన్నాహక వివరణ(పిపిఎన్) | పిపిటిఎ సాంకేతిక సహాయం లేకుండా చేపట్టే ప్రాజెక్టులకు దీన్ని తయారు చేస్తారు. ప్రతిపాదిక ప్రాజెక్టు ముఖ్యాంశాలను, కాలపట్టికను, నిధుల అవసరాన్ని ఇది వివరిస్తుంది. | • సంబంధిత విభాగం ఆమోదం పొందిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌సైట్: http://www.adb.org/Projects/reports.asp?key=res&val=PPN |
| ప్రాథమిక పేదరిక, సామాజిక మదింపు (ఐపిఎస్ఎ) | అన్ని పెట్టుబడి ప్రాజెక్టులకు, కార్యక్రమాలకు దీన్ని నిర్వహిస్తారు. ప్రాజెక్టు వల్ల లాభం ఎవరికి, నష్టం ఎవరికో సూచిస్తుంది. | • పూర్తయిన తరువాత సాధారణంగా పిపిటిఎలకు అనుబంధంగా వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌సైట్: http://www.adb.org/Projects.asp?key=res&val=IPSA |

రెండవ దశ: ప్రాజెక్టు సన్నాహాలు

| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| డిజైన్, పర్యవేక్షణ చట్రాలు | ప్రాజెక్టు అధికారి ప్రణాళిక దశలో ఉపయోగించే సాధనాలు ఇవి. ప్రాజెక్టు సన్నాహక దశలో ఇవి ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఇవి కొలవడానికి వీలైన, కాలపరిమితి కలిగిన లక్ష్యాలను, సూచికలను నిర్దేశిస్తాయి. ప్రాజెక్టు పనితీరు, పర్యవేక్షణకు, మదింపునకు ఇవి ఉపయోగపడతాయి. | • ప్రాజెక్టు మదింపునకు ముందు ముసాయిదాలు విడుదల చేస్తారు: సవరించిన వాటిని ఆర్ఆర్‌పికి అనుబంధంగా చేర్చుతారు.<br>వెబ్‌లింక్స్: http://www.adb.org/Projects/reports.asp?key=res&val=DMF |
| పర్యావరణ ప్రభావ మదింపు(ఇఐఎ) | పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపే లేక తీరని నష్టం కలిగించే ప్రాజెక్టులకు (“ఎ” తరగతి ప్రాజెక్టులు) ఈ మదింపులు జరుగుతాయి. వాటిలో సాధారణంగా ఈ క్రింది అంశాలు ఉంటాయి: • ప్రస్తుత పర్యావరణ పరిస్థితులు | • ప్రత్యేకంగా కోరిన వారికి మాత్రమే బ్యాంకు ఇఐఎలను ఇస్తుంది.<br>• రుణ ప్రతిపాదన బోర్డు పరిశీలన కు వెళ్ళడానికి 120 రోజులకు ముందు ఇఐఎ సారాంశాన్ని<br>• పర్యావరణపై ప్రాజెక్టు ప్రత్యక్షంగా, |
| పరోక్షంగా | వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>చూపగల ప్రభావాలు<br>• ప్రత్యామ్నాయాలకు, ప్రాజెక్టుకు మధ్య తేడా<br>• దుష్ప్రభావాలను నివారించే లేదా తగ్గించే | • ఇఐఎ తొలి దశ కార్యకలాపాల సమయంలోను, ఇఐఎ ముసాయిదా విడుదల చేసినప్పుడు పర్యావరణ |

| | | |
|---|---|---|
| | ప్రణాళిక, నష్టపరిహారం, అమలు కార్యక్రమం<br>• కొన్ని పర్యావరణ మదింపు(ఒఐఎ)లలో పునరావాస ప్రణాళికలు లేదా గిరిజనుల అభివృద్ధి ప్రణాళికలు కూడా ఉండవచ్చు. | అంశాలపై "సంబంధిత సమాచారాన్ని" రెసిడెంట్ మిషన్‌లు ఇస్తాయి.<br>• ప్రైవేటు రంగ ప్రాజెక్టులకు వర్తిస్తుంది.<br>వెబ్‌లింక్స్ :http://www.adb.org/ Projects/reports.asp |
| ప్రాథమిక పర్యావరణ పరిశీలన(ఐఇఇ) | పర్యావరణపై తీవ్రమైన ప్రభావం చూపగల ("బి" తరగతి) ప్రాజెక్టులకు ఐఇఇలు జరుగు తాయి. ఇవి 'ఎ' తరగతి ప్రాజెక్టులకు కూడా జరుగుతాయి. మామూలుగా వీటిలో ఈ క్రింది సమాచారం ఉంటుంది :<br>• ఊహిస్తున్న అన్ని పర్యావరణ ప్రభావాల వివరణ<br>• వాటిని తగ్గించే మార్గాలు, అమలు కార్యక్రమం.<br>• పర్యవేక్షణ ప్రణాళికలు | • ఎవరైనా కోరితేనే ఐఇఇలను అంద జేస్తారు.<br>• రుణ ప్రతిపాదన బోర్డు పరిశీలనకు వెళ్ళడానికి 120 రోజులకు ముందు ఐఇఇల సారాంశాన్ని నెట్‌లో ఉంచుతారు.<br>• పర్యావరణ అంశాలపై "సంబంధిత సమాచారాన్ని" సంప్రదింపులకు ముందు సంప్రదింపుల సమయంలోను ప్రభావిత ప్రజలకు తెలియజేస్తారు.<br>• ప్రైవేటు ప్రాజెక్టులకు వర్తిస్తుంది.<br>వెబ్‌లింక్ :http://www.adb.org/ Projects/reports.asp |
| పునరావాస ప్రణాళికలు | నిర్బంధ పునరావాసం అవసరమయ్యే అన్ని ఎడిబి ప్రాజెక్టులకూ పునరావాస ప్రణాళికలు అవసరం. వాటిలో సాధారణంగా ఈ క్రింది సమాచారం ఉంటుంది :<br>• పునరావాస ప్రణాళిక స్థాయి, నిర్వాసితులపై దాని ప్రభావం.<br>• పునరావాస ప్రణాళిక తయారీ<br>• సేకరించిన సామాజిక, ఆర్థికసమాచారం<br>• సంఘర్షణల పరిష్కార యంత్రాంగం, అప్పీళ్ళ పరిశీలనతో సహా చట్టపరమైన చర్యలు<br>• నిర్వాసితుల ఆస్తుల విలువ అంచనా, నష్ట పరిహారం.<br>• భూమి యాజమాన్యం, గడువు, సేకరణ, బదిలీ<br>• నిర్వాసితులకు శిక్షణ, ఉపాధి, రుణాలు<br>• ఆశ్రయం, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవలు | • ప్రాజెక్టు మదింపునకు ముందే ప్రభుత్వ అమలు సంస్థ వద్ద, ఎడిబి వెబ్‌సైట్‌లోనూ ముసాయిదాలు లభిస్తాయి.<br>• తయారీ పూర్తయిన తరువాత తుది ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఎడిబి కూడా తన వెబ్‌సైట్‌లోఉంచుతుంది.<br>• స్థానిక భాషల్లో కూడా వీటిని విడుదల చేయవచ్చు.<br>వెబ్‌లింక్:http://www.adb.org/ Reset tlement/plans.asp |

| | | |
|---|---|---|
| | • పర్యావరణ పరిరక్షణ, నిర్వహణ<br>• అమలు కార్యక్రమం, బడ్జెట్‌లు, పర్యవేక్షణ, మదింపు | |
| గిరిజన ప్రజల ప్రణాళికలు | గిరిజన ప్రజలపై గణనీయమైన ప్రభావం చూపే ప్రాజెక్టులకు గిరిజనుల ప్రణాళికలు అవసరమవుతాయి. సాధారంణంగా అందులో ఈ క్రింది సమాచారం ఉంటుంది :<br>• గిరిజనులపై ప్రాజెక్టు చూపగల అనుకూల, ప్రతికూల ప్రభావాలు<br>• గిరిజనులను భాగస్వాములను చేసే వ్యూహం<br>• ప్రాజెక్టు ప్రతికూల ప్రభావాలను నివారించడానికి, తగ్గించడానికి లేదా పరిహారం ఇవ్వడానికి చర్యలు<br>• ప్రాజెక్టు వల్ల గిరిజనులకు ప్రయోజనాలు లభించేటట్లు చూడటం.<br>• గిరిజనుల ప్రణాళికల అమలుకు బడ్జెట్<br>• కార్యక్రమాల పర్యవేక్షణ, మదింపు. | • పునరావాస ప్రణాళికల తరహాలోనే వెబ్‌లింక్ :http://www.adb.org/Indigenous Peoples/plans.asp |
| రక్షణ విధాన అనుగుణ్యతా పత్రం(ఎస్‌పిసిఎం) | ఎస్‌పిసిఎం, ప్రతిపాదిత ప్రాజెక్టు ఎడిబి మూడు రక్షణ విధానాలకు ఎంతవరకు అనుగుణంగా ఉందో వివరించే నివేదికలు, అది ఎడిబి విధానాలకు అనుగుణంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యల నివేదిక. | • అంతర్గత పత్రాన్ని యాజమాన్య సమీక్షా సమావేశానికి ముందు తయారు చేస్తారు. దీన్ని బయట పెట్టరు. |
| | మూడవ దశ: బోర్డు ఆమోదం | |
| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది |
| అధ్యక్షుడి నివేదిక సిఫార్సు(ఆర్‌ఆర్‌పి) | డైరెక్టర్ల బోర్డు ఆమోదం కోసం సమర్పించబడే రుణ ప్రతిపాదనే ఆర్‌ఆర్‌పి. ఒక ప్రాజెక్టును ఆమోదించాలా లేదా అన్న విషయాన్ని బోర్డు నిర్ణయించడానికి అవసరమైన సమాచారం అంతా అందులో ఉంటుంది. ఈ క్రింది విషయాలు దీనిలో ఉంటాయి :<br>• దేశంలో ఇన్‌ఛార్జిలు ఎవరు (అమలుసంస్థ)<br>• ఆర్థిక సమాచారం: రుణమొత్తం, సహ ఫైనాన్సర్ వివరాలు<br>• ప్రాజెక్టు గురించి లోతైన విశ్లేషణ.<br>• పరిశీలించిన ప్రత్యామ్నాయాలు, వాటిని | •రుణాన్ని బోర్డు ఆమోదించిన తరువాత ఆర్‌ఆర్‌పిలను వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>• ప్రైవేటు రంగ ఆర్‌ఆర్‌పిలను వాటిలోని రహస్య సమాచారాన్ని తొలగించిన తరువాతే బయట పెడతారు.<br>వెబ్‌లింక్ : http://www.adb.org/Projects/reports.asp |

| | | |
|---|---|---|
| | ఎందుకు తిరస్కరించవలసి వచ్చింది.<br>• ఐఎస్ఎ, ఇఐఇ లేదా ఐఇఇ, గిరిజనుల అభివృద్ధి ప్రణాళిక, పునరావాస ప్రణాళిక,అభివృద్ధి సాంకేతిక మదింపులు వగైరాలతో సహా ప్రాజెక్టు సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన అన్ని మదింపు సంక్షిప్త సారాంశాలు.<br>• ప్రాజెక్టు రూపకల్పనలో పాల్గొన్నది ఎవరు: ప్రభుత్వం, ఎన్జీవోలు, ప్రాజెక్టు ప్రభావితులు వగైరా.<br>• వివాదాలు: ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నది ఎవరు? వారు లేవనెత్తుతున్న అభ్యంతరాలేమిటి?<br>• రిస్కులు: అవినీతి ప్రమాదం, డబ్బు స్వాహాకు గురయ్యే అవకాశం, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వం ప్రాజెక్టు సామగ్రి సేకరణలో విఫలమయ్యే అవకాశాలు. | |
| రుణ ఒప్పందం | ప్రభుత్వ రంగ రుణ ఒప్పందాలు ఎడిబికి, రుణగ్రహీత దేశానికి ఒక నిర్దిష్ట రుణంపై కుదిరే చట్టబద్ధమైన ఒడంబడికలు.<br>• ప్రైవేటు రంగ ఒప్పందాలు బహిరంగం కావు. | • 2005 సెప్టెంబర్ 1 తరువాత కుదిరిన ఒప్పందాలు సంబంధిత ఆర్ఆర్పికి అనుబంధాలుగా లభ్య మవుతాయి.<br>• 2005, సెప్టెంబర్ 1కి ముందు ఒప్పందాలను అభ్యర్థనల మేరకు బోర్డు ఆమోదానికి లోబడి బ్యాంకు ఇస్తుంది.<br>• రహస్య సమాచారాన్ని తొలగిస్తారు. |

నాల్గవ దశ : ప్రాజెక్టు అమలు

| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| సామాజిక, పర్యావరణ పర్యవేక్షణ నివేదిక | ప్రాజెక్టు సామాజిక, పర్యావరణ ప్రభావాలను, వాటిని తగ్గించడానికి రుణగ్రహీత, ఎడిబిలు తీసుకున్న చర్యలను ఇవి వివరిస్తాయి. రుణగ్రహీత ఈ పత్రాలను తయారు చేసి ఎడిబికి సమర్పిస్తుంది. | • ఎడిబికి ప్రతిపాదించబడిన తరువాత వెబ్సైట్లో ఉంచబడతాయి.<br>• ప్రైవేటు రంగ ప్రాజెక్టులయితే బాధితులకు అందుబాటులో ఉంచ బడతాయి.<br>• వెబ్లింక్ : http://www.adb.org/Projects/ reports.asp?key=reps&val=SEMR |
| రుణవాయిదాల | రుణ ఒప్పందంలో పేర్కొన్న షరతులపై పురోగతి | • బోర్డు లేదా యాజమాన్యం ఆమోదం |

| | | |
|---|---|---|
| పురోగతి నివేదికలు | ని ఈ నివేదికలు వివరిస్తాయి. కార్యక్రమ లేదా విధాన రుణాలను తరచుగా భాగాలుగా(వీటినే వాయిదాలు అంటారు) బ్యాంకు విడుదల చేస్తుంది | తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు. వెబ్‌లింక్ : http://www.adb.org/ projects/ |

reports.asp?key=reps&val=PRTR

| | | |
|---|---|---|
| ప్రాజెక్టు పరిపాలనా పత్రం(పిఎఎం) | ప్రాజెక్టు లేదా కార్యక్రమ అమలు ఒప్పందాలు, వివరాలు ఇందులో ఉంటాయి. రుణగ్రహీత, నిర్వహణ సంస్థ, అమలు సంస్థ, ఎడిబిలు ప్రాజెక్టు అమలును గమనించడానికి, దాని ప్రభావాన్ని మదింపు చేయడానికి దీన్ని ఉపయోగిస్తారు. అవసరమైనప్పుడు, ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాలు పరిధి లేదా అమలు ఏర్పాట్లలో మార్పులు జరిగి మధ్యంతర సమీక్ష అవసరమైనప్పుడు దీన్ని తాజా సమాచారంతో సవరిస్తారు. | • ఆమోదం అనంతరం లభిస్తుంది. వెబ్‌లింక్ : http://www.adb.org./ Projects/ reports.asp?key=reps&val=PAM |
| ప్రాజెక్టు పరిధిలో మార్పులు | కొన్ని సమయాల్లో ప్రాజెక్టు పరిధి విషయంలో కీలకమైన మార్పులు చేయబడతాయి. సంబంధిత పత్రాలు సమర్పించబడతాయి. | • మార్పులకు ఆమోదం లభించిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు. |

ఐదవ దశ : ప్రాజెక్టు పరిపూర్తి, మదింపు

| పత్రం తరహా | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది? |
|---|---|---|
| ప్రాజెక్టు పరిపూర్తి నివేదికలు(పిసిఆర్‌లు) | ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఎడిబి కార్యకలాపాల మదింపు విభాగం జరిపే మదింపులే పిసిఆర్‌లు. | • బోర్డుకు పంపిణీ చేసిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు. • మామూలుగా ప్రాజెక్టు పూర్తయిన ఒకటి రెండేళ్ళకు లభిస్తాయి. వెబ్‌లింక్ : http://www.adb.org/ Projects/reports.asp |
| ప్రాజెక్టు పనితీరు ఆడిట్ నివేదికలు(పిపిఎఆర్) | ప్రాజెక్టు పూర్తయిన కొంతకాలం తరువాత ప్రాజెక్టు ప్రభావాలు, ప్రయోజనాలు, మనుగడపై జరిపే మదింపులే పిపిఎఆర్‌లు. ఎడిబికి చెందిన కార్యకలాపాల మదింపు విభాగం వీటిని నిర్వహిస్తుంది. | • యాజమాన్యానికి,బోర్డుకు పంపిణీ చేసిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు. • సాధారణంగా ప్రాజెక్టు పూర్తయిన మూడేళ్ళకు వెలువడతాయి. • ఒకవేళ నివేదికను అభివృద్ధి ప్రభావ సంఘం (డిఇసి) చర్చించి ఉంటే ఆ చర్చ జరిగిన రెండు వారాలలోపు దాని సారాంశాన్ని వెబ్‌సైట్‌లో ఉంచుతారు. |

| | | |
|---|---|---|
| | | • యాజమాన్యం లేదా ఒఇడి ఏవైనా వ్యాఖ్యలు చేస్తే వాటిని కూడా నివేదిక పూర్తయిన అనంతరం వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌లింక్: http://www.adb.org/Evaluation/reports.asp. |
| ప్రభావ మదింపు అధ్యయనం(ఐఇఎస్) | ఎంపిక చేసిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల దీర్ఘకాల ప్రభావాన్ని ఐఇఎస్ మదింపు చేస్తుంది. ఒకే రంగంలో లేక ఒకే దేశంలో కొన్ని ప్రాజెక్టులు లేదా కార్యక్రమాల సమూహాన్ని సమీక్షించి అభివృద్ధి ప్రక్రియలో వాటి ప్రాముఖ్యాన్ని, ప్రభావాన్ని నిర్ణయిస్తుంది. | • పిపిఎఆర్‌ల మాదిరిగానే. |

సాంకేతిక సహాయ రుణ పత్రాలు: పిపిటిఎలు కాక ప్రాజెక్టు వివిధ దశల్లో ప్రాజెక్టు గుర్తింపు సమయంలో తయారయ్యే సాంకేతిక సహాయ పత్రాలు ఇంకా మరికొన్ని ఉంటాయి. సాంకేతిక సహాయాలు చాలా ముఖ్యమైనవి. ఎందుకంటే ప్రతి ఎడిబి ప్రాజెక్టు/కార్యక్రమం సాంకేతిక సహాయంతోనే మొదలవుతుంది.

| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| ప్రాథమిక పత్రాలు | ప్రతి 'దేశ వ్యూహం, కార్యక్రమం'(సిఎస్‌పి)కి ఉండే అనుబంధంలోనూ ప్రతిపాదిత సాంకేతిక సహాయాలు(టిఎలు), రుణాల వివరాలు ఉంటాయి.(పైన పేర్కొన్న పట్టికలో సిఎస్‌పి గురించి ఇవ్వబడింది.) | • ముసాయిదాలు, తుది ప్రతి అందుబాటులో ఉంటుంది(పైన సిఎస్‌పి కాలమ్ చూడండి).<br>వెబ్‌లింక్ :http://www.adb.org/Documents/CSPs/default.asp |
| సాంకేతిక సహాయం (టిఎ)నివేదికలు | ఒక సాంకేతిక సహాయ ప్రాజెక్టుకు డబ్బు ఇవ్వమని చేసే సిఫార్సే టిఎ నివేదిక. ఇందులో ఈ క్రింది సమాచారం ఉంటుంది :<br>• టిఎ పరిశీలించదలచుకున్న సమస్య లేదా అంశం వర్ణన.<br>• టిఎ నుంచి ఆశిస్తున్న ఫలితాలు<br>• టిఎలో కీలక కార్యకలాపాలు<br>• ఫైనాన్సింగ్ వ్యయాలు, బడ్జెట్, వనరులు<br>• టిఎ అమలు, ప్రభుత్వం, ఎడిబి, అమలులో వేరే ఏదైనా సంబంధిత పక్షాలు ఉంటే వాటి పాత్ర<br>• నియమించుకున్న కన్సల్టెంట్‌ల పరిశీలనాంశాలు | • సంబంధిత అధికార సంస్థ (బోర్డు, అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు ఆమోదం తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌లింక్: http://www.adb.org/Projects/reports.asp |
| సాంకేతిక సహాయం క్రింద తయారు చేసే | సాంకేతిక సహాయం(టిఎ) ప్రాజెక్టుకు కొన్ని పత్రాలు తయారు చేయాలి. వాటిలో కొన్ని | • పూర్తయిన తరువాత వెబ్‌సైట్‌లో అయితే సలహాపరమైన సాంకేతిక |

| | | |
|---|---|---|
| పత్రాలు | • సాధ్యాసాధ్య అధ్యయనాలు<br>• ప్రాజెక్టు సమగ్ర డిజైన్లు<br>• రంగాల పరంగా సమీక్షలు<br>• కన్సల్టెంట్ల నివేదికలు | సహాయం క్రింద పత్రాల వెల్లడికి ప్రభుత్వం అభ్యంతరం చెప్పవచ్చు.<br>• సంప్రదింపుల ప్రక్రియకు ఒక దేశానికి సంబంధించిన టిఏనివేదికలను ఆ దేశంలోని ప్రభావిత పక్షాలు చూడటం అవసరం అనుకుంటే ఎడిబి వాటి ముసాయిదాల వెల్లడికి అనుమతించవచ్చు.<br>వెబ్‌లింక్: http://www.adb.org/Projects/ reports.asp?key=reps&val=TACR |
| సాంకేతిక సహాయ పరిపూర్తి నివేదికలు | ఈ సంక్షిప్త నివేదికల్లో(సాధారణంగా రెండు పేజీలు) టిఎ నివేదికలోని సమాచారం క్లుప్తంగా ఉంటుంది. దాంతో పాటు ఈ క్రిందివి కూడా ఉంటాయి:<br>• టిఎ పరిగణనలోకి తీసుకున్న అంశాలు, చేసిన నిర్ధారణల మదింపు<br>• టిఎ స్థూల మదింపు<br>• నేర్చుకున్న ప్రధాన పాఠాలు<br>• తదుపరి చర్యలు, సిఫార్సులు | • బోర్డుకు పంపిణీ చేసిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌సైట్: http://www.adb.org/Projects/reports.asp |
| సాంకేతిక సహాయ పనితీరు ఆడిట్ నివేదికలు(టిపిఏఆర్‌లు) | ప్రాజెక్టు పని చేయడం ప్రారంభమైన కొద్ది సంవత్సరాల తరువాత సాంకేతిక సహాయ(టిఎ) ప్రాజెక్టుల డిజైన్, అమలు, పనితీరులను టిపిఎఆర్‌లు మదింపు చేస్తాయి. మామూలుగా ఒకే నివేదికలో అనేక టిఎల సమాచారంఉంటుంది | • యాజమాన్యానికి, బోర్డుకు పంపిణీ చేసిన తరువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>వెబ్‌లింక్: http://www.adb.org/Evaluation/reports.asp |

ఒక దేశానికి సంబంధించిన ఇతర నిర్దిష్ట సమాచారం

| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| పేదరిక భాగస్వామ్య ఒప్పందం(పిపిఎ) | పిపిఎ రుణం తీసుకునే దేశానికి, ఎడిబికి కుదిరే ఒక ఒప్పందం. దారిద్ర్య నిర్మూలనకు ఒక దీర్ఘకాల దిశను, లక్ష్యాలను ఇది నిర్దేశిస్తుంది. తమ సొంత దారిద్ర్య నిర్మూలనా వ్యూహాలను కలిగి ఉన్న దేశాలకు పిపిఎలు అవసరం ఉండదు. | • బహిరంగంగా లభిస్తాయి.<br>వెబ్‌లింక్: http://www.adb.org/Publications/category.asp?id=4000 |
| దేశవ్యూహం, కార్యక్రమం(సిఎస్‌పి) | ఒక దేశానికి ఎడిబి సూచించే మధ్యకాలిక అభివృద్ధి వ్యూహం, ఎడిబి ఇవ్వదలచుకున్న రుణాల పరిమాణంసిఎస్‌పిలలో ఉంటుంది. ఎడిబి | • ప్రాజెక్టు గుర్తింపు పట్టికలో "ప్రాథమిక పత్రాల"ను చూడండి. |

| | | |
|---|---|---|
| | చేపట్టే పథకాల సమాచారానికి ఇవి మంచి ఆధారం. | |
| దేశవ్యూహం, కార్యక్రమం మదింపులు | సిపిఎస్‌పి తయారీకి సన్నాహంగా ఈ పత్రాలు రూపొందుతాయి. ఇవి సంబంధిత దేశంలో పేదరికం, ఆర్థికవ్యవస్థ, పర్యావరణ,పరిపాలన స్త్రీల పరిస్థితి, ప్రైవేటు రంగాల గురించి విశ్లేషిస్తాయి. సిపిఎస్‌పి ప్రాథమిక పత్రానికి ఇవే మూలం. ఇది సిపిఎస్‌పి ముసాయిదాకు దారి తీస్తుంది. మీ ముసాయిదాపై బ్యాంకు సంబంధిత దేశానికి చెందిన భాగస్వామ్య పక్షాలతో సంప్రదిస్తుంది. | • పూర్తయిన రతువాత వెబ్‌సైట్‌లో ఉంచుతారు.<br>• సంప్రదింపుల సమయంలో ముసాయిదాను దేశంలోని సంబంధిత పక్షాలకు అందజేయవచ్చు.<br>వెబ్‌లింక్: http://www.adb.org/documents/assesments/default.asp |
| దేశవార్షిక సమీక్షలు | • దేశంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని చర్చిస్తాయి.<br>• స్వల్పకాలిక, మధ్యకాలిక ఆర్థిక వృద్ధి అవకాశాలను విశ్లేషిస్తాయి.<br>• దేశ ఆర్థిక పనితీరును మదింపు చేస్తాయి.<br>• స్థూల ఆర్థిక ధోరణులు, ఆర్థిక వ్యవస్థలోని సంస్థాగత సర్దుబాట్లను చేయడానికి అనుసరించ | • పూర్తయిన అనంతరం వెబ్‌సైట్‌లో ఉంచబడతాయి.<br>• సంప్రదింపుల సమయంలో దేశంలోని భాగస్వామ్య పక్షాలకు ముసాయిదాలను ఇవ్వవచ్చు.<br>వెబ్ సైట్ :http://www.adb.org/ |
| Docu | | |
| | గల విధానంపై సవివరమైన విశ్లేషణలు ఇస్తాయి. | ments/CERS |

ఎడిబి సాధారణ సమాచారం

| పత్రం స్వభావం | అందులో ఉండే సమాచారం | ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది |
|---|---|---|
| బోర్డు సమావేశాలు, షెడ్యూలు, చర్చల ఉంచుతారు. | డైరెక్టర్ల బోర్డు సమావేశంలో జరిగిన అధికారిక చర్చలు, తీసుకున్న నిర్ణయాలను | • సమావేశానికి మూడు వారాల ముందు తాత్కాలిక షెడ్యూలును వెబ్‌లో |
| వివరాలు(మినిట్స్), సంక్షిప్తాలు | మినిట్స్‌లో నమోదు చేస్తారు. వీటిలో వోటింగ్ రికార్డులు కూడా ఉంచవచ్చు. | • సమావేశం జరిగిన 60 రోజుల తరువాత, బోర్డు ఆమోదం అనంతరం<br>మినిట్స్‌ను వెబ్‌లో ఉంచుతారు.<br>వెబ్‌లింక్: http:/www.adb.org.BOD/default.asp |
| మదింపు నివేదికలు | వీటిలో ఇవి ఉంటాయి:<br>• ప్రాజెక్టు పనితీరు, ఆడిట్ నివేదికలు<br>• ప్రభావ మదింపు అధ్యయనాలు<br>• దేశ సహాయ కార్యక్రమ మదింపులు<br>• సెక్టర్(రంగం) సహాయ కార్యక్రమ మదింపులు<br>• వార్షిక మదింపు నివేదికలు | • యాజమాన్యం, బోర్డులకు పంపణీ అనంతరం వెబ్‌లో ఉంచుతారు.<br>• అభివృద్ధి ప్రభావ కమిటీ చర్చలు |

| | | |
|---|---|---|
| | వార్షిక మదింపు నివేదికలు ఒక నిర్దిష్ట సంవత్సరంలో మదింపు కార్యకలాపాలను, వాటిలో తేలిన విషయాలను తెలియజేస్తాయి. ఎడిబి పోర్ట్‌ఫోలియో పనితీరు గురించిన మదింపు కూడా వీటిలో ఉంటుంది. | జరిగిన అనంతరం అధ్యక్షుడు తయారు చేసిన సారాంశాన్ని రెండు వారాల్లోగా వెబ్‌సైట్‌లో ఉంచుతారు. వెబ్‌లింక్: http://www.adb.org/Evaluation/reports/asp |
| ఎడిబి వార్షిక నివేదికలు | ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఎడిబి కార్యకలాపాలను వివరిస్తాయి. కథనాత్మక, ఆర్థిక నివేదిక రూపంలో సమాచారం ఉంటుంది. ఉపయోగకరమైన సంచిత సమాచారం ఉంటుంది. | • ప్రతి ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయబడతాయి. వెబ్‌లింక్: http://www.adb.org/Documents/Reports/Annual_Reports |

## ఈ పత్రాలను పొందడం ఎలా?

1) ఎడిబి వెబ్‌సైట్

ఎడిబి గురించి, దాని కార్యకలాపాల గురించి తెలుసుకోడానికి మొట్టమొదటి, సులభమైన సమాచారం ఎడిబి వెబ్‌సైట్ www.adb.org ఓపెన్ చేయడం. మీకు కావలసిన పత్రాన్ని పొందడానికి పైన పట్టికల్లో చెప్పిన వెబ్‌లింక్‌లకు వెళ్ళండి. ఎడిబి వెబ్‌సైట్‌లో 'వ్యాపార అవకాశాల' విభాగం( http://www.adb.org/business/opportunities) కూడా ఉంటుంది. ప్రతిపాదిత, కొత్త, తొలగించబడిన ప్రాజెక్టులు, రుణాలు, సాంకేతిక సహాయం వివరాలు తెలుసుకోడానికి ఇది మంచి ఆధారం.

